PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 288 | విజయవాడ, గురువారం 22 మే 2025 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Thursday 22 May 2025 | Rs

బాను ముస్తాక్
'హార్ట్‌లాంప్'కు బుకర్‌ప్రైజ్
• అట్టడుగు వర్గాల గొంతుగా బాను రచనలు
7

ప్లేఆఫ్స్‌కు ముంబయి
8

నెత్తురోడిన అబూజ్‌మడ్

మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు మృతి
మరో 26 మంది మావోయిస్టులు కూడా • ధృవీకరించిన అమిత్‌షా

సంఘటన స్థలంలో నంబాల కేశవరావు మృతదేహం

ఛత్తీస్‌గఢ్‌లో పచ్చటి అడవులు రక్తమోడుతున్నాయి. తూటాల పేలుళ్లతో దద్దరిల్లుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్‌లో పెద్ద సంఖ్యలో మావోయిస్టులు చనిపోతున్నారు. తాజాగా చోటుచేసుకున్న కాల్పుల్లో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బసవరాజుతో పాటు 27 మంది మృతి చెందారు. నంబాల మృతిని ధృవీకరిస్తూ సాక్షాత్తు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ఎక్స్‌లో పోస్ట్‌చేశారు. ప్రధాన కార్యదర్శి స్థాయి నాయకుడు ఎన్‌కౌంటర్లో మృతి చెందడం మూడు దశాబ్దాల కాలంలో ఇదే మొదటిసారి. 2026 మార్చి నాటికి దేశంలో మావోయిజాన్ని అంతం చేస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. శాంతి చర్చలకు మావోయిస్టులు ముందుకొచ్చినా, వామపక్ష పార్టీలు, మేధావులు, సామాజికవేత్తలు పిలుపునిచ్చినా కేంద్ర ప్రభుత్వం ససేమిరా అంటోంది.

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో,

ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పూర్ జిల్లాలో బుధవారం ఉదయం చోటు చేసుకున్న కాల్పుల్లో 27 మంది మావోయిస్టులు మృతి చెందారు. వీరిలో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బసవరాజ్ కూడా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా.. ప్రముఖ సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ధృవీకరించారు. పోలీసు అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. బసవరాజుతో పాటు దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ (డీకేఎస్‌జెడ్‌సీ), పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పీఎల్‌జీఏ) లకు చెందిన సీనియర్ క్యాడర్ ఉన్నదన్న సమాచారంతో భద్రతా బలగాలు అబూజ్‌మడ్ అడవుల్లో బుధవారం ఉదయం కూంబింగ్ ప్రారంభించాయి. ఈ క్రమంలో మావోయిస్టులు, భద్రతా బలగాలకు మధ్య తీవ్రస్థాయిలో ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ కాల్పుల్లో పెద్ద సంఖ్యలో మావోయిస్టులు మరణించారు. కాల్పుల అనంతరం జరిపిన గాలింపుల 27 మంది మావోయిస్టులు మరణించారని, చనిపోయిన వారిలో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ అగ్రనేత మధు, మావోయిస్టు ప్రచురణ 'జంగ్'తో సంబంధమున్న నవీన్ తదితరులు ఉన్నట్లు పోలీసు అధికారులు తెలిపారు. ఈ ఘటనలో ఒక జవాన్ కూడా మరణించారనీ, భద్రతా సిబ్బందిలో మరికొందరికి గాయాలయ్యాయని బస్తర్ రేంజ్ ఐజీ తెలిపారు. ఏకే-47, ఎస్ఎల్ఆర్, ఐఎన్ఎస్ఏఎస్, కార్బైన్‌తో పాటు ఇతర ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్టు దంతేవాడ ఎస్పీ గౌరవ్ రాయ్ చెప్పారు.

మావోయిజం అంతమే లక్ష్యం : ప్రధాని మోడీ

అబూజ్‌మడ్ ఎన్‌కౌంటర్‌పై ప్రధాని మోడీ స్పందించారు. భద్రతా దళాలు గణనీయమైన విజయాన్ని సాధించాయని ఆయన అభినందించారు. ప్రజలకు శాంతియుతమైన జీవితం, అభివృద్ధి అందించటం కోసం మావోయిజం ముప్పును అంతమొందించటానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ఆయన వివరించారు.

విద్యార్థి దశ నుంచే..

ప్రజాశక్తి - కోటబొమ్మాళి (శ్రీకాకుళం జిల్లా)

ఫైల్

తాజా కాల్పుల్లో మృతి చెందిన మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు (70) అలియాస్ బసవ రాజు అలియాస్ గంగన్న శ్రీకాకుళం జిల్లా కోట బొమ్మాళి మండలం జియన్న పేటలో సామాన్య కు టుంబంలో 1955లో కేశవరావు జన్మించారు. అయన తండ్రి వాసుదేవరావు ఉపాధ్యాయుడు. తల్లి వరలక్ష్మి, ఏకైక సోదరుడు ఢిల్లీరావు ఉన్నారు. కబడ్డీ క్రీడాకారుడిగా పేరొందిన కేశవరావు విదార్థిగా ఉన్నప్పుడే వామపక్ష భావజాలాన్ని ఒంటబట్టించుకున్నారు సిపిఐ(ఎం) విద్యార్థి విభాగం ద్వారా రాజకీయాల్లోకి వచ్చి చురుకైన పాత్ర పోషించారు. ఇంటర్ అనంతరం వరంగల్ రీజనల్ ఇంజినీరింగ్ కళాశాల (ఆర్ఇసి)లో బిటెక్ అనంతరం ఎంటెక్ చేస్తుండగా, 1970లో నక్సలైట్ రాజకీయాల్లోకి వెళ్లిపోయారు. పెళ్లి చేసుకోకుండా ఆజన్మ బ్రహ్మచారిగా ఉన్న కేశవరావు కుటుంబీకులెవరూ ప్రస్తుతం ఆ గ్రామంలో లేరు. తల్లిదండ్రులు మరణించగా, పోర్ట్ బ్లెయిర్ పోర్టు చైర్మన్‌గా పనిచేసి రిటైర్డ్ అయిన ఏకైక సోదరుడు ఢిల్లీరావు వేరే చోట ఉంటున్నారు. నక్సలిజంలోకి వెళ్లిన తర్వాత కేశవరావు తన స్వగ్రామానికి ఒక్కసారి కూడా రాలేదంటున్నారు. అయినా ఆయన మరణవార్త తెలియగానే గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

అన్ని దాడుల్లోనూ ఆయన పాత్ర

ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో జరిగిన దాదాపు అన్ని మావోయిస్టు దాడుల వెనుక సూత్రధారిగానో, పాత్రధారిగానో నంబాల కేశవరావు పాత్ర ఉంది. 2003లో తిరుపతిలోని అలిపిరి వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై జరిగిన క్లెమోర్ మైన్ దాడి సూత్రధారి కేశవరావే. ఆ దాడిలో చంద్రబాబు తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. 2018లో విశాఖ జిల్ల అరకు ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సివేరి సోమాలపై దాడి చేసి హతమార్చిన మిగతా7లో

ఉపాధ్యాయుల బదిలీల ఉత్తర్వులు విడుదల

• ప్రారంభమైన దరఖాస్తు • జూన్ 11తో పూర్తి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రభుత్వ, జిల్లా, మండల పరిషత్, మున్సిపల్ పాఠశాలల్లోని ఉపాధ్యాయుల బదిలీలకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది. ఇందుకు సంబంధించిన జిఓ 22ను పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ మంగళవారం అర్ధరాత్రి విడుదల చేశారు. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే నాటికి బదిలీల ప్రక్రియ ముగిసేలా పాఠశాల విద్యాశాఖ విడిగా షెడ్యూల్‌ను విడుదల చేసింది. బుధవారం నుంచే బదిలీల ప్రక్రియను ప్రారంభించింది. ఒకేచోట ఐదేళ్లు పనిచేసిన గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయులు, ఒకేచోట ఎనిమిదేళ్లు పూర్తిచేసిన ఉపాధ్యాయులు కచ్చితంగా బదిలీ కావాల్సి ఉంటుంది. ఈ నెల 31న కటాఫ్‌గా ప్రభుత్వం ప్రకటించింది. రెండేళ్ల సర్వీస్ పూర్తిచేసుకున్న వారు బదిలీకి దరఖాస్తు చేసుకునేందుకు అర్హులుగా పేర్కొంది. ఆన్‌లైన్ దరఖాస్తులను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటామని, ఫిజికల్‌గా ఇచ్చే వాటిని తీసుకోమబోమని తెలిపింది. కొత్త జిల్లాల ప్రాతిపదికనే బదిలీలు ఉంటాయని ప్రభుత్వం తెలిపింది. క్లియర్ వేకెన్సీలతో పాటు ఈ నెల 31తో ఉద్యోగ విరమణ పొందే పోస్టులు, స్టడీ లీవ్ పోస్టులను కూడా ఖాళీలుగా చూపించింది. కొన్ని పోస్టులను బ్లాక్ చేస్తున్నట్లు పేర్కొంది. మంజూరైన 5 వేల ఎస్‌జిటి పోస్టుల్లో 4,500 మందే పనిచేస్తుంటే మిగిలిన 500 పోస్టులను కేటగిరి-1, 2, 3 కింద బ్లాక్ చేస్తామని ఉదాహరణగా పేర్కొంది.

షెడ్యూల్ ఇదే..

బదిలీ దరఖాస్తు ప్రక్రియను 22 రోజుల్లో ముగించేలా పాఠశాల విద్యాశాఖ షెడ్యూల్ విడుదల చేసింది. బుధవారం నుంచే ప్రారంభమైంది. ప్రధానోపాధ్యాయులు (హెచ్ఎం) గురువారం వరకు దరఖాస్తుకు అవకాశం కల్పించింది. స్కూల్ అసిస్టెంట్ల (ఎస్ఎ)కు ఈ నెల 24 వరకు, ఎస్‌జిటిలు ఈ నెల 27 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. హెచ్ఎంల సీనియార్టీ జాబితా ఈ నెల 24న విడుదల చేసి వెబ్ ఆప్షన్ల ఎంపిక 28న ఉంటుంది. ఈ నెల 30న బదిలీల ఉత్తర్వులు పాఠశాల విద్యాశాఖ విడుదల చేస్తుంది. ఎస్ఎ నుంచి హెచ్ఎంలుగా ఉద్యోగోన్నతి పొందే వారికి వెబ్ ఆప్షన్లు 30వ తేదీ నిర్వహించి 31న ఉత్తర్వులు విడుదల చేస్తారు. 27న విడుదలయ్యే ఎస్ఎల సీనియార్టీ జాబితాపై 29 వరకు అభ్యంతరాలు స్వీకరించి 31న తుది జాబితా విడుదల చేస్తుంది. వెబ్ ఆప్షన్ల ప్రక్రియ జూన్ 1, 2 తేదీల్లో నిర్వహించి 4న బదిలీల ఉత్తర్వులను పాఠశాల విద్యాశాఖ విడుదల చేయనుంది. ఎస్‌జిటిల నుంచి ఎస్ఎలుగా ఉద్యోగోన్నతి వారికి 5న కౌన్సెలింగ్ నిర్వహించి, 6న ఉత్తర్వులు విడుదల చేస్తుంది. ఎస్‌జిటిల సీనియార్టీ జాబితా ఈ నెల 31న విడుదల చేసి జూన్ 2 వరకు అభ్యంతరాలు స్వీకరించనుంది. జూన్ 7 నుంచి 10 వరకు ఆన్‌లైన్ వెబ్ ఆప్షన్ల ప్రక్రియ ఎస్‌జిటిలకు నిర్వహించి 11న బదిలీల ఉత్తర్వులు విడుదల చేయనుంది.

అశోక వర్సిటీ ప్రొఫెసర్ అలీఖాన్ మహ్మదాబాద్‌కు బెయిల్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

హర్యానాలోని అశోక విశ్వవిద్యాలయం రాజనీతి శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ అలీఖాన్ మహ్మదాబాద్‌కు సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. ఆపరేషన్ సిందూర్‌పై సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టారన్న కారణంతో ప్రొఫెసర్ అలీఖాన్‌ను పోలీసులు రెండు రోజుల క్రితం ఢిల్లీలో అరెస్టు చేశారు. బెయిల్ మంజూరు చేయాలని ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు, ఈ పిటిషన్‌ను బుధవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్ కోటీశ్వర్‌సింగ్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారించింది. పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపిస్తూ.. సదరు సోషల్ మీడియా పోస్ట్ వెనుక ఎటువంటి నేరపూరిత ఉద్దేశం లేదని వాదించారు. దీంతో ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. ఆయన పోస్టుల్లో ఉపయోగించిన పదాలను దర్యాప్తు చేయడానికి హర్యానాకు చెందని ఒక మహిళా అధికారితో సహా ముగ్గురు ఐపిఎస్ అధికారులతో కూడిన ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) గురువారం నాటికి ఏర్పాటుచేయాలని హర్యానా డిజిపిని అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. ఈ విషయంలో కొత్త ఎఫ్ఐఆర్‌లను స్వీకరించొద్దని పోలీసులకు స్పష్టం చేసింది.

ఎండియు వ్యవస్థను రద్దు చేయొద్దు

• మరింత మెరుగుపర్చాలి • సిపిఎం డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రజలకు నిత్యావసరాల పంపిణీలో ఎండియు వ్యవస్థ రద్దు చేయాలనే రాష్ట్రప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని సిపిఎం డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్రకార్యదర్శి వి శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎండియు వ్యవస్థను కొనసాగించడంతో పాటు రేషన్ షాపుల వద్ద కూడా సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఈ ప్రకటనలో సూచించారు. నిర్వహణ లోపాలు సరిదిద్ది, ఎండియు వ్యవస్థను మరింత మెరుగుపర్చాలని, అవినీతికి తావు లేకుండా ఆధునిక సాంకేతికతతో అనుసంధానం చేయాలని కోరారు. ఎండియు వ్యవస్థ ద్వారా ప్రజలకు ఇంటి వద్దకు బియ్యం అందించటం ఎంతో సౌకర్యంగా ఉందని, వాహనం వచ్చే సమయానికి కూలీ పనులకు వెళ్లిన పేదలు, తరువాత రేషన్ డిపో వద్ద సరుకులు తీసుకునేట్లుగా ఏర్పాటు ఉండాలి తప్ప మొత్తం వ్యవస్థనే రద్దు చేయడం ప్రజలను ఇక్కట్లుపాలు చేస్తుందని పేర్కొన్నారు. వాహనాల ద్వారా అక్రమ రవాణా జరుగుతుందనే నెపంతో ప్రజలకు ఇంటివద్ద బియ్యం అందించకుండా డిపోలవద్దనే తెచ్చుకోమనటం సరైంది కాదని తెలిపారు. అక్రమ రవాణా జరగకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. నాణ్యమైన సన్నబియ్యం సరఫరా చేసినట్లయితే ప్రజలందరూ వినియోగించడం వల్ల అక్రమ రవాణా కూడా అరికట్టవచ్చునని వివరించారు. డీలర్లు వ్యాపారం చేసుకునేందుకు వీలుగా రేషన్‌షాపులను కిరాణా దుకాణాలుగా మారుస్తామని, కేంద్రం అందించే భారత్ ఉత్పత్తులు తక్కువ ధరకు అందిస్తామని, దీనికి కేంద్రం అనుమతిచ్చిందని ప్రభుత్వం ప్రకటించిన విషయాన్ని ఈ ప్రకటనలో గుర్తుచేశారు. రేషన్‌షాపులునిర్వహణపై ప్రభుత్వం స్పష్టతనివ్వాలని కోరారు. కూటమి ప్రభుత్వం వాగ్దానం చేసినట్లుగా బియ్యంతో పాటు కందిపప్పు, నూనె, చింతపండు రేషన్ డిపోల ద్వారా సరఫరా చేయాలని కోరారు.

నెలరోజుల పాటు యోగాంధ్ర

• విశాఖలో జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం
• ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
• వెబ్‌సైట్ ప్రారంభం



'యోగాంధ్ర' వెబ్‌సైట్‌ను ప్రారంభిస్తున్న చంద్రబాబు నాయుడు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో నెల రోజుల పాటు యోగాంధ్ర-2025 కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. ఉండవల్లిలోని తన నివాసంలో బుధవారం ఈ కార్యక్రమానికి సంబంధించిన వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ యోగాపై ప్రతి ఒక్కరిలో చైతన్యం తీసుకువచ్చే విధంగా ఈ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రపంచానికి భారతదేశం అందిస్తున్న గొప్ప వరం యోగా అని, అది ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని అన్నారు. దేశానికి యోగా వారసత్వంగా వస్తోందని, భారతీయ జీవన విధానంలో ఒక భాగంగా మారిందని అన్నారు. యోగా ఒక ప్రాంతానికి, మతానికి సంబంధించినది కాదన్నారు. జూన్ 21వ తేదిన విశాఖపట్నంలో నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ప్రధానమంత్రి నరేంద్రమోడీ రానున్నారని చెప్పారు. ఆ రోజు ఆర్‌కె బీచ్ నుంచి భోగాపురం వరకు 5లక్షల మందితో ఉదయం 7 నుంచి 8 గంటల వరకు యోగా కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. అదేసమయంలో రాష్ట్రవ్యాప్తంగా 2కోట్ల మందికి తగ్గకుండా ఆ కార్యక్రమంలో పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. మొరార్జీ దేశాయ్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ యోగాతో అసోసియేట్ చేసుకుని 2వేల మంది యోగా శిక్షకులను తయారు చేస్తామన్నారు. 10 లక్షల మందితో యోగా కోర్సులు చేయించి వారికి సర్టిఫికేట్లు కూడా అందజేయాలని నిర్ణయించామన్నారు. యూనివర్సిటీలు, పబ్లిక్, ప్రైవేట్ సంస్థల్లోని వాలంటీర్లు, మహిళలు, వృద్ధులు, పోలీసులు, ఉద్యోగులు యోగా దినోత్సవంలో భాగస్వాములు కావాలని కోరారు. యోగా ప్రాముఖ్యతను పాఠశాల సిలబస్‌లో పొందుపరుస్తామన్నారు.

'విశాఖ ఉక్కు'ను కాపాడుకోవడం
ప్రతి ఒక్కరి బాధ్యత

• కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తేవాలి
• సమ్మెకు వామపక్షాల సంఘీభావం

ధర్నా చౌక్‌లో మాట్లాడుతున్న కె.రామకృష్ణ, చిత్రంలో బాబూరావు తదితరులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని వామపక్ష పార్టీల నాయకులు అన్నారు. ఉక్కు కార్మికుల సమ్మెకు సిపిఎం, సిపిఐ, సిపిఐ (ఎంఎల్), సిపిఐ (ఎంఎల్) లిబరేషన్, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ, ఎస్‌యుసిఐ తదితర వామపక్ష పార్టీలు బుధవారం సంఘీభావం ప్రకటించాయి. విజయవాడ ధర్నా చౌక్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు అనుసరించిన వైఖరి కారణంగానే కార్మికులు సమ్మెలోకి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. చంద్రబాబు, పవన్‌లు రూ.11 వేల కోట్ల ప్యాకేజి తీసుకువచ్చి ఫ్యాక్టరీని కాపాడామని గొప్పలకు పోయా రని, ఇప్పుడు పరిస్థితి అందుకు పూర్తి భిన్నంగా ఉంద న్నారు. ప్యాకేజిలో రూ.9 వేల కోట్లని వివిధ రూపాల్లో కేంద్రమే వెనక్కి తీసుకుందని తెలిపారు.

కార్మికులకు 8 నెలలుగా జీతాలు చెల్లిం చడం లేదన్నారు. 3 వేల మంది కాంట్రాక్టు కార్మికులను తొలగించారని, మరో 2,500 మందిని తొలగించేందుకు రంగం సిద్ధం చేశారన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు మాట్లాడుతూ, విశాఖ ఉక్కును మిగతా 2లో

రెండో రోజూ ఉక్కు సమ్మె 2

ఉక్కు కార్మికులకు బెదిరింపులు

విశాఖపట్నం : సమ్మెతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న విశాఖ స్టీల్ ప్లాంట్ యాజమాన్యం బెదిరింపులకు దిగుతోంది. ఈ మేరకు పలువురి ఫోన్లకు మెసేజ్‌లు వస్తున్నాయి. 'కాంట్రాక్టు కార్మికులందరి గేట్‌పాస్‌లను రద్దుచేయడానికి పంపుతున్నాం. వారి స్థానంలో కొత్తవారిని పనులలోకి తీసుకుంటున్నాం. రావడానికి మీకు ఆసక్తి ఉంటే ఇంజినీరింగ్ ఇన్‌ఛార్జికి ఫోన్ చేయండి. బి షిఫ్ట్ నుండి మిమ్మల్ని పనిలోకి పంపుతాం' అని ఈ మెసేజ్‌లలో ఉంటున్నట్లు చెబుతున్నారు. అయితే, ఈ తరహా బెదిరింపులకు భయపడేది లేదని, సమ్మెను కొనసాగిస్తామని కార్మికులు చెబుతున్నారు.

నిర్వాసితుల పట్ల నిర్లక్ష్యం తగదు
• పోలవరం పునరావాసంపై సిఎం సమీక్ష చేయాలి
• సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు
3

రాష్ట్రానికి 4 కుంకీ ఏనుగులు

• అందజేసిన కర్ణాటక ప్రభుత్వం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కుంకీ ఏనుగుల ఆరోగ్య సంరక్షణను ఎప్పటికప్పుడు స్వయంగా పర్యవేక్షిస్తానని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. కర్ణాటక ప్రభుత్వం రాష్ట్రానికి అందజేసిన నాలుగు కుంకీ ఏనుగులకు ఆయన స్వాగతం పలికారు. బెంగళూరులో కర్ణాటక విధాన సౌధ వద్ద బుధవారం ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో కుంకీ ఏనుగులను కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్, అటవీ, పర్యావరణశాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రే.. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు అప్పగించారు. వీటితోపాటు ఏనుగుల అప్పగింతకు సంబంధించి ఒప్పంద పత్రాలను లైసెన్సులు, వాటి సంరక్షణకు సంబంధించి విధివిధానాల పత్రాలను అప్పగించారు. మొత్తం 6 కుంకీ ఏనుగులను కేటాయించినప్పటికీ వీటిలో రెండింటికి అనారోగ్య కారణాల వల్ల శిక్షణ పూర్తికాకపోవడంతో మరో దఫా అందజేయనున్నట్లు కర్ణాటక ప్రభుత్వం వెల్లడించింది. కర్ణాటక ప్రభుత్వాధినేతలు కుంకీ ఏనుగులను జెండా ఊపి సాగనంపగా, వాటిపై పూలవర్షం కురిపిస్తూ పవన్ ఆహ్వానం పలికారు. దీంతో దేవా, కృష్ణ, అభిమన్యు, మహేంద్ర అనే పేర్లు కలిగిన నాలుగు కుంకీ ఏనుగులను కర్ణాటక అటవీశాఖ నుంచి ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ స్వీకరించినట్లయ్యింది. కర్ణాటకకు చెందిన మావటిలు రెండు నెలలపాటు కుంకీ ఏనుగులతోపాటు ఉండి ఎపి మావటిలకు వాటి సంరక్షణ తదితర అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారు. ఆంధ్రప్రదేశ్ అవసరాలకు అనుగుణంగా భవిష్యత్తులో మరిన్ని ఏనుగులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు కర్ణాటక ప్రభుత్వం ప్రకటించింది.

రెండో రోజూ ఉక్కు సమ్మె

- విధులను బహిష్కరించిన కాంట్రాక్టు కార్మికులు
- తొలగింపులపై తీవ్ర నిరసన
- వైఎస్.షర్మిల దీక్ష భగ్నం
- ప్రభుత్వ కుట్రలను పోరాటాలతో తిప్పికొడతాం : సిహెచ్.నర్సింగరావు

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో రెండో రోజూ ఉక్కు కాంట్రాక్టు కార్మికుల సమ్మె కొనసాగింది. ప్రభుత్వం, ఉక్కు యాజమాన్యం బెదిరింపులకు దిగినా కాంట్రాక్టు కార్మికులు వెనక్కి తగ్గలేదు. 80 శాతం మంది కార్మికులు విధులను బహిష్కరించి సమ్మెకు దిగారు. అకారణంగా నాలుగు వేల మంది కాంట్రాక్టు కార్మికులను తొలగించారని, మరికొంత మందిని తొలగించేందుకు ప్రయత్నిస్తున్నారని, ఈ క్రమంలోనే వైద్య పరీక్షలు చేస్తున్నారని వారంతా తెలిపారు. ఆ ప్రయత్నాలను వెనువెంటనే నిలిపివేయాలని, తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తే పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. సమ్మెలో భాగంగా కూర్మన్నపాలెం కూడలిలోని ఉక్కు దీక్షా శిబిరం వద్దకు కాంట్రాక్టు కార్మికులంతా తరలివచ్చారు. వారికి పర్మినెంట్ కార్మికుల మద్దతు లభించింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా దీక్షా శిబిరానికి కార్మికులు చేరుకోవడం వారిలోని పోరాట స్ఫూర్తిని తెలియజేసింది. తొలగింపు నిర్ణయాన్ని యాజమాన్యం వెనక్కి తీసుకునేంతవరకు విధులకు హాజరయ్యేది లేదంటూ దీక్షా శిబిరం వేదిక నుంచి కాంట్రాక్టు కార్మికులు స్పష్టం చేశారు.

షర్మిల ఆమరణ దీక్ష ప్రారంభం

స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కూర్మన్నపాలెంలోని ఉక్కు దీక్షా శిబిరం వద్ద పిసిసి అధ్యక్షులు వైఎస్.షర్మిల బుధవారం నుంచి ఆమరణ దీక్షకు దిగారు. ఈ సందర్భంగా జరిగిన

ఉక్కు కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతున్న వైఎస్.షర్మిల, చిత్రంలో సిహెచ్.నర్సింగరావు తదితరులు

సభలో ఆమె మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం స్టీల్‌ప్లాంట్ కోసం రూ.11400 కోట్లను ప్యాకేజీ కింద ఇచ్చినట్టే ఇచ్చి అప్పుల రూపంలో వెనక్కు తీసేసుకుందని తెలిపారు. ప్యాకేజీలో ప్లాంట్‌కు రావాల్సి ఉన్న మరో రూ.3 వేల కోట్లు విడుదల కావాలంటే ఐదు వేల మంది కార్మికులను తొలగించాలని నిబంధన పెట్టడం దారుణమన్నారు. ఇప్పటికే పెద్దమొత్తంలో కాంట్రాక్టు కార్మికులను తొలగించారని తెలిపారు. ఆమె దీక్షకు ఉక్కు కార్మిక సంఘాల నేతలు సంఘీభావం ప్రకటించారు.

సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ సిహెచ్.నర్సింగరావు మాట్లాడుతూ పోలీసులు, యాజమాన్యం నిర్బంధాలను ఎదిరించి జరుగుతున్న ఈ పోరాటంలో తప్పక విజయం సాధిస్తామని తెలిపారు. కేంద్రం ఆదేశాలతో ఉక్కు యాజమాన్యం కార్మికుల ప్రయోజనాలను దెబ్బతీస్తోందని దుయ్యబట్టారు. పోరాడి సాధించుకున్న ప్రయోజనాలను కాపాడుకోవడానికి కార్మికులు ఎదిరించి నిలబడాలన్నారు. ఉద్యమాన్ని అణిచివేయాలని చూస్తే అది బంతిలా పైకి లేస్తుందని గుర్తు చేశారు. ప్రభుత్వ నిర్బంధాన్ని పోరాటాలతో ఎదుర్కొంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోరాట కమిటీ చైర్మన్లు డి.ఆదినారాయణ, ఎం రాజశేఖర్, స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్టు లేబర్ యూనియన్ (సిఐటియు) ప్రధాన కార్యదర్శి నమ్మి రమణ, ఉక్కు అఖిలపక్ష కాంట్రాక్టు కార్మిక సంఘాల నేతలు ఎం రవి, భాస్కర్, అప్పారావు, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు, ఉక్కు కార్మికులు పాల్గొన్నారు. ఉక్కు కాంట్రాక్టు కార్మికులపై ప్రభుత్వ, పోలీసు నిర్బంధాన్ని ఖండిస్తూ జగదాంబ జంక్షన్‌లో వామపక్షాల ఆధ్వర్యాన నిరసన తెలిపారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.రెహమాన్ మాట్లాడారు.

షర్మిల దీక్ష భగ్నం

ఉక్కు దీక్షా శిబిరంలో వైఎస్.షర్మిల దీక్షను పోలీసులు భగ్నం చేశారు. బుధవారం రాత్రి దీక్షా శిబిరం నుంచి షర్మిలను బలవంతంగా తరలించారు. ఈ క్రమంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. షర్మిలను బలవంతంగా లాక్కెళుతుండగా ఉక్కు కార్మికులు, కాంగ్రెస్ నాయకులు అడ్డుకునేందుకు తీవ్రంగా ప్రయత్నించడంతో స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. దీంతో పోలీసులు ఆందోళనకారులను చెదరగొట్టారు. షర్మిల అరెస్టును ఉక్కు అఖిలపక్ష కాంట్రాక్టు కార్మిక సంఘాల నాయకులు ఖండించారు. ఆమెను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

కుప్పం గంగమ్మ జాతరకు సిఎం

- సతీసమేతంగా అమ్మవారికి పట్టు వస్త్రాలు, సారె సమర్పణ

ప్రజాశక్తి- తిరుపతి బ్యూరో

చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గం కుప్పం గంగమ్మ జాతరలో సిఎం చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. సతీమణి నారా భువనేశ్వరితో కలిసి రాష్ట్ర ప్రభుత్వం, టిటిడి తరపున గంగమ్మకు పట్టువస్త్రాలు, సారె సమర్పించారు. అంతకు ముందు బెంగళూరు ఎయిర్‌పోర్టు నుంచి గుడిపల్లి ద్రావిడ యూనివర్సిటీకి సిఎం దంపతులు చేరుకున్నారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో కుప్పానికి చేరుకున్నారు. ఆలయం వద్దకు చేరుకున్న ముఖ్యమంత్రికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తదితరులు స్వాగతం పలికారు. జాతర మహోత్సవాలలో చివరి ఘట్టమైన అమ్మవారి విశ్వరూప దర్శనం చేసుకున్నారు. అనంతరం సిఎం తిరుగుప్రయాణమ్యారు. ద్రావిడ యూనివర్సిటీకి చేరుకుని అక్కడి నుంచి హెలికాప్టర్‌లో బెంగళూరుకు అటు నుంచి అమరావతికి చేరుకున్నారు.

గంగమ్మకు పట్టు వస్త్రాలు, సారె తీసుకుస్తున్న చంద్రబాబు దంపతులు

పంచాయతీ కార్యదర్శుల మూకుమ్మడి సెలవులు

- ఎంపిడిఒ దురుసు ప్రవర్తన

ప్రజాశక్తి-తర్లుపాడు (ప్రకాశం జిల్లా)

ప్రకాశం జిల్లా తర్లుపాడు మండలంలో పంచాయతీ కార్యదర్శులు బుధవారం మూకుమ్మడిగా సెలవులు పెట్టారు. ఎంపిడిఒ చక్రపాణి ప్రసాద్ ఇష్టానుసారంగా వ్యవహరిస్తుండడంతో మండలంలోని పంచాయతీ కార్యదర్శులు అందరూ సెలవుపై వెళుతున్నట్లు ప్రకటించారు. సర్వేలు సక్రమంగా పూర్తి చేసినప్పటికీ ఆరుగురు కార్యదర్శులకు ఎంపిడిఒ మెమోలు జారీ చేసి.. జీతాలు కత్తిరించి వారిపై దుర్భాషలాడినట్లు కార్యదర్శులు ఆరోపిస్తున్నారు. గత నెలలో జీతంలో ఒక్కరోజు వేతనాన్ని వెనక్కి చెల్లించాలంటూ మెమోలు జారీ చేయడంతో పాటు.. ప్రస్తుతం నెల జీతంలో కటింగ్ పెట్టమని ఆదేశించడంతో కార్యదర్శులంతా ఎంపిడిఒతో వాగ్వాదానికి దిగారు. డివిజనల్ అభివృద్ధి అధికారి ఆదేశాల మేరకే మెమోలు జారీ చేసి జీతాలు కటింగ్ చేసినట్లు తెలిపారు. దీంతో కార్యదర్శులు చరవాణిలో డివిజనల్ అభివృద్ధి అధికారి శ్రీనివాసరెడ్డితో మాట్లాడగా తాను ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని తెలిపారు. ఎంపిడిఒ ఉద్దేశపూర్వకంగానే కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని నిరసన వ్యక్తం చేస్తూ కార్యదర్శులు మూకుమ్మడిగా విధులకు సెలవు ప్రకటించారు. ఈ మేరకు లేఖను ఎంపిడిఒకు అందజేయగా.. ఉన్నతాధికారులకు అందజేసుకోండి అంటూ విసిరిపడేశారు. దీంతో కార్యదర్శులంతా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసేందుకు వెనుతిరిగారు.

జిఓ 77ను రద్దు చేయాలి

- ఎస్ఎఫ్ఐ డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రైవేట్ పిజి కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ నిలిపివేస్తూ విడుదల చేసిన జిఒ 77ను రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. పిజి చదువుతున్న ప్రతి విద్యార్థికీ ఫీజు రీయింబర్స్‌మెంట్ కల్పిస్తామని కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కె ప్రసన్నకుమార్, ఎ అశోక్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. జిఓ 77 వల్ల పేద, బడుగు, బలహీనవర్గాల విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమయ్యారని, వారికి పిజి విద్య ఒక కలగా మారిందని తెలిపారు. ఇతర రాష్ట్రాల్లో ఉన్నత విద్య కోసం ప్రభుత్వం నిధులు కేటాయిస్తుంటే రాష్ట్రంలో మాత్రం అనేక షరతులు పెట్టి నిధులు కోత విధిస్తున్నారని పేర్కొన్నారు. మరికొన్ని రోజుల్లో కొత్త విద్యాసంవత్సరం అడ్మిషన్లు ప్రారంభం కానున్నాయని తెలిపారు. ఇచ్చిన హామీ ప్రకారం జిఓ 77ను రద్దు చేయకుంటే పెద్దయెత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

బెవరేజస్ హమాలీలకు బీమా వర్తింపు

- ఎక్సైజ్‌శాఖ సిజిఎం చరణ్‌కుమార్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

బెవరేజస్ హమాలీలకు బీమా పథకం వర్తింపజేస్తున్నట్లు ఎక్సైజ్‌శాఖ సిజిఎం చరణ్ కుమార్ తెలిపారు. సంస్థలో పనిచేస్తున్న హమాలీలు 2,194 మందికి రూ.15 లక్షలు చెల్లించినట్లు తెలిపారు. బీమా పథకం బుధవారం నుండి అమలులోకి వస్తుందన్నారు. గుంటూరు జిల్లా, మంగళగిరిలోని ఎక్సైజ్ కమిషనరేట్‌లో సిజిఎంను ఎపిబిసిఎల్, ఐఎంఎఫ్ఎల్ డిపోస్ హమాలీల యూనియన్ గౌరవాధ్యక్షులు కె ఉమామహేశ్వరరావు నేతృత్వంలో పలువురు నాయకులు కలిశారు. ఈ సందర్భంగా సిజిఎం మాట్లాడుతూ.. కూలీ రేట్లు పెంపు విషయమై మద్యం కంపెనీల బాధ్యులు కామేశ్వరరావు తదితరులతో చర్చించినట్లు, త్వరలో హమాలీ సంఘాలతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. శ్రీకాకుళం జిల్లాలోని ఎచ్చెర్లలో ఉన్న డిపోని విడగొట్టి టెక్కలిలో కొత్త డిపో ఏర్పాటు చేయటం వల్ల శ్రీకాకుళంలో 40 ఏళ్ళ క్రితం దళితులు తమ భూములిచ్చి మద్యం తయారీ కంపెనీకి సహాయపడిన 300 కుంటుంబాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని సిజిఎం దృష్టికి యూనియన్ నాయకులు తీసుకెళ్లారు. ఈ సమస్యలను ప్రత్యేక కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా, కమిషనర్ అండ్ ఎమ్‌డి నిశాంత్ కుమార్‌కు వాట్సాప్, మెయిల్ ద్వారా తెలిపినట్లు పేర్కొన్నారు.

యూనియన్ గౌరవ అధ్యక్షులు కె ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ.. మద్యం కంపెనీల ప్రతినిధులతో దిగుమతి కూలీ రేటు ఇతర అంశాలపై 2023 జులై 3న జరిగిన ఒప్పందం గడువు 2025 మార్చి 31తో ముగిసిందన్నారు. 2025 ఏప్రిల్ ఒకటి నుండి కొత్త రేట్లు అమలు జరగాల్సి ఉందన్నారు. దిగుమతి కూలీ రేటు పెట్టెకు రూ.6.60 నుండి రూ.8.60 పైసలకు పెంచాలన్నారు. ఇతర రాష్ట్రాల, విదేశీ మద్యం కేసు రూ.8.60 నుండి రూ.10.60 చేయాలన్నారు. ఐడిటి రేటు ఎగుమతి, దిగుమతి లిక్కర్, బీర్ ఒక కేసు 8.60 పైసల నుంచి 10.60 పైసలు పెంచాలన్నారు. ఇఎల్ ఛార్జీలు కేసు (లేబుల్ ఛార్జీలు) రూ.8.60పైసల నుండి రూ.10.60 పైసలకు, మోనోకార్టున్ కేసుకు రూ.10.60 నుండి రూ.12.60 పెంచాలని డిమాండ్ చేశారు. పట్టా మాముళ్ళు చిన్న లారీకి రూ.500 నుండి రూ.550కు, పది చక్రాల లారీకి రూ.900కు, 12 చక్రాల లారీకి రూ.1000కు 12 చక్రాల పైబడిన లారీలకు రూ.1,050కు పెంచాలన్నారు. పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. సిజిఎంను కలిసి కార్మికుల సమస్యలు విన్నివించిన వారిలో యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎన్‌వి సుబ్బారెడ్డి, ఎం మదన్‌మోహన్, ఉపాధ్యక్షులు ఎన్ ప్రసాద్‌రావు, సిఐటియు శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు అమ్మన్నాయుడు, యూనియన్, రాష్ట్ర కమిటీ సభ్యులు బంగార్రాజు, సీతారామయ్య, రమణ తదతరులు పాల్గొన్నారు.

అరాచకాలను ఎదుర్కొందాం

- తిరువూరు కౌన్సిలర్లతో వైఎస్ జగన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ అరాచకాలను, దాష్టికాలను ధీటుగా ఎదుర్కొందామని వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. ఎన్‌టిఆర్ జిల్లా, తిరువూరు వైసిపి నగర పంచాయతీ కౌన్సిలర్లు జగన్‌ను క్యాంపు కార్యాలయంలో బుధవారం కలిశారు. తిరువూరు నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ ఎన్నిక గురించి కౌన్సిలర్లు జగన్‌కు వివరించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందన్నారు. స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో మెజార్టీ లేకపోయినా బరితెగించి అనైతిక రాజకీయాలకు పాల్పడుతున్నారన్నారు. చట్టపరంగా, న్యాయపరంగా పార్టీ అండగా ఉంటుందని వారితో అన్నారు. ఇబ్బందులు ఎన్ని పెట్టినా ధైర్యంగా నిలిచారని కౌన్సిలర్లను అభినందించారు. ఈ సమావేశంలో ఎన్‌టిఆర్ జిల్లా వైసిపి అధ్యక్షులు దేవినేని అవినాష్, ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్, తిరువూరు ఇన్‌ఛార్జి నల్లగట్ల స్వామిదాస్ తదితరులు పాల్గొన్నారు.

బర్లీ పొగాకును రైతుల నుంచి ప్రభుత్వమే కొనాలి

- ఎపి రైతు, కౌలు రైతు సంఘాలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఇ-క్రాప్‌తో సంబంధం లేకుండా బర్లీ పొగాకు రైతులను గుర్తించి నమోదు చేయాలని ఎపి రైతు, కౌలు రైతు సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు ఆ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు వై రాధాకృష్ణ, ఎం హరిబాబు, వి కృష్ణయ్య, కె ప్రభాకరరెడ్డి బుధవారం ఉమ్మడిగా ఒక ప్రకటన విడుదల చేశారు. ఇ-క్రాప్ చేసిన బర్లీ పొగాకు రైతులను మాత్రమే గుర్తించి నమోదు చేయాలని వ్యవసాయశాఖ కమిషనర్ కింది స్థాయి అధికారులకు ఆదేశించినట్లు గ్రామాల్లో ప్రచారం జరుగుతోందని తెలిపారు. ఇ-క్రాప్ ఆధారంగానే పొగాకు కొనుగోలుకు సిద్ధమైతే కౌలు రైతులకు తీవ్ర అన్యాయం చేయటమే అవుతుందని పేర్కొన్నారు. బర్లీ వేసిన వారిలో ఎక్కువ మంది కౌలు రైతులు ఉన్నారని తెలిపారు. భూ యజమానులు కౌలు రాసి ఇవ్వకపోవడం, రైతులకు అవగాహన లేకపోవడం కారణంగా ఇ-క్రాప్ చేసుకోలేదని వివరించారు. దిక్కుతోచక ఆత్మహత్యలకు సిద్ధమవుతున్న రైతాంగానికి ఇ-క్రాప్ పేరుతో అన్యాయం చేయడం తగదని తెలిపారు. వ్యవసాయశాఖ కూడా మిగిలిన పంటలను గుర్తించి ఇ-క్రాప్ నమోదు చేసినట్లు పొగాకు సాగు చేసిన రైతులను గుర్తించలేదని పేర్కొన్నారు. బర్లీ సాగు చేసిన రైతులందరి పొగాకునూ ఏ షరతులూ లేకుండా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ సీజన్ ప్రారంభంలో వివిధ కంపెనీలు గ్రామాల రైతుల చుట్టూ తిరిగి బర్లీ పొగాకు సాగు చేయాలని ప్రోత్సహించాయని తెలిపారు. ఇప్పుడు ఆ కంపెనీల ప్రతినిధులు రైతు ఫోన్లకు సమాధానం చెప్పడం లేదని పేర్కొన్నారు. రైతులను నమ్మించి మోసం చేసిన కంపెనీలు, కంపెనీల ప్రతినిధులపై కేసులు నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు.

విస్తారంగా వర్షాలు

- చిరు జల్లులకు తోడు ఉరుములు, మెరుపులు
- దక్షిణ కోస్తాలో మోస్తరు వాన
- తుంగభద్రకు నీటి ప్రవాహం

ప్రజాశక్తి - యంత్రాంగం

అరేబియా సముద్రంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడ్డాయి. బుధవారం ఉదయం నుంచి ఆకాశం మేఘావృతమై మబ్బులు పట్టాయి. చిరు జల్లులకు తోడు ఉరుములు, మెరుపులు తోడయ్యాయి. ఈదురుగాలులు బలంగా వీయడంతో పలుచోట్ల చెట్లు నెలకొరిగాయి. విద్యుత్ తీగలు తెగిపడ్డాయి. గుంటూరు జిల్లా వ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. తాడేపల్లిలో సాయంకాలం సుమారు గంటపాటు భారీ వర్షం కురిసింది. లోతట్టు రహదారులపై వర్షపు నీరు భారీగా నిలిచింది. వివిధ ప్రాంతాల్లో దశల వారీగా వర్షం కురుస్తోంది. కృష్ణా జిల్లా పెనమలూరు నియోజకవర్గంలోని ఉయ్యూరు, కంకిపాడు, పెనమలూరు మండలాల్లో ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుంది. దీంతో రోడ్లపై వరద నీరు ప్రవహించింది. పలుచోట్ల కాలువలు, డ్రైనేజీలు పొంగిపొర్లాయి. ఈ క్రమంలో వాహనాదారులు, తోపుడు బండ్ల వ్యాపారస్తులు తీవ్ర అవస్థలు పడ్డారు. విశాఖలో డ్రెయినేజీలు పొంగిపొర్లాయి, గాజువాక, కూర్మన్నపాలెం, గోపాలపట్నం, మద్దిలపాలెం ప్రాంతాల్లో రోడ్లపైకి నీరు చేరింది. పలుచోట్ల విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం కలిగింది. అనకాపల్లి జిల్లా కశింకోట మండలంలో ఉరుములు, మెరుపులతో వర్షం కురిసింది. తాళ్లపాలెం గ్రామంలో నూతిగట్టు మల్లేశ్వరరావు ఇంటిపై పిడుగు పడింది. దీంతో ఇంటిలోని విద్యుత్ వైర్లు, ఇన్వర్టర్ పూర్తిగా కాలిపోయాయి. కర్నూలులో మంగళవారం రాత్రి నుంచి వర్షం పడుతుంది. జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో వాగుల్లోకి నీళ్లు ప్రవహించాయి. జిల్లా అంతటా ఆకాశం మేఘావృతమై మబ్బు పడి ఉంది.

ఎగువ నుంచి తుంగభద్రకు వస్తున్న వర్షపు నీరు

9,378 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

తుంగభద్ర నదికి నీటి ప్రవాహం మొదలైంది. ఎగువన కర్ణాటక రాష్ట్రంలో గతవారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు తుంగభద్ర డ్యామ్‌కు నీటి ప్రవాహం పెరిగింది. బుధవారం తుంగభద్ర డ్యామ్‌కు 9,378 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. ప్రస్తుతం తుంగభద్ర డ్యామ్‌లో పది టిఎంసిల నీటి నిల్వ ఉంది. తుంగభద్ర డ్యామ్ పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 105.788 టిఎంసిలు. ఆవిరి రూపంలో రెండు వేల క్యూసెక్కుల నీరు తగ్గుతున్నట్లు తెలిసింది. గతేడాది మేలో మూడు టిఎంసిలు నీరు మాత్రమే నిల్వ ఉండేది. గత పదేళ్ల క్రితం కూడా మేలో ఐదు టిఎంసిలు మాత్రమే నిల్వ ఉండేదని తుంగభద్ర బోర్డు సెక్షన్ అధికారులు పేర్కొంటున్నారు.

మరమ్మతు పనులు ప్రారంభమయ్యేనా..?

గతేడాది నీటి సామర్థ్యానికి మించి వరదలు రావడంతో 19వ గేట్ కొట్టుకుపోవడంతో ఆంధ్ర, కర్ణాటక రైతులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. నీటిపారుదల రంగ నిపుణులు కన్నయ్య నాయుడు సహకారంతో గేటుకు మరమ్మతులు చేపట్టారు. 33 గేట్లకు కాలం చెల్లినట్లు ఆయన నిర్ధారించారు. 33 గేట్ల నిర్మాణం కోసం రూ.41 కోట్లతో తుంగభద్ర బోర్డ్ అధికారులు టెండర్ పిలిచారు. హార్డ్‌వేర్ అండ్ టూల్ కంపెనీ గుజరాత్ వారికి టెండర్ దక్కింది. డిజైనింగ్ అప్రూవల్ అయింది. పనులకు సంబంధించిన మెటీరియల్ కూడా సిద్ధం చేసుకోవాలని సదరు కంపెనీకి సూచించినట్లు తెలిసింది. వర్షాలు కురుస్తుండడంతో పనులు ప్రారంభిస్తారా, వాయిదా వేస్తారా అన్నది ప్రశ్నార్థకంగా మిగిలింది.

మరో రెండు రోజులు వర్షాలే

- విపత్తుల నిర్వహణ సంస్థ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఉపరితల ఆవర్తనం ప్రభావంతో రాష్ట్రంలో మరో రెండు రోజులు మేఘావృతమైన వాతావరణంతోపాటు అక్కడక్కడా భారీ వర్షాలు పడే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ ఎమ్‌డి రోణంకి కూర్మనాథ్ తెలిపారు. తూర్పు మధ్య అరేబియా సముద్రం మీదుగా ఉత్తర కర్ణాటక, గోవా తీరాల నుంచి కోస్తాంధ్ర వరకూ ఆవర్తనం కొనసాగుతుందని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, గుంటూరు, కృష్ణా, ఎన్‌టిఆర్, పల్నాడు, బాపట్ల, జిల్లాల్లో పలుచోట్ల గురువారం మోస్తరు వర్షం పడే అవకాశం ఉందన్నారు. ఇతర ప్రాంతాల్లో అక్కడక్కడ భారీ వర్షాలకు ఆస్కారం ఉందని తెలిపారు. అలాగే అల్లూరి సీతారామరాజు జిల్లాలో గురువారం మోస్తరు నుంచి భారీ వర్షం పడే అవకాశం ఉందన్నారు. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, ఎన్‌టిఆర్, పల్నాడు, నంద్యాల, కర్నూలు, అనంతపురం, వైఎస్ఆర్, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షం పడే అవకాశం ఉందన్నారు. మిగతా జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందన్నారు.

ఉప ప్రణాళిక నిధులు పూర్తిగా ఎస్‌సిలకే..

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎస్‌సి ఉప ప్రణాళిక నిధులు నూరు శాతం ఎస్‌సిలకే వినియోగించాలని అధికారులకు సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి ఆదేశించారు. వెలగపూడి సచివాలయంలో ఉప ప్రణాళికపై బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నోడల్ ఏజెన్సీ అనుమతి లేకుండా ఎలాంటి పనులు చేపట్టొద్దని అధికారులకు సూచించారు.

ఎస్‌సి యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వ పథకాలను సక్రమంగా అమలు చేయాలన్నారు. ఎస్‌సి కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి కుటుంబానికీ ప్రభుత్వం నుంచి ఏదో రూపంలో లబ్ధి చేకూరేలా చూడాలన్నారు. వీరి ఆర్థిక, సామాజిక, రాజకీయ అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఎస్‌సి విద్య, వైద్యం, ఆరోగ్యం తదితర అంశాలకు సంబంధించి అధికారులతో సమీక్షించారు.

హైకోర్టును ఆశ్రయించిన పెద్దిరెడ్డి

ప్రజాశక్తి-అమరావతి

చిత్తూరు జిల్లా, పులిచెర్ల మండలం, మంగళంపేట గ్రామ పరిధిలోని పలు సర్వే నెంబర్లలో తమకు చెందిన 75.74 ఎకరాల భూమి నుంచి ఖాళీ చేయించేందుకు అధికారులు చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకోవాలని కోరుతూ పుంగనూరు వైసిపి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆయన సోదరుడు, తంబళ్లపల్లి వైసిపి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, ఆయన కుమారుడు, రాజంపేట వైసిపి ఎంపి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, పెద్దిరెడ్డి తమ్ముడి భార్య పి ఇందిరమ్మ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తమ భూమిలో జోక్యం చేసుకోకుండా అధికారులకు ఆదేశాలివ్వాలని కోరారు. దీనిని జస్టిస్ చల్లా గుణరంజన్ గురువారం విచారణ జరపనున్నారు. మంగళంపేట పరిధిలోని సర్వే నెంబర్లు 295, 296లలో 27.98 ఎకరాల అటవీ భూమిని పెద్దిరెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు ఆక్రమించుకుని జీవవైవిధ్యానికి విఘాతం కలిగించారని ఆరోపిస్తూ అటవీ అధికారులు క్రిమినల్ చర్యలు చేపట్టారు.

పిఎస్ఆర్ పిటిషన్

ఎపి పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఎపిపిఎస్‌సి) గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనంలో అక్రమాలు, నిధుల దుర్వినియోగం ఆరోపణలపై విజయవాడ, సూర్యారావుపేట పోలీసులు నమోదు చేసిన కేసులో తనకు కింది కోర్టు బెయిల్ నిరాకరించడంపై సీనియర్ ఐపిఎస్ అధికారి, ఎపిపిఎస్‌సి అప్పటి అదనపు కార్యదర్శి పిఎస్ఆర్ ఆంజనేయులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తనకు బెయిల్ మంజూరు చేయాలని, పోలీసులు చేసిన ఆరోపణలన్నీ నిరాధారమైనవని అన్నారు. నేరంతో తనకు ఎలాంటి సంబంధం లేదని, ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. హైకోర్టు ఆదేశాలపై అప్పీల్‌కు వెళ్లకుండా మాన్యువల్ మూల్యాంకనం చేపట్టాలన్నది ఎపిపిఎస్‌సి నిర్ణయమన్నారు. వ్యక్తిగత నిర్ణయాలు కావని, అన్నీ సమిష్టి నిర్ణయాలేనని చెప్పారు. కమిషన్ అదనపు కార్యదర్శి హోదాలో తాను తీసుకున్న నిర్ణయాలేవీ వ్యక్తిగత నిర్ణయాలు కావన్నారు. 2022 ఫిబ్రవరిలోనే తాను ఎపిపిఎస్‌సి అదనపు కార్యదర్శి పదవి నుంచి తొలగినట్లు వివరించారు. ఆ తర్వాత జరిగిన పరిణామాల నేపథ్యంలో నమోదైన కేసులో తనను నిందితుడిగా పేర్కొనడం చట్ట వ్యతిరేకమని చెప్పారు. తనపై కేసును కొట్టివేయాలని, తుది తీర్పు వెలువడేలోగా తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరారు. ఈ పిటిషన్‌పై హైకోర్టు గురువారం విచారణ చేయనుంది.

స్లీపర్ సెల్స్‌కు సంబంధించి నివేదిక ఇవ్వండి : హైకోర్టు

పహల్గాం ఉగ్రదాడి అనంతరం కేంద్ర ఇంటెలిజెన్స్ వర్గాల హెచ్చరికల నేపథ్యంలో డిజిపికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. స్లీపర్ సెల్స్‌ను గుర్తించే వ్యవహారంలో పిటిషనర్లు సమర్పించిన వివరాలను పరిగణనలోకి తీసుకుని, విచారణ జరపాలని డిజిపిని ఆదేశించింది. రాష్ట్రంలో స్లీపర్ సెల్స్‌కు సంబంధించి నివేదిక సమర్పించాలని కోరింది. తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేస్తూ జస్టిస్ నూనెపల్లి హరినాథ్ ఉత్తర్వులు జారీ చేశారు. జాతీయ దర్యాప్తు సంస్థకు నోటీసులు జారీ చేశారు.

వేర్వేరు ప్రమాదాల్లో నలుగురు దుర్మరణం

ప్రజాశక్తి-పంగులూరు, మార్కాపురం

ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో చోటు చేసుకున్న రెండు వేర్వేరు రహదారి ప్రమాదాల్లో నలుగురు మరణించారు. స్థానికుల సమాచారం మేరకు.. బాపట్ల జిల్లా పంగులూరు మండలం కొండమూరు గ్రామంలో రోడ్డు మార్జిన్‌పై ఉన్న ఇద్దరు వ్యక్తులను కారు వేగంగా ఢీకొట్టింది. దీంతో వారు అక్కడికక్కడే మరణించారు. వీరిలో పంగులూరు మండలంలోని కొండమూరు గ్రామానికి చెందిన సిపిఎం స్థానిక నాయకులు సంపెంగల వెంకటరావు (50), నెల్లూరు జిల్లా నందిపాడు గ్రామానికి చెందిన దిలీప్ (27) ఉన్నారు. ప్రకాశం జిల్లా మార్కాపురం మండలంలోని కొండేపల్లి గ్రామానికి చెందిన చాగంటి గాలిరెడ్డి (64), వేములపేటకు చెందిన జంకె శ్రీనివాసరెడ్డి (55) ద్విచక్రవాహనంపై వెళ్తుండగా కోమటికుంట వద్ద వారిని కారు ఢీకొట్టింది. బలమైన గాయాలతో వారు అక్కడికక్కడే మరణించారు.

ఆపరేషన్ కగార్ హత్యాకాండకు లైసెన్స్

- సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అడవులను కార్పొరేట్లకు అప్పగించే లక్ష్యంతో మోడీ సర్కార్ తలపెట్టిన 'ఆపరేషన్ కగార్' హత్యాకాండకు బహిరంగ లైసెన్స్ ఇవ్వడమేనని సిపిఐ (ఎంఎల్) న్యూడెమొక్రసీ రాష్ట్ర కమిటీ పేర్కొంది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని నారాయణపూర్ జిల్లా, అబుజ్‌మడ్‌లో కేంద్ర సాయుధ బలగాలు మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బసవరాజుతోపాటు 27 మందిని హత్య చేశారని బుధవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. మావోయిస్టు పార్టీ కేంద్ర ప్రభుత్వాన్ని శాంతి చర్చలు జరపాలని పదేపదే కోరుతున్న సమయంలో ఇలాంటి దారుణానికి ఒడిగట్టడం శోచనీయమని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దివాకర్ తెలిపారు. అడవుల నుంచి ఆదివాసులను ఖాళీ చేయించి, అటవీ సంపదను బడా కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టడానికే ప్రభుత్వం ఆపరేషన్ కగార్ చేపట్టిందని విమర్శించారు. కగార్‌ను వెంటనే ఆపాలని, సైనిక బలగాలను వెనక్కి రప్పించాలని, ప్రభుత్వం చేస్తున్న హత్యలపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జిలతో న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

ఇంటింటికీ రేషన్ సరఫరా కొనసాగించాలి

మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పేదల ఇంటి వద్దే రేషన్ సరుకులు అందించేందుకు గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎమ్‌డియు వాహనాలను కొనసాగించాలని మాజీ మంత్రి, వైసిపి రీజనల్ కో-ఆర్డినేటర్ కారుమూరి వెంకట నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. వైసిపి కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పేదలకు రేషన్ ఇచ్చే వాహనాలను తొలగించాలనే నిర్ణయం పేదల పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఉన్న చిన్నచూపునకు నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రవేశపెట్టారనే కారణంతో ప్రభుత్వం మంగళం పాడేసిందని పేర్కొన్నారు. సూపర్ సిక్స్ హామీలను అమలు చేయకపోగా, గతంలో తమ ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ కార్యక్రమాలను అటకెక్కిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయం కారణంగా దాదాపు 20 వేల మంది ఉద్యోగాలు తీసేసి వారిని రోడ్డున పడేసిందన్నారు. నెలకు రూ.25 లక్షల ఎమ్‌డియు వ్యవస్థను ఆర్థిక భారంగా పరిగణిస్తున్న కూటమి ప్రభుత్వం రూ.కోట్లు విలువ చేసే భూములను తమ వారికి 99 పైసలకే అప్పనంగా ముట్టజెబుతుందని విమర్శించారు.

'విశాఖ ఉక్కు'ను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత

(మొదటి పేజీ తరువాయి)

కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టడానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నిందన్నారు. తెలుగు ప్రజలు ప్రాణాలర్పించి సాధించుకున్న ఉక్కు ఫ్యాక్టరీని బడా సంస్థలకు కట్టబెట్టేందుకు పొమ్మనకుండా పొగబెడుతున్నారని చెప్పారు. ఈక్రమంలోనే కార్మికులను విధుల నుంచి తొలగిస్తున్నారని చెప్పారు. విశాఖ ఉక్కుకు గనులు కేటాయించలేదని, మిట్టల్ ఫ్యాక్టరీకి మాత్రం కేటాయించేందుకు సిఎం విజ్ఞప్తి చేయడం దారుణమన్నారు. ఉక్కు ఫ్యాక్టరీని కాపాడుకునేందుకు కార్మికులు చేపట్టిన సమ్మెకు వామపక్ష పార్టీలు సంఘీభావం తెలుపుతున్నట్లు ప్రకటించారు. ప్రతి ఒక్కరూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తేవాలని, పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కును నిలబెట్టుకోవాలని పిలుపునిచ్చారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం ఇదే విజయవాడలో భారీ ఉద్యమాన్ని నిర్వహించారని, 36 మంది ప్రాణాలర్పించిన అనంతరం

ప్రభుత్వం ఫ్యాక్టరీని మంజూరు చేసిందన్నారు. ఇప్పుడు బిజెపి ప్రభుత్వం ఆ ఫ్యాక్టరీని ప్రైవేటు పరం చేయడానికి చేపట్టిన చర్యలను అడ్డుకుని తీరుతామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) రాష్ట్ర నాయకులు జాస్తి కిషోర్, సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ నాయకులు హరనాథ్, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసి నాయకురాలు పద్మ, ఎస్‌యుసిఐ నాయకులు సుధీర్‌లు విశాఖ ఉక్కు కార్మికుల సమ్మెకు సంఘీభావం తెలుపుతూ ప్రసంగించారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య, సూర్యారావు, ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డి.వి కృష్ణ, నియోజకవర్గ కార్యదర్శులు సత్యబాబు, రమణ, కృష్ణ, సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు, సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎ.వి నాగేశ్వరరావు, రాష్ట్ర నాయకులు సుబ్బరావమ్మ, కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

నిర్వాసితుల పట్ల నిర్లక్ష్యం తగదు

- పోలవరం పునరావాసంపై సిఎం సమీక్ష చేయాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి - చింతూరు (అల్లూరి జిల్లా)

పోలవరం ప్రాజెక్టుతో ముంపునకు గురవుతున్న నిర్వాసితులకు సంబంధించిన పునరావాసంపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష జరపాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. సిపిఎం ఎఎస్ఆర్ రంపచోడవరం జిల్లా విస్తృత స్థాయి సమావేశం బుధవారం చింతూరులో జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. పోలవరం నిర్వాసితుల పునరావాసంపై సమీక్ష నిర్వహించడంలో రాష్ట్ర ముఖ్యమంత్రికి శ్రద్ధ లేదన్నారు. కేవలం ప్రాజెక్టు నిర్మాణంపై మాత్రమే దృష్టి పెడుతున్నారని తెలిపారు. ప్రాజెక్టు కోసం నిర్వాసిత ప్రజానీకం అన్ని రకాల త్యాగాలు చేస్తే.. వారికి కనీసం న్యాయమైన పునరావాసం, పరిహారం అందించే విషయంలో తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. గ్రామ సభలతోనే నిర్వాసితులను సంతృప్తి పరిచేందుకు చూస్తున్నారని, ప్రభుత్వం, అధికారులు వారిని మభ్యపెడుతున్నారని పేర్కొన్నారు. ప్రతి గ్రామ సభలో నిర్వాసితుల నుంచి అనేక రకాల ధ్రువీకరణ పత్రాలు తీసుకుంటూ మరలా అవి అప్లోడ్ కాలేదని చెబుతున్నారన్నారు. మరణ, వివాహ, కుల ధ్రువీకరణ పత్రాలు, విద్యార్హత పత్రాలు, బ్యాంకు ఖాతా జిరాక్స్ కాపీలు.. ఇలా అనేక రకాల పత్రాలను, జిరాక్స్ కాపీలను నిర్వాసితుల నుంచి అధికారులు పదేపదే కోరడంతో ప్రజలు అయోమయంలో పడుతున్నారని తెలిపారు. ఆర్అండ్ఆర్ ప్యాకేజీ విషయంలో ప్రభుత్వం అన్ని రకాల సదుపాయాలు కల్పించడంతో పాటు నివాసయోగ్యమైన ప్రాంతాన్ని కేటాయించాలని కోరారు. గిరిజనులు సాగు చేసుకునేందుకు సారవంతమైన భూములను అందజేయాలని, పునరావాస ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు సమకూర్చాలని, నిర్వాసితులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఆర్ అండ్ ఆర్ స్ట్రక్చర్ వ్యాల్యూయేషన్ ప్రస్తుతం ఉన్న ధరలకు అనుగుణంగా పరిహారం చెల్లించాలన్నారు. తరలించే నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ యువకునికీ ఆర్అండ్ఆర్ పరిహారం చెల్లించే విధంగా ప్రభుత్వం విధి విధానాలు రూపొందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాథం, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కిల్లో సురేంద్ర, జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు లోతా రామారావు, మట్ల వాణిశ్రీ, పల్లపు వెంకట్, విఆర్.పురం ఎంపిపి కారం లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

చింతూరులో మాట్లాడుతున్న వి.శ్రీనివాసరావు, చిత్రంలో కె.లోకనాథం తదితరులు

'ఉక్కు' ప్రయివేటీకరణ ప్రజాస్వామ్య విరుద్ధం

విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రయివేటీకరణ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నించడం ప్రజాస్వామ్య విరుద్ధమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. కార్మికుల హక్కులను కాలరాసే విధానాన్ని ఐక్యంగా అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. 'విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు' అంటూ సిపిఎం ఆధ్వర్యాన అల్లూరి జిల్లా చింతూరు మండలంలో బుధవారం నిర్వహించిన బైకు ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఎర్రంపేట నుంచి చింతూరు వరకు ఈ బైక్ ర్యాలీ సాగింది. అనంతరం అమరవీరుల స్తూపాల వద్ద ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన సభలో శ్రీనివాసరావు మాట్లాడుతూ విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రయివేటీకరణ చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రలు పన్నుతున్నాయన్నారు. ఎనిమిది నెలలు కావొస్తున్నా కార్మికులకు పూర్తి స్థాయిలో వేతనాలు చెల్లించడంలేదని, అయినప్పటికీ కర్మాగారాన్ని లాభాల బాటలో నడిపేందుకు కార్మికుల అహర్నిశలూ పనిచేస్తున్నారని తెలిపారు. కర్మాగారం, కార్మికుల శ్రేయస్సు కోరకుండా, అభివృద్ధికి నిధులు కేటాయించకుండా కేంద్ర ప్రభుత్వం ప్రయివేటీకరణ కుట్రలు చేయడం దుర్మార్గమన్నారు. ఐక్య పోరాటాలతో ఉక్కు ప్రయివేటీకరణను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాథం, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కిల్లో సురేంద్ర, జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగులను తొలగించం : మంత్రి డోలా

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులను తొలగించబోమని, వారి సంఖ్యను తగ్గించే ఆలోచన ప్రభుత్వానికి లేదని, ఈ విషయంలో ఆందోళనలు వద్దని ఆ శాఖ మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి తెలిపారు. వెలగపూడి సచివాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సచివాలయాల హేతుబద్ధీకరణకు ఇటీవల ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. సచివాలయాల నుంచి రియల్ టైమ్‌లో ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలు అందేలా వాటిని తీర్చిదిద్దుతామన్నారు. ఇందుకు సచివాలయాలను ఎబిసి కేటగిరీలుగా విభజించామని, ఆ ప్రకారం సిబ్బందిని సర్దుబాటు చేయనున్నట్లు తెలిపారు. 2,500 మంది జనాభాకు ఆరుగురు, 2500-3000 జనాభా గల సచివాలయాల్లో 7, మూడు వేలకు పైబడిన జనాభా ఉన్న సచివాలయాల్లో 8 మంది సిబ్బంది ఉండేటా విభజించినట్లు పేర్కొన్నారు. సిబ్బందిని సర్దుబాటు చేశాక వారి బదిలీలు ఉంటాయన్నారు. అందుకే ప్రస్తుత సాధారణ బదిలీల సమయంలో సచివాలయాల సిబ్బంది బదిలీల ప్రక్రియను చేపట్టబోమని అన్నారు. త్వరలో జిల్లా, అసెంబ్లీ నియోజకవర్గం, మండల స్థాయిలో ప్లానింగ్ బోర్డులు ఏర్పాటుచేసి మూడంచెల విధానాన్ని అమల్లోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో గ్రామ, వార్డు సచివాలయాలశాఖ డైరెక్టర్ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కార్మికులతో మాట్లాడుతున్న దడాల సుబ్బారావు

'ఉపాధి' బకాయిలు తక్షణం విడుదల చేయాలి

- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు

ప్రజాశక్తి- అమలాపురం (డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా)

ఉపాధి హామీ కార్మికులకు ఇవ్వాల్సిన వేతన బకాయిలను తక్షణమే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు డిమాండ్ చేశారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం మండలం బండారులంక, ఎ.వేమవరం గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. కార్మికులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సకాలంలో వేతనాలు చెల్లించడం లేదని పలువురు కార్మికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరు వారాలుగా ఉపాధి కార్మికులు పనులు చేస్తున్నా ఒక్కరోజు వేతనం కూడా ప్రభుత్వం చెల్లించడం లేదన్నారు. దీంతో ఉపాధి కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. తక్షణమే బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేయాలని కేంద్ర ప్రభుత్వం చూడడం దుర్మార్గమన్నారు. ఈ చట్టం వల్ల ఎంతోమంది పేదలు లబ్ధిపొందుతున్నారన్నారు. పని దినాలను 200 రోజులకు పెంచాలని, రోజువారీ కూలీ రూ.600 ఇవ్వాలని కోరారు. గతంలో మాదిరిగా కార్మికులకు పే స్లిప్పులు అందించాలని, ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబానికి రూ.ఐదు లక్షల ఇన్సూరెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారెం వెంకటేశ్వరరావు, నాయకులు పి.శివ, సరళ, రాజు, పార్వతి ఉన్నారు.

వ్యవసాయ అనుబంధ రంగాల్లో 15 శాతం వృద్ధే లక్ష్యం

- మంత్రి కె అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వ్యవసాయ, అనుబంధ రంగాల్లో 15 శాతం వృద్ధి రేటు సాధించాలని అధికారులను వ్యవసాయశాఖ మంత్రి కె అచ్చెన్నాయుడు ఆదేశించారు. వెలగపూడిలోని సచివాలయంలో వ్యవసాయ, అనుబంధ శాఖల ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌ను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నానో యూరియా, డిఎపిల వాడకాన్ని ప్రోత్సహించాలని, తద్వారా 20 వేల మెట్రిక్ టన్నుల గుళికల యూరియాను ఆదా చేయాలని లక్ష్యంగా నిర్ధారించారు. వ్యవసాయశాఖలో బదిలీల ప్రక్రియ ఈ నెలాఖరు నాటికి పూర్తి చేస్తామన్నారు. బదిలీలు పూర్తి పారదర్శకంగా జరుగుతాయన్నారు. వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్ మాట్లాడుతూ.. ఇతర రాష్ట్రాలతో పోల్చుకుంటే సేవా రంగం నుంచి వృద్ధి రేటు మన రాష్ట్రానికి చాల తక్కువన్నారు. కమిషనర్ ఢిల్లీరావు మాట్లాడుతూ.. వచ్చే సీజన్ నుంచి పొగాకు బోర్డు నల్లబర్లీ పొగాకు సాగు విస్తీర్ణాన్ని తగ్గిస్తున్నందున రైతులు స్థానికంగా లాభసాటిగా ఉండే పంటలను ఎంచుకుని సాగు చేయాలని కోరారు. భూసార పరీక్షా పత్రాలను ముద్రించి రైతులకు అందజేయాలన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని 50 శాతం రాయితీపై పూర్తి పారదర్శకంగా అందజేస్తున్నామని చెప్పారు. వీడియో కాన్ఫరెన్స్‌లో వ్యవసాయ మిషన్ ఛైర్మన్ శ్రీనివాసులురెడ్డి, ఎపి సీడ్స్ ఛైర్మన్ సుబ్బారెడ్డి, రైతు సాధికార సంస్థ ఇవిసి విజయకుమార్, సహకారశాఖ కమిషనర్ బాబు ఎ, ఉద్యానశాఖ డైరెక్టర్ శ్రీనివాసులు, మార్కెటింగ్‌శాఖ కమిషనర్ విజయ సునీత, మత్స్యశాఖ డైరెక్టర్ నాయక్ పాల్గొన్నారు.

ప్రాణభయంలో బయటకు పరుగులు తీసిన ఉద్యోగులు

ఆర్థిక శాఖ ప్రధాన కార్యాలయంలో అగ్ని ప్రమాదం

- ప్రాణభయంతో ఉద్యోగుల పరుగులు

ప్రజాశక్తి - మంగళగిరి (గుంటూరు జిల్లా)

గుంటూరు జిల్లా మంగళగిరిలోని ఎపి ఆర్థిక శాఖ ప్రధాన కార్యాలయం నిధిభవన్‌లో బుధవారం అగ్ని ప్రమాదం జరిగింది. ఈ భవనంలో ఖజానా, వర్క్ అకౌంట్స్, పే అండ్ అకౌంట్స్, స్టేట్ ఆడిట్, ఎపిసిఎఫ్ఎస్-ఎస్, ఎంఎపిజిఎల్ఐ విభాగాలున్నాయి. ఐదంతస్తులున్న నిధి భవన్‌లోని రెండో అంతస్తులో సెంట్రల్ ఎసిలో షార్ట్‌సర్క్యూట్‌తో క్షణాల్లో దట్టమైన పొగ వ్యాపించింది. అప్పటికే విధులకు వచ్చిన సుమారు వందలాది మంది ఉద్యోగులు ప్రాణభయంతో కిందకు పరుగులు తీశారు. అగ్నిమాపక సిబ్బంది సకాలంలో వచ్చి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. భవనం అద్దాలు పగలగొట్టి పొగ బయటకు వెళ్లేలా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఉద్యోగులు, ఎపిసిఎఫ్ఎస్ఎస్ సివి రమణ మాట్లాడారు. ముఖ్యమైన చెల్లింపులకు సంబంధించిన దస్త్రాలన్నీ ఈ కార్యాలయంలోనే ఉన్నాయన్నారు. రెండవ ఫ్లోర్‌లో సోమవారం ఎజి వర్క్‌షాప్ నడిచిందని, దానికి సంబంధించిన ఫైల్స్ అన్నీ అక్కడే ఉన్నాయని తెలిపారు. ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని, కానీ కంప్యూటర్లు, హార్డ్ డిస్కు, సిపియులు, మానిటర్లు ఎంతమేరకు డ్యామేజ్ అయ్యింది, అన్ని ఫైళ్ల ఆన్‌లైన్‌లు ఉండడం వల్ల మాన్యువల్‌గా ఎంత నష్టం జరిగిందో తెలియాల్సి ఉందన్నారు. నిధి భవన్‌ను ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ పరిశీలించారు. అధికారులు సకాలంలో స్పందించడం వల్ల నష్టం జరగలేదన్నారు. మంగళగిరి పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫైర్ యాక్సిడెంట్లుగా కేసు నమోదు చేసినట్లుగా సిఐ డి వినోద్ కుమార్ తెలిపారు.

నిధిభవన్‌లో చెలరేగిన మంటలు

శక్తి సదన్‌లతో మహిళలకు భరోసా

- మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

దాడులకు, అన్యాయానికి గురైన మహిళలకు భరోసా, భద్రత కల్పిస్తామని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ తెలిపారు. గుంటూరు జిల్లా నంబూరులోని జెఎంజె శక్తి సదన్, గుంటూరు మహిళా ప్రగతి ప్రాంగణంలోని శక్తి సదన్, ఒన్ స్టాప్ సెంటర్‌ను ఆమె బుధవారం సందర్శించారు. శక్తి సదన్‌లో వసతి పొందుతున్న మహిళలతో మాట్లాడి వారికి అందిస్తున్న సౌకర్యాలు తెలుసుకున్నారు. మౌలిక సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో ఆమె మాట్లాడుతూ.. అన్యాయానికి గురైన మహిళలను సంక్షోభం నుంచి సంక్షేమం దిశగా నడపటానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో మిషన్ శక్తిలో భాగంగా శక్తి సదన్‌లు నడుస్తున్నాయన్నారు. శక్తి సదన్‌లో బాధిత మహిళలకు వసతి, ఆహారం, ఆరోగ్యంతోపాటు, అవసరమైన వారికి లీగల్ సహాయం అందిస్తారని తెలిపారు. అదే విధంగా భవిష్యత్తులో వారికి స్వయం ఉపాధికి అవసరమైన విద్యా, ఇతర నైపుణ్యాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో అపదలో ఉన్న మహిళలకు, అన్యాయానికి గురైన మహిళలను ఆదుకుని న్యాయం జరిగేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమిషన్ సెక్రటరీ బి.వసంతబాలా, జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ విజయలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

డిఎస్సీ ప్రత్యేకం-ఎస్ఎ/ఎస్‌జిటి

ఎ.ఉమామహేశ్వరరావు
ఎమ్మెస్సీ, బిఇడి, జీవశాస్త్రం సబ్జెక్టు నిపుణులు, తెనాలి.
సెల్ : 9985288150

జీవశాస్త్ర బోధనా లక్ష్యాలు

విజ్ఞానశాస్త్ర బోధనా లక్ష్యాలు - స్పష్టీకరణలు : విద్యాప్రమాణాలు 2

I.విషయావగాహన

- ఇది విద్యార్థికి ఒక భావన గురించి సమగ్రమైన అవగాహనను సూచిస్తుంది.
- దీనిలో వివరించడం, వర్ణించడం, వ్యాఖ్యానించడం, పోలికలు చెప్పడం, భేదాలు చెప్పడం, వర్గీకరించడం, ఉదాహరణలివ్వడం, విశ్లేషించడం, కారణాలు చెప్పడం, మానసిక చిత్రాలు ఏర్పరచుకోవడం అనే విషయ సూచికలు ఉంటాయి.

1. వివరించడం : తాను పరిశీలించిన లేదా చదివిన భావనలనుగానీ, చూసిన సంఘటననుగానీ, చేసిన కృత్యం గురించి సరైన శాస్త్ర సాంకేతిక పదాలను ఉపయోగిస్తూ వివరించడం.

- ఇతరులు ఇచ్చిన లేదా సేకరించిన వివరాలను హేతుబద్ధంగా ఆలోచించడం ద్వారా అర్థం చేసుకోవడం, తన సొంత భావనలను జోడించి వివరించడం.

ఉదా : జీర్ణక్రియ జరిగే విధానాన్ని వివరించడం.

2 వర్ణించడం : నిర్మాణాలను వర్ణిస్తాడు.

ఉదా : విద్యార్థి మైటోకాండ్రియా నిర్మాణాన్ని వర్ణిస్తాడు.

3.వ్యాఖ్యానించడం : గ్రాఫ్‌లను వ్యాఖ్యానిస్తాడు.

ఉదా : శ్వాసక్రియారేటుకు, ఉష్ణోగ్రత రేటుకు మధ్య సంబంధం గల గ్రాఫ్‌ను వ్యాఖ్యానిస్తారు.

4. పోలికలు చెప్పడం: రెండు అంశాల్లోని ఒకే విధమైన అంశాలు చెప్పడం.

ఉదా : సమవిభజనకు, క్షయకరణ విభజన రెండింటికీ మధ్య పోలికలు చెప్పడం.

5. భేదాలు చెప్పడం : రెండు అంశాల్లోని వేర్వేరుగా ఉన్న అంశాలు చెప్పడం.

ఉదా : వృక్షకణానికి, జంతుకణానికి తేడాలు చెప్పడం.

6.వర్గీకరించడం : ఒక సమూహంలోని వస్తువుల మధ్య తేడాలను గుర్తించగలగడం.

- ఒక సమూహంలోని వస్తువుల మధ్య పోలికలను గుర్తించగలగడం.
- ప్రత్యేక లక్షణం ఆధారంగా వస్తువులను సమూహాలుగా చేయగలగడం.
- వర్గీకరణకు అనుసరించిన విధానానికి ఆధారాలను చెప్పడం.

ఉదా : జీవులు తినే ఆహారాన్ని బట్టి శాఖాహారులు, మాంసాహారులు, ఉభయాహారులుగా వర్గీకరిస్తాడు.

7.విశ్లేషించడం: తన సొంత భాషలో ఒక సంఘటనను గానీ, సందర్భాన్ని గానీ విశద పర్చడం.

- భావనలను గురించి సహేతుకమైన కారణాలను ప్రాగుప్తీకరించగలగడం.
- సూత్రాలు, సమీకరణాలు, ప్రయోగ ఫలితాలు మొదలైన వాటిని విశ్లేషించడం, అంతఃసూత్రాలను, సంబంధాలను గుర్తించడం, కొత్తసంబంధాలను ఏర్పరచగలగడం.

8.ఉదాహరణలివ్వడం : ఉపాధ్యాయుడు చెప్పిన అంశాలను అదే పద్ధతిలో చెప్పటం కాకుండా పిల్లవాడు సొంతంగా తన పరిజ్ఞానాన్ని వినియోగించి అలాంటి మరికొన్ని అంశాలు చెప్పగలిగితే దానిని 'ఉదాహరణలు ఇవ్వడం'గా పేర్కొనొచ్చు.

- సామాన్య, విభిన్న లక్షణాల ఆధారంగా ఉదాహరణలివ్వడం.

ఉదా : సహజ దారాలకు ఉదాహరణలు ఇవ్వడం.

9.కారణాలు చెప్పడం : ప్రయోగ ఫలితాలు, వివిధ భావనలు, దృగ్విషయాలు మొదలైన వాటిని కారణాలతో



వివరించడం.

- ప్రతిచర్యకు, చర్యకు గల కారణాలను ఆధారం చేసుకుని సంబంధాలను గుర్తించడం.
- కారణాల ఆధారంగా పరిశీలనాంశాలను వివరించడం.

ఉదా : ఎడారిలో ఆకులు ముళ్ళుగా మారిపోవడానికి గల కారణాలను చెబుతాడు.

10.మానసిక చిత్రాలు ఏర్పర్చుకోవడం : ప్రత్యక్షానుభవాల ద్వారా అర్థం చేసుకోవడానికి వీలులేని అమూర్తభావనలు గణిత రూపాల్లో, తార్కిక ఆలోచనలతో అర్థం చేసుకోవడం, వాటి గురించి మానసికంగా భావనను ఏర్పర్చుకోవడం. ఏర్పర్చుకున్న మానసిక చిత్రాలను అవసరమైన సందర్భాల్లో తిరిగి ఉపయోగించడం.

II. ప్రశ్నలు అడగడం, పరికల్పనలు చేయడం

ఎ.పిల్లల్లో ప్రశ్నించే తత్వం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి విషయాంశాలను కుతూహలంతో పరిశీలించి ప్రశ్నించే సామర్థ్యం కలిగివుండడం, వివిధ భావనలపై ఆలోచనాత్మక ప్రశ్నలు అడగడం.

- ఎంచుకున్న అంశాన్ని లోతుగా విశ్లేషించడానికి ఆలోచనాత్మక ప్రశ్నలు వేయగలగడం.
- సమాచారాన్ని సేకరించే సందర్భంలో, పరిశీలించే సందర్భంలో, ఇంటర్వ్యూ చేయడానికి అవసరమైన ప్రశ్నలను రూపొందించడం.
- ప్రశ్నించడం పిల్లలకుండే సహజ లక్షణం. ఇది అన్వేషణకు పరిశోధనకు మూలం కాబట్టి పిల్లల్లో ప్రశ్నించే సామర్థ్యాన్ని కొనసాగిస్తూ పరికల్పనలు చేసే సామర్థ్యాన్ని పెంపొందించాలి.
- సమస్యా పరిష్కారానికి దోహదపడే ముందస్తు ఆలోచనలు చేయడం ద్వారా ఫలితాలను ఊహించడం.
- 'ప్రయోగాలు, పరిశీలనలు చేసేటప్పుడు ఫలితాలను గూర్చి ముందుగా ఊహించడం, పరికల్పనలు చేయడం' సి- ప్రాగుక్తీకరించడం

III -ప్రయోగాలు, క్షేత్రపరిశోధనలు :

దీనిలో పరికరాలను ఎంపిక చేయడం, అమర్చడం, పరిశీలించడం, నమోదుచేయడం, విశ్లేషణ చేయడం, నిర్ధారించడం, సాధారణీకరించడం మొదలైన నైపుణ్యాలు ఉంటాయి.

పరిశీలించడం:

- జ్ఞానేంద్రియాల అనుభవం ద్వారా సమాచారాన్ని సేకరించగలడం,
- ఒక వస్తువునుగాని, సంఘటననుగాని, దృగ్విషయాన్నిగానీ
- జరిగిన సంఘటనలు ఒక వరుస క్రమంలో గుర్తించడం.

నమోదుచేయడం :

- సేకరించిన విషయాన్ని పట్టికలోగాని నోటుపుస్తకంలోగాని నమోదుచేయడం.

నిర్ధారించడం :

- పరికల్పనలు సరిగా ఊహించడం జరిగితే వాటిని ప్రయోగపూర్వకంగా పరిశీలించి, విశ్లేషించి ఒక ఫలితాన్ని చెప్పడం, నిర్ధారించడం అవుతుంది.
- విద్యార్థి ప్రయోగాలు నిర్వహించడం, తగు జాగ్రత్తలు పాటించడం, చేసిన ప్రయోగాన్ని నివేదిక తయారు చేయడం.
- విద్యార్థి క్షేత్ర పర్యటనల్లో పాల్గొనడం, క్షేత్ర పర్యటనలో పరిశీలించిన అంశాలను ఫీల్డ్ డైరీలో రాయడం.

IV. సమాచార నైపుణ్యాలు - ప్రాజెక్టులు :

- నేర్చుకునే క్రమంలో విద్యార్థులు అనేక పద్ధతుల్లో పరామర్శ గ్రంథాల ద్వారా, ఇంటర్నెట్ ద్వారా, లైబ్రరీ ద్వారా సేకరించాల్సిన అవసరం ఏర్పడుతుంది. అలా సేకరించిన సమాచారం వర్గీకరించి, పట్టికలు రూపొందించడం, రూపొందించిన పట్టికల గురించి విశ్లేషించి సొంతంగా నివేదికలుగా రాయగలగాలి.
- సమాచార సేకరణ, నైపుణ్యంతో పిల్లలు అనేక రకాల జీవన పరిస్థితులను, సంస్కృతులను, ఇతరుల అభిప్రాయాలను గౌరవించడం.

ప్రాజెక్టు పనులు (ఇచ్చిన ప్రాజెక్టును పూర్తి చేయడం) :

- ప్రాజెక్టు అనగా విద్యార్థులు ఒక సమస్యను ఎన్నుకొని సమస్య పరిష్కారానికి వివిధ సోపానాలు అనుసరించి నిర్ధారించే ప్రక్రియ.
- ఇది పిల్లల్లో అంతర్గతశక్తులు, సృజనాత్మక శక్తుల వినియోగానికి ఉపయోగపడుతుంది.
- ఓపిక, సహనంతో ఫలితాలు వచ్చేదాకా ఎదురుచూడడం.
- జట్టులో నాయకునిగా, అనుయాయుడుగా కూడా ప్రవర్తించడం.
- నివేదికలు రాయడం, వాటిని ప్రదర్శించడం.
- విశ్లేషణాత్మకంగా, ఉదాహరణలతో ఆధారాలతో వివరించడం.
- ఇది జట్టుపని, సహకారభావం, సహనభావం పెంపొందించడం.

V. చిత్రాలు, గ్రాఫ్‌లు గీయడం-సమూనాలు చేయడం ద్వారా భావప్రసారం :

- ఇందులో బొమ్మలు గీచి వివరించడం చిత్రాల ద్వారా అభివ్యక్తీకరణ, చిత్రంలో భాగాలను గుర్తించడం వంటి అంశాలుంటాయి.
- పరికరాల అమరికను, పరిశీలనలను (సూక్ష్మదర్శినిలో) బొమ్మలు గీయడం.
- బ్లాక్ డయాగ్రమ్స్, ఫ్లోచార్ట్స్, వర్గీకరణ పట్టికలు రూపొందించడం.
- తన అభిప్రాయాలను, ఆలోచనను సృజనాత్మక చిత్రాల ద్వారా, నమూనాలు ప్రత్యామ్నాయ పరికరాలు తయారుచేయడం ద్వారా వ్యక్తీకరించడం.
- తాను సేకరించిన సమాచారాన్ని, ఫలితాలను వివిధ రేఖాచిత్రాల రూపంలో (బార్ గ్రాఫ్‌లు, పై గ్రాఫ్‌లు) వ్యక్తీకరించడం.

నోట్ : విద్యార్థి తను పొందిన అవగాహనను

1.చిత్రాల ద్వారా
2.గ్రాఫ్ ద్వారా
3.ఫ్లోచార్ట్ ద్వారా

4.బ్లాక్ డయాగ్రమ్స్ ద్వారా
5.కార్టూన్స్ ద్వారా -తెలియజేస్తాడు.

VI. సౌందర్యాత్మక స్పృహ, ప్రశంస :

- రాజ్యాంగ విలువలు పాటించటం
- పిల్లల్లో పోటీతత్వం పెంచడం, ఓటమి- గెలుపు సమానంగా స్వీకరించే తత్వం పెంపొందించడం.
- పిల్లల్లో వాస్తవాన్ని అంగీకరించడం, ప్రశంసించడం వంటి లక్షణాలు పెంపొందించడం.
- ప్రకృతిలో వివిధ అంశాలను పరిశీలించి వాటిలో దాగున్న సంబంధాలను గుర్తించడం ద్వారా వాటి ప్రాధాన్యతను గుర్తించడం
- జీవ, భౌతిక రసాయనిక అంశాల్లోని ప్రత్యేకతలను చూసి ఆనందించడం
- ప్రకృతిలోని సౌందర్యాన్ని, సమన్వయాన్ని అభినందిచడం (ప్రకృతి గొప్పతనాన్ని అభినందించడం)
- శాస్త్రవేత్తల కృషిని ప్రశంసించడం.
- మానవ శ్రమను అభినందించడం
- నినాదాలు, కరపత్రాలు, కవితల మొదలైన రచనలు చేయడం.
- నాటకాలు రాయడం

VII.జీవ వైవిధ్యం పట్ల సున్నితత్వం/నిత్య జీవితంలో అన్వయం:

- పిల్లలు పరిసరాల్లోని జీవవైవిధ్యం ప్రాధాన్యతను గుర్తించడం..
- జీవవైవిధ్య పరిరక్షణకు కృషిచేయడం.
- పర్యావరణాన్ని పరిరక్షిస్తాడు
- ప్రతి జీవికి జీవించే హక్కు ఉందని గుర్తించడం.
- మానవుల ప్రవర్తనల వల్ల ప్రకృతికి జరిగే హాని గురించి తెలుసుకోవడం.
- ప్రకృతి, పర్యావరణం పట్ల అవగాహన కలిగి బాధ్యతగా వ్యవహరించడం. '
- ప్రకృతిలోని జీవరాశుల్లో అంతరించేపోయే జాతులపై ప్రత్యేక శ్రద్ధవహించడం.
- పిల్లలు తాము పొందిన జ్ఞానాన్ని నిత్యజీవిత సన్నివేశాలలో అన్వయించడం.
- ప్రకృతి మానవునికి మాత్రమే సొంతంకాదనీ దానిలో మానవుడు ఒక భాగం మాత్రమేనని గ్రహించి వ్యవహరించడం.

రేపు : విద్యా మనోవిజ్ఞానశాస్త్రం - ప్రేరణ

సంపాదకీయం

నవ కేరళ

ఆధునిక కేరళ చరిత్రలో, వామపక్ష ప్రజాతంత్ర ఉద్యమ చరిత్రలో 2021 మే 20కి ఒక ప్రత్యేకత ఉంది. నవ కేరళ నిర్మాణ దిశలో ఒక ప్రకాశవంతమైన అధ్యాయానికి నాంది పలికిన రోజది! వరుసగా రెండవసారి ఎన్నికల్లో గెలిచి, ప్రజల ఆదేశానుసారం పినరయి విజయన్ నేతృత్వంలోని వామపక్ష ప్రజాతంత్ర (లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్) ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసి, అధికారం చేపట్టిన రోజది! ప్రతి ఐదేళ్లకు ఒక సారి ప్రభుత్వాన్ని మార్చే సాంప్రదాయం కొనసాగుతున్న కేరళలో వరుసగా రెండవసారి గెలవడమే ఒక చరిత్రయైతే, మొదటి సారి కన్నా అధిక మెజార్టీని సాధించి, విస్తృత ప్రజానీకపు మద్దతు పొందడం మరో చరిత్ర! ఈ ఏడాది మే 20వ తేదీతో కేరళలోని లెఫ్ట్ డెమోక్రటిక్ ప్రభుత్వం వరుసగా పదవ ఏడాదిలోకి అడుగుపెట్టింది. ఈ సందర్భంగా కేరళ సర్వతోముఖాభివృద్ధికి అక్కడి వామపక్ష శ్రేణులు ప్రతిన తీసుకుంటున్నాయి. మరోవైపు ఇప్పటికే సాధించిన ప్రగతిని పదిలం చేసుకుంటూ నవ కేరళను కొత్త శిఖరాలకు నడిపించాలన్న లక్ష్యంతో సాధారణ ప్రజానీకం కూడా ప్రభుత్వంతో చేతులు కలిపి నిరంతరం కృషి చేస్తున్న ఉత్తేజకర దృశ్యాలు మళయాల సీమ అంతా కనిపిస్తున్నాయి. అసాధారణమైన, ఉత్సాహకరమైన ఈ ఐక్యత ఇస్తున్న బలంతో భవిష్యత్తులోనూ మరిన్ని స్ఫూర్తిదాయక విజయాలు సాధించడానికి వామపక్ష, ప్రజాతంత్ర శక్తులు సిద్ధమవుతున్నాయి.

సాంప్రదాయంగా బలంగా ఉన్న రంగాల్లో గొప్ప విజయాలు సాధించడం, బలహీనతలు ఉన్న చోట్ల వాటిని అధిగమించడం, వినూత్న రంగాల్లో కొత్త ప్రాజెక్టులను రూపొందించి, అమలు చేయడం అనే మూడంచెల వ్యూహాన్ని కేరళ ప్రభుత్వం అమలు చేసింది. తద్వారా రాష్ట్రంలో విజ్ఞాన ఆధారిత అభివృద్ధికి బాటలు వేసింది. దేశంలోనే మొట్టమొదటి సెమి ఆటోమేటెడ్ పోర్టు అయిన విజింజం తొమ్మిదేళ్ల వామపక్ష ప్రజాతంత్ర ప్రభుత్వం సాధించిన వ్యూహాత్మక విజయాలకు ఒక ఉదాహరణ. యుడిఎఫ్ హయాంలో చేసుకున్న ప్రజా వ్యతిరేక ఒప్పందాన్ని రద్దు చేసి, కేరళ ప్రజల ప్రయోజనాలే లక్ష్యంగా నూతన నిబంధనలను అమలుకు తీసుకురావడంలో ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం విజయం సాధించింది. కేరళ రాష్ట్ర ఆర్థిక, సామాజికాభివృద్ధికి ఈ ఓడరేవు ఎంతగానో దోహదం చేస్తుందన్న అభిప్రాయాన్ని ప్రస్తుతం పరిశీలకులు వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల సంవత్సరాల్లో కేరళ వ్యాప్తంగా ఏర్పాటైన చిన్న పరిశ్రమలు, వ్యాపారాలు ఆ రాష్ట్రం పెట్టుబడులకు అనుకూలమైంది కాదన్న భావనను పటాపంచలు చేస్తోంది. వ్యాపార అనుకూల చర్యలు తీసుకుంటూనే కార్మికుల హక్కులను పూర్తిస్థాయిలో పరిరక్షించడం కేరళ ప్రత్యేకత. ఈ కారణంగానే ఐటి రంగంలోనూ పెట్టుబడులు పెట్టడానికి పెద్ద కంపెనీలు ముందుకొస్తున్నాయి. టూరిజంను కేవలం కాసుల పంటగా చూడకుండా ఒక బాధ్యతగా నిర్వహిస్తుండటంతో అంతర్జాతీయ, జాతీయ టూరిస్టులకు కేరళ ప్రధాన గమ్యస్థానంగా మారింది.

నీతి ఆయోగ్ తాజా నివేదిక ప్రకారం కేరళ సుస్థిరాభివృద్ధి, సామాజిక సంక్షేమ రంగాల్లో మొదటి స్థానంలో ఉంది. తీవ్ర పేదరికం లేని రాష్ట్రంగా త్వరలో ఆవిర్భవించనుంది. ఆర్థిక రంగంలో కేంద్ర ప్రభుత్వం సృష్టిస్తున్న అడ్డంకులను అధిగమించి 62 లక్షల మందికి సామాజిక, సంక్షేమ పింఛన్లను కేరళ ప్రభుత్వం అందిస్తోంది. అభివృద్ధే లక్ష్యంగా స్థానిక సంస్థలు నిశ్శబ్ద విప్లవానికి సారథ్యం వహిస్తున్నాయి. ఇప్పటికే లక్షలాది మంది మహిళలకు జీవనోపాధి కల్పించిన కుడుంబశ్రీ (డ్వాక్రా గ్రూపుల తరహా) కొత్త కార్యకలాపాల దిశగా కదులుతోంది. రైతులకోసం ఎన్నో పథకాలను, ప్రోత్సాహకాలను అందచేస్తోంది. మత్స్యకారులతో పాటు ఇతర సాంప్రదాయ రంగాల్లో పనిచేసే వారు, ప్రభుత్వ ఉద్యోగులు, అంగన్‌వాడీ, ఆశా వర్కర్ల సంక్షేమానికి కేరళ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోంది. మహిళలు, పిల్లల హక్కుల పరిరక్షణకు పెద్దపీట వేస్తోంది. విద్య, ఆరోగ్య రంగాల్లో కేరళ సాధించిన, సాధిస్తున్న ప్రగతిని ప్రత్యేకంగా వివరించనవసరం లేదు. వార్షిక పరీక్షలు ముగియక ముందే నూతన విద్యా సంవత్సరపు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేయడం కేరళ ప్రత్యేకత. ఇలా చెప్పుకుంటూ పోతే కేరళ ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం సాధించిన విజయాలు ఎన్నో! కేంద్ర ప్రభుత్వపు రాజకీయ ప్రతీకారాలను, ప్రతిపక్షాల బాధ్యతా రహిత వైఖరిని, మతోన్మాదుల సవాళ్లను అధిగమిస్తూ కేరళ...నవ కేరళగా భవిష్యత్తులోనూ నూతన చరిత్రను సృష్టిస్తుందని ఆశిద్దాం!

మహనీయుల మాట



కమ్యూనిస్టులమైన మనం ప్రపంచంలో భాగస్వాములం కావాలి. తుఫాన్లను ఎదుర్కోవాలి. తట్టుకోగలగాలి. ప్రజా పోరాటంలో, ఆ పోరాటాల పెను తుఫానులో భాగస్వాములం కావాలి.

- మావో సేటుంగ్,
చైనా విప్లవ నేత

రైతు గోడు పట్టని రజతోత్సవ వేడుకలు

ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం (గుంటూరు), ఏప్రిల్ 29-30 తేదీల్లో రజతోత్సవ (60 సంవత్సరాలు పూర్తయిన సందర్భం) సభలు జరుపుకొన్నది. ఈ సభల్లో అనేకమంది ప్రముఖులు రాజకీయ నాయకులు, శాస్త్రవేత్తలు, అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు. మొదటిగా గత 60 ఏళ్లల్లో (1964-2024) వ్యవసాయ విశ్వవిద్యాలయం సాధించిన అంశాల్ని క్లుప్తంగా వివరించబడ్డాయి.

యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొ.శారదా జయలక్ష్మి దేవి, వారి సహాయకులు తమ సంస్థ లక్ష్యాన్ని, ప్రగతిని తెలిపే ఉపన్యాసాలు చేశారు. తమ ద్వారా తయారైన, తయారౌతున్న విద్యార్థుల, అధ్యాపకుల స్థాయి బహిర్గతమయ్యే కళారూపాన్ని ప్రదర్శించారు. తమ ద్వారా రూపొందిన పంట రకాలు, పశుపక్ష్య జాతులు, సాంకేతిక వనరులు ఏవిధంగా రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడుతున్నాయో తెలియజేశారు. మొదటి సమావేశ సభలో భారత వ్యవసాయ రంగ పోకడల పరంగా జరిగిన పరిణామాలు, సమస్యల పరిష్కార పథకాలపై, కేంద్ర వ్యవసాయ శాఖ ఉద్యోగి ప్రొ. విజయ్ పాల్ శర్మ ఉపన్యసించారు. తమ ప్రభుత్వం గత పదేళ్లల్లో సాధించిన వ్యవసాయ అభివృద్ధి గురించి గణాంకాల ద్వారా వివరించారు. రైతు వ్యవసాయ అభివృద్ధి కేంద్రంగా తాము తెచ్చిన సంస్కరణల ఫలితాల్ని సగర్వంగా తెలిపారు. తరువాత ఆంధ్రప్రదేశ్ "ప్రకృతి వ్యవసాయ పథకాన్ని" ఏ విధంగా విస్తరింపజేస్తున్నారో విశ్రాంత ఐ.ఎ.ఎస్. అధికారి, ప్రభుత్వ సలహాదారు, రైతు సాధికారతా సంస్థ ఉపాధ్యక్షులు టి.విజయ కుమార్ విపులంగా గణాంకాలు, ఛాయాచిత్రాల ద్వారా వివరించారు. వీరి ప్రకారం, ప్రపంచంలో కేవలం 2 శాతం మాత్రమే ప్రకృతి వ్యవసాయం నడుస్తుంటే మన రాష్ట్రంలో 20 శాతం సాగుభూమి ప్రకృతి వ్యవసాయ ఒరవడిలో ఉంది. తాము గత 10-15 ఏళ్లుగా ఈ పథకాన్ని అమలుచేసి, వివిధ నూతన అంశాల్ని ఆవిష్కరించగలిగామన్నారు.



ప్రొ॥ ఎన్. వేణుగోపాలరావు

భూమి అడుగు పొరల్లో మనుగడ సాగించే వివిధ సూక్ష్మజీవులు బూజు, బ్యాక్టీరియా, వైరస్ మొదలగునవి-మొక్కల జీవన చక్రంలో అమూల్యమైన పాత్ర పోషిస్తున్నాయని గుర్తించటం తన ప్రతిభ అని శెలవిచ్చారు. అలాగే ప్రకృతి వ్యవసాయం ద్వారా పెంచిన మొక్కలు గాలిలోని తేమను గ్రహించే శక్తిని పొందటం ద్వారా, సాగునీటి వనరును తక్కువ తీసుకుంటాయని తాను గుర్తించినట్లు వివరించారు. అడవిలో చెట్ల మాదిరి, పంట మొక్కలు కూడా ఏ రకమైన కృత్రిమ పోషణ, రక్షణలు లేకుండా పెరగ్గలవని నిరూపణ చేయగలిగినట్లు చెప్పారు. కేవలం ఆకు, బీజ కషాయాలు, పశు మల మూత్ర-ద్రావకాలు వాడి రసాయన పెట్టుబడి రహిత పంటల సాగు సాధ్యమని వివరించారు. దేశీయ ఆవు, స్థానిక పంట వంగడాల పాత్రను పరోక్షంగా తెలియజేశారు. ఈ తరహా పంటల సాగు వల్ల, వాతావరణ ఒత్తిళ్ల ద్వారా జరిగే నష్టాన్ని ఆపవచ్చని తాము నిరూపించామని ఛాయా చిత్రాల ద్వారా నొక్కిచెప్పారు. ఇప్పటి వరకు ప్రకృతి వ్యవసాయ పథకంలో విశ్వవిద్యాలయ పాత్ర లేదని పరోక్షంగా చెప్పి ఇప్పుడు ఆచార్య ఎన్.జి.రంగా విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలతో సమన్వయ పథకాల్ని చేయబోతున్నట్లు వివరించారు. ఈ ప్రత్యామ్నాయ వ్యవసాయ విధానాన్ని అనేక మంది ఇతర రాష్ట్రాల, దేశాల ప్రతినిధులు సందర్శించారట. ఈ క్రమంలో ఇద్దరు రైతులు మాట్లాడుతూ...వందల ఎకరాలలో ప్రకృతి వ్యవసాయం చేసి వరి వంటి ముఖ్య ఆహార పంటను సాగు చేసి ఆర్థికంగా లాభపడ్డామని చెప్పుకొచ్చారు.

రాష్ట్రంలో అనూహ్యంగా జరుగుతున్న రైతుల ఆత్మహత్యలకు, కూలీల వలసలకు తాము బాధ్యులం ఏమాత్రం కామని చెప్పుకుంటూ బతికే యూనివర్సిటీ నిర్వాహకుల్ని ఏమనుకోవాలి? యూనివర్సిటీని ఏ మాత్రం లెక్క చేయకుండా దాతృత్వ పెట్టుబడిదారుల సహకారంతో రైతు సాధికార ప్రహసనం నడుపుతున్నా పట్టించుకోని యాజమాన్యాలను ఏమనాలి? ఇజ్రాయిల్ మోడల్ వ్యవసాయమని (కుప్పం), కార్పొరేట్ల సహకార పంటల సాగని (జనగాం) నడిపిన ప్రహసనాలకు బాధ్యులెవరు? బుష్ వంటి అమెరికన్ పెద్దలు సందర్శించి బహుళజాతి కంపెనీల పరిష్వంగంలోకి యూనివర్సిటీని నెట్టిన విషయాన్ని ప్రముఖంగా చెప్పకొనే మేధావులున్న యూనివర్సిటీనా ఇది? మనం రూపొందించిన పంట రకాల వల్లే, మనం తయారు చేసిన సాంకేతికాల వల్లే రాష్ట్రం సుభిక్షంగా ఉందనే భ్రమల్లోకి మరో తరాన్ని కూడా నెట్టేందుకు ఈ ఉత్సవాలు తోడ్పడతాయని అర్థమౌతూనే ఉంది.

తమ పొలంలో పశువుల మలమూత్రాల వినియోగం ద్వారా అధిక దిగుబళ్లేకాక, పర్యావరణానికి, ప్రజారోగ్యానికి ప్రయోజనకరమైన పంటలు పండించామని వివరించారు. దీనికి స్పందించి తమ అనుభవాల్ని (కౌలు రైతు బాధల్ని) చెప్పే రైతుల్ని, సమయాభావం వల్ల విరమింపజేశారు.

తరువాత సెషన్లో మాట్లాడిన డా. డబ్ల్యు.ఆర్.రెడ్డి (నేషనల్ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్‌మెంట్-ఎన్.ఐ.ఆర్.డి నిర్దేశకుడు), డా.పోతుల శ్రీనివాస్ (కేంద్ర జల సాంకేతికాల అభివృద్ధి సంస్థ నిర్దేశకుడు), డా. అనితా రాయ్ (ఐ.సి.ఎ.ఆర్ సహ నిర్దేశకుడు) తాము గత రెండు మూడు దశాబ్దాలుగా సాధించిన ప్రగతిని గణాంకాల ద్వారా వివరించారు. ఉత్సవ నిర్వాహకులు వీరందర్నీ ఘనంగా సన్మానించారు. వీరికంటే ముందు ఆవేశంగా ఉపన్యసించిన, మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి (ఉపాధ్యక్షుడు, రాష్ట్ర వ్యవసాయ మిషన్) మరోసారి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టదలచిన ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతుల్ని రక్షించబోతున్నట్లు నొక్కిచెప్పాడు. తరువాత ఒకరిద్దరు రాజకీయ నాయకులు కూడా ప్రభుత్వం రైతు ఉద్ధరణకై నడుం బిగించిందని పదేపదే చెప్పే సాహసం చేశారు.

మధ్యాహ్నం (29.04.25) రాష్ట్ర వ్యవసాయ శాఖామాత్యులు కింజరపు అచ్చెన్నాయుడు, వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి బి.రాజశేఖర్ మరోసారి తాము రైతు రక్షణ కొరకే నిరంతరం కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. అయితే రాజశేఖర్ రాష్ట్రంలో రూపొందిన కౌలు, పాడిరైతుల పరిస్థితిని, మార్కెట్ ద్వారా నష్టపోతున్న మిర్చి, పత్తి, పొగాకు రైతుల స్థితిగతుల్ని తడిమారు. అలానే వ్యవసాయ రసాయనాల వాడకంలో దేశంలోనే ముందున్న మన రాష్ట్ర పరిస్థితిని 20 శాతం ప్రకృతి వ్యవసాయం చేస్తూ కూడా చెప్పాల్సి వచ్చింది. ప్రకృతి వైపరీత్యాలు, కౌలు రైతుల సమస్యల్ని వ్యవసాయ సంక్షోభ మూల కారణాలని పేర్కొన్నారు. వ్యవసాయ మంత్రి మాత్రం తాము మిర్చి, పత్తి, పొగాకు రైతుల్ని కాపాడుకొనే లక్ష్యంతో వ్యాపారుల్ని అదుపుచేయబోతున్నట్లు చెప్పుకొచ్చారు.

మరురోజు (30.04.25) జరిగిన ఉత్సవాలు విద్యార్థుల సినిమా రికార్డు డాన్సులతో మొదలై, అధ్యాపకుల జానపద సినీ-గీతాల వరసలోకెళ్లాయి. ముఖ్య వ్యక్తులైన లావు శ్రీకృష్ణ దేవరాయలు (పల్నాడు లోక్‌సభ సభ్యుడు), జూలకంటి బ్రహ్మానందరెడ్డి (మాచర్ల ఎం.ఎల్.ఎ) మరోసారి తమ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరంతరం రైతు గురించే ఆలోచిస్తున్నాయన్నారు. బ్రహ్మానందరెడ్డి, అనంతపురం రైతుల మాదిరి, పల్నాడు రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుకు మళ్లేందుకు వ్యవసాయ యూనివర్సిటీ, శాఖలు తోడ్పడాలన్నారు. నీటి ఎద్దడిని తట్టుకొని మంచి ఆదాయాన్ని రైతుకి ఇవ్వగల ఖర్జూర, నేరేడు, చింత వంటి ఉద్యాన పంటల్ని పోత్సహించే దిశలో వ్యవసాయ శాఖ పని చెయ్యాలన్నారు. వీరికి సమాధానంగా డా. ఎ.సత్యనారాయణ (యూనివర్సిటీ విస్తరణ శాఖ మాజీ నిర్దేశకుడు ప్రస్తుత విత్తన కంపెనీల సలహాదారు) తాము 2005లోనే సూక్ష్మ క్షేత్ర ప్రాతిపదికన పంట వైవిధ్యతను వివరించామని, అది కేంద్ర ప్రభుత్వ సంస్థల దృష్టికి కూడా వెళ్లిందని, కాని రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ఈ క్రమంలో ఉపన్యసించిన, వ్యవసాయ యూనివర్సిటీ మాజీ బోర్డు సభ్యుడు, రాజ్యసభ మాజీ సభ్యుడు డా.యలమంచిలి శివాజి తన ద్వారా ఏ విధంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఆచార్య ఎన్.జి.రంగా విశ్వవిద్యాలయంగా మారిందో యూనివర్సిటీ శాస్త్రవేత్తల బదిలీ ప్రాతిపదిక సవరించబడ్డదో, రాష్ట్ర పంట మార్పిడి (పొగాకు నుండి శనగకు) జరిగిందో, పత్తి తెల్లదోమను అదుపు చేసేందుకు శంకం లేకుండా లానేట్ వంటి ఘాటు పురుగు మందు (చాలా దేశాల్లో నిషేధించినది) ప్రవేశ పెట్టబడిందో చెప్పుకొచ్చారు. ఆ క్రమంలోనే మన విశ్వవిద్యాలయం దేశంలోని ఏ సంస్థకూ తీసిపోదని, మన ఉపకులపతులు ప్రొ.స్వామినాథన్ కంటే మించిన వారనీ రెచ్చిపోయి మాట్లాడారు. వీరి తరువాత మాట్లాడిన ప్రత్యేక ఉపనాస్యకుడైన డా.చింతా గోవిందరాజులు (బాపట్ల కాలేజి పూర్వ విద్యార్థి, నాబార్డు మాజీ ఛైర్మన్) తన ఆర్థిక రంగ అనుభవాల్ని వివరంగా విద్యార్థుల్ని ఉత్తేజపరిచే విధంగా మాట్లాడాడు. ప్రపంచం, అత్యంత వేగంగా మారుతూ వ్యవసాయ రంగ రూపు మార్చుతున్నదని చెప్పుకొచ్చారు. వ్యవసాయం నేడు స్మార్ట్ యాప్‌ల తోనూ, డ్రోన్లతోనూ, రోబోట్ల తోనూ, కృత్రిమ మేధస్సు ఆధారిత సాంకేతికాలతోనూ పురోగమిస్తున్నదని, కాని మన రైతుల వెనకబాటు మనకు సవాలుగా ఉందన్నారు. అలాగే విలువ ఆధారిత ఉత్పత్తుల గొలుసు మనల్ని మారమని చెప్తున్నది. నాబార్డు ద్వారా తాను వ్యవసాయ విశ్వ విద్యాలయానికి ఆర్థిక సహాయం చెయ్యగలిగినందుకు గర్వపడుతున్నానన్నారు. ఇంకా సాయం చేసే ఆలోచనలో ఉన్నానన్నారు.

ఈ క్రమంలో వ్యవసాయ యూనివర్సిటీ మాజీ ఉపకులపతులు, యూనివర్సిటీ స్థాయి అధికారులు తమ అనుభవాల్ని, అనుభూతుల్ని పంచుకొన్నారు. తరువాత జరిగిన వ్యవసాయ పరిశ్రమాధిపతుల, మేధోపర నిర్దేశకుల సమన్వయ చర్చలు (నూతన తరానికి యూనివర్సిటీ ఏవిధంగా ఉపయోగపడగలదో) జరిగాయి. కొందరు పరిశ్రమాధిపతులు (పూర్వ యూనివర్సిటీ విద్యార్థులు) తమ సంస్థల ద్వారా వ్యవసాయ రంగ శిక్షణ ఆధునీకరణకు, ఆర్థిక సహకారానికి తోడ్పడగలమని చెప్పారు. అందరికీ సన్మానాలు జరిగాయి.

ఉత్సవాల సారాంశం

వ్యవసాయం వ్యయం తుంచి, ఫల సాయం, భూ సారం వృద్ధి చేసి రైతును రక్షించే ఆధునిక దేవాలయం మన విశ్వవిద్యాలయమనే తాత్వికతతో మనం పాడుకొంటున్న గీతం...మనల్ని, రైతును, భూమిని, దేశ స్వావలంభనను కాపాడే దిశలోకి నెట్టగలిగిందా? మనకు ఆత్మ విమర్శ ఎందుకు లేదు?

వ్యవసాయ రంగ ఉత్పత్తులకయ్యే ఖర్చులు కూలీల వల్లే అని నమ్మే శాస్త్రవేత్తల్ని, ప్రకృతి వ్యవసాయమే శూన్య పెట్టుబడి వ్యవసాయమని బోధించే అధికారుల్ని మన విశ్వవిద్యాలయం రూపొందిస్తున్నదా? అడ్డగోలు వ్యాపార నిలయాల అధిపతులకు తల తాకట్టు పెట్టి గౌరవ సలహాదారులుగా గడిపిన, గడుపుతున్న "మేధావుల్ని" ఈ విశ్వవిద్యాలయం భరించవచ్చా? రైతుని రక్షించమని, కుటుంబ వ్యవసాయాన్ని కాపాడుకుందామని...విత్తనం, భూమి, సాగునీటి కంటే...వ్యవసాయానికి ఇరుసు రైతని గుర్తు చేసిన ప్రొ. స్వామినాథన్‌తో మన వాళ్లను పోల్చవచ్చా? తనకొచ్చిన ఆర్థిక పురస్కారాలతో ప్రజోపయోగం కోసం పరిశోధనా సంస్థను నడిపిన శాస్త్రవేత్తను మన ఉపకులపతులతో పోల్చవచ్చా? 35 ఏళ్లుగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయంగా అనేక దేశాల్లో గుర్తించబడిన సంస్థను, మనకు నచ్చిన వ్యక్తి పేరు మీద మార్చడంలో హేతుబద్ధత ఎంత? పైరవీలతో, పై సంపాదనతో బతుకుతున్న శాస్త్రవేత్తల్ని తన అనుయాయులుగా మార్చుకొని, యాజమాన్య అధికారులుగా పదోన్నతులిచ్చే యాజమాన్య బోర్డు మెంబర్లను ఈ యూనివర్సిటీ భరించిందా! రాష్ట్రంలో అనూహ్యంగా జరుగుతున్న రైతుల ఆత్మహత్యలకు, కూలీల వలసలకు తాము బాధ్యులం ఏమాత్రం కామని చెప్పుకుంటూ బతికే యూనివర్సిటీ నిర్వాహకుల్ని ఏమనుకోవాలి? యూనివర్సిటీని ఏ మాత్రం లెక్క చేయకుండా దాతృత్వ పెట్టుబడిదారుల సహకారంతో రైతు సాధికార ప్రహసనం నడుపుతున్నా పట్టించుకోని యూనివర్సిటీ యాజమాన్యాలను ఏమనాలి? ఇజ్రాయిల్ మోడల్ వ్యవసాయమని (కుప్పం), కార్పొరేట్ల సహకార పంటల సాగని (జనగాం) నడిపిన ప్రహసనాలకు బాధ్యులెవరు? బుష్ వంటి అమెరికన్ పెద్దలు సందర్శించి బహుళజాతి కంపెనీల పరిష్వంగంలోకి యూనివర్శిటీని నెట్టిన విషయాన్ని ప్రముఖంగా చెప్పకొనే మేధావులున్న యూనివర్సిటీనా ఇది? మనం రూపొందించిన పంట రకాల వల్లే, మనం తయారు చేసిన సాంకేతికాల వల్లే రాష్ట్రం సుభిక్షంగా ఉందనే భ్రమల్లోకి మరో తరాన్ని కూడా నెట్టేందుకు ఈ ఉత్సవాలు తోడ్పడతాయని అర్థమౌతూనే ఉంది. అర్థ సత్యాలను, హిపోక్రసీని ఆభరణంగా ధరించిన శాస్త్రవేత్తల నిలయంగా మార్చిన గుర్తుగా ఉత్సవాలు నడిచాయా!

/ వ్యాసకర్త : విశ్రాంత వ్యవసాయ శాస్త్రవేత్త, సెల్ : 9490098905 /

అంకెలూ అబద్ధాలూ!

అబద్ధాలు మూడు రకాలంటారు పండితులు! ఒకటి అలవోకగా చెప్పేవి! రెండు ఆచి తూచి చెప్పేవి! మూడు అంకెలతో చెప్పేవి!

ఇంగ్లీషులో "ఫ్యాక్ట్స్ అండ్ ఫిగర్స్" అంటారు గాని దీన్ని మనం వర్తమానానికి వర్తింపజేసి చెప్పాలంటే "అబద్ధాలు అంకెలు" అనాలి. "సత్యమేవ జయతే" అని సాక్షాత్తు జాతీయ చిహ్నం మీదనే రాసుకున్న దేశంలో పాపం అంకెలకు ఈ గతి పట్టింది. చాలా విచిత్రమైన విషయం ఏమంటే మన చట్టసభల్లో "అబద్ధం" అనడం దాదాపు నిషేధం. పొరపాటున ఏ సభ్యుడైనా అంటే అర్జెంటుగా సభాపతి దాన్ని "సత్య దూరం" అని సరిదిద్దుకోమంటారు. బహుశా భవిష్యత్ నాయకుల్ని, ప్రభుత్వాలను, చట్ట సభల్ని దృష్టిలో వుంచుకొనే కాబోలు నన్నయ శకుంతల చేత "నూరు కొడుకుల కన్నా ఒక సత్య వాక్యం గొప్పద"ని నిండు సభలో దుష్యంతుడికి సుద్దులు చెప్పిస్తాడు.

ఇలా ఎంత చెప్పుకున్నా ఏం లాభం! ఆధునిక అబద్ధం మాత్రం అంకెల్ని ఆయుధాలుగా మార్చుకొని, సామాజిక మాధ్యమాల స్వారీ గుర్రాలెక్కి వీరవిహారం చేస్తూనే వుంది. పండితుల చేతిలో పడ్డ గణాంకాలు కోరిన రూపంలోకి మారి సత్యాలను సమాధి చేస్తూనే వున్నాయి.

ఇదంతా ఒక ఎత్తు. ప్రభుత్వాలది ఒక ఎత్తు. అంకెల గారడీ కోసమే దాని యంత్రాంగమంతా అహోరాత్రాలు శ్రమిస్తూ వుంటుంది. ప్రజల్ని పిచ్చోళ్లను చేస్తూనే వుంటుంది. ప్రభుత్వాలు మారినప్పుడల్లా అవే గణాంకాలు రూపాంతరం చెందుతాయి. ఎదురు దాడికి శస్త్రాస్త్రాలుగా మారతాయి.

సున్న, స్థాన విలువ లాంటి అసాధారణ గణితావిష్కరణలు చేసిన భారతదేశంలో ఆమాత్రం గణాంక మాయాజాల కళా వైదుష్యం వుండదా అని సరిపెట్టుకుంటే (గర్వపడితేనో!) అది వేరే సంగతి. దీనివల్ల సత్యం ఎంత సమాధి అవుతోందనుకుంటే మాత్రం గుండె గుభిల్లుమంటుంది.

ఈ అబద్ధాలకు, అంకెలకు మన దేశంలో వున్న గాఢాతిగాఢ స్నేహబంధాన్ని ఇటీవల ఒక ఆంగ్ల దినపత్రిక కరోనా మరణాల లెక్కలతో మన కళ్ళ ముందుంచింది. దీని ప్రకారం గుజరాత్ ప్రభుత్వం 2021లో కేవలం 5812 కరోనా మరణాలు జరిగాయని పేర్కొంటే నిజంగా జరిగినవి దీనికి 44 రెట్లు ఎక్కువ! అంటే రెండు లక్షలు. ఇలా చూస్తే అభివృద్ధి సంగతి ఎలా ఉన్నా అబద్ధాల్లో మాత్రం గుజరాత్‌ను మించిన రాష్ట్రం దేశంలోనే లేదు.

ఉత్తరప్రదేశ్ కేవలం 14,551 మరణాల్ని లెక్కల్లో చూపిస్తే నిజానికి దీనికి 19.5 రెట్ల మరణాలు జరిగాయి. అంటే 2.6 మరణాల్ని ఈ రాష్ట్రం మాయం చేసేసింది! మధ్యప్రదేశ్‌లో కూడా లెక్కల్లోకి వచ్చిన మరణాలకు వాస్తవ మరణాలకు తేడా దాదాపు 20 రెట్లు వుంది. ఇక తెలంగాణలో 18 రెట్లు...బీహార్, ఆంధ్రప్రదేశ్, ఒరిస్సాల్లో ప్రకటించిన మరణాల కంటే 13 రెట్లు ఎక్కువ మరణాలు జరిగాయి. తమిళనాడు కూడా తక్కువేం తినలేదు. రెండు లక్షల మరణాలు తక్కువ చేసి చూపించింది. కేరళ, కర్ణాటకల్లో మాత్రం ఈ తప్పుడు లెక్కలు బాగా తక్కువగా ఉండడం విశేషం.

అన్నీ కలిపి చూస్తే మన కేంద్ర ప్రభుత్వం 2021లో ప్రకటించిన కరోనా మరణాలు 3.30 లక్షలు. కానీ వాస్తవంగా జరిగినవి 21.5 లక్షలు. అంటే 6.5 రెట్లు ఎక్కువ !

ఇంత నిగ్గు తేల్చడానికి ఆ ఆంగ్ల పత్రిక మొదట కరోనా పూర్వపు 2015-2019 కాలంలో జరిగిన మరణాల వివరాలు సేకరించింది. వీటి ఆధారంగా 2020, 2021 సంవత్సరాల్లో ఎన్ని సాధారణ మరణాలు జరిగే అవకాశం వుందో లెక్కించింది. రిజిస్టర్ జనరల్, జనాభా కమిషనర్ కార్యాలయాలు ఈ రెండు సంవత్సరాల్లో ప్రకటించిన మరణాలకు వీటికి మధ్య ఎంత తేడా వుందో లెక్క తీసి కరోనా మరణాల అసలు సంఖ్యను కూపీ లాగింది. ఇక దీనికి ఆయా ప్రభుత్వాలు ప్రకటించిన మరణాలకీ తేడా ఎంతో రాష్ట్రాల వారీ లెక్కగట్టి వాస్తవాలను బయటపెట్టింది. ఇప్పుడు ఊహించండి అంకెలు ఎంతెంత అబద్ధాలు చెప్పగలవో, ఇలాంటి అబద్ధాల్ని ప్రభుత్వాలే ఎలా వండి వారుస్తున్నాయో, "సత్యమేవ జయతే" నినాదం సత్యంగా మారాలంటే ఎంత కాలమూ, ఎంత శ్రమా, ఎంత నిష్టా అవసరం అవుతాయో!

/ 'జన విజ్ఞానం' సౌజన్యంతో /

కమ్యూనిస్టు ఉద్యమ చైతన్య పతాకం పర్సా

పర్సా సత్యనారాయణ భారత కమ్యూనిస్టు ఉద్యమంలో ప్రముఖ నాయకుడిగా ప్రసిద్ధిగాంచారు. ఆంధ్రప్రదేశ్‌లోని కమ్యూనిస్టు ఉద్యమానికి చిరస్మరణీయంగా నిలిచిపోయిన నాయకుల్లో ఆయన ఒకరు. శ్రమజీవుల హక్కుల కోసం, సామాజిక సమానత్వం కోసం...దుర్మార్గపు పాలకులకు వ్యతిరేకంగా జీవితమంతా పోరాడారు. వెంకట సుబ్బమ్మ, వెంకమరాజు దంపతులకు గుంటూరు జిల్లా, కంభంపాడులో 1924 జూన్ 2న జన్మించారు. పదో ఏడు వచ్చే వరకు సొంత ఊర్లోనే ఉన్నారు. తర్వాత తెనాలి ప్రాంతంలోని నందివెలుగులో ఉన్న తన మేనమామ ఇంటికి వెళ్లారు. 1943లో ఖమ్మం జిల్లా కొత్తగూడెంలో స్థిరపడ్డారు. 19 సంవత్సరాల వయస్సులోనే కమ్యూనిస్టు ఉద్యమంలో చేరారు.

కమ్యూనిస్ట్ ఉద్యమంలో చేరిన తొలి నాళ్లలోనే నైజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి సాయుధ పోరుకు సిద్ధం కావడమే కాకుండా పాల్వంచ ఏరియా దళ కమాండర్‌గా పని చేసి నిజాం అకృత్యాలపై పోరు సలిపిన నేతగా పేరొందారు. కార్మికుల జీవితాలలో వెలుగు నింపడానికి ఉద్యమాలను ఆయుధంగా చేసుకున్నారు. ఈ క్రమంలోనే సింగరేణి కార్మికులు ఎదుర్కొం టున్న సమస్యలపై సమరశంఖం పూరించిన వారిలో ఆద్యుడిగా నిలిచారు. ఇందుకుగాను పర్సా సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్‌ను స్థాపించారు. గని కార్మికుల జీవితాల్లో మార్పు కోసం అనేక పోరాటాలను నిర్వహించారు. కమ్యూనిస్ట్ ఉద్యమంలో చేరిన నాటి నుండి కార్మిక శ్రేయస్సు కోసం పాటుబడిన పర్సా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడిగా సుదీర్ఘ కాలం పనిచేశారు. అలాగే సిఐటియు అఖిల భారత కమిటీ ఉపాధ్యక్షుడిగా పనిచేసిన పర్సా దేశంలోని కార్మిక చట్టాలు కార్మికులకు ఉపయోగపడేలా ఉద్యమాలు నిర్వహించారు. పాలకుల దుర్నీతిపై, ప్రజలపై జరిగే దౌర్జన్యాలపై నిరంతరం పోరాటం సాగించారు. ఆయన ప్రసంగాలు ప్రజలలో చైతన్యం రేపేవి. వ్యవసాయ కార్మికుల, పేదల సమస్యలపై ఎప్పుడూ గళం విప్పేవారు. సిపిఎం కీలక నాయకుడిగా ఉన్న ఆయన 1962లో పాల్వంచ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. సుదీర్ఘ కాలం కమ్యూనిస్టు ఉద్యమంలో వివిధ హోదాల్లో పనిచేసిన పర్సా కార్మిక పక్షపాతిగా గుర్తింపు పొందారు. సిఐటియు ఆవిర్భావం నుండి ఏపీ అధ్యక్షుడిగా పనిచేశారు. తీవ్ర అనారోగ్యంతో పర్సా సత్యనారాయణ పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరులోని కుమార్తె ఇంటి దగ్గర 2015, మే 22న తుది శ్వాస విడిచారు. పర్సా జీవితం యువతకు మార్గదర్శకంగా నిలుస్తుంది. నిస్వార్థ సేవా భావం, ప్రజల పట్ల ఆయనకున్న అంకితభావం ఈ తరానికి స్ఫూర్తిగా నిలుస్తుంది.

మే 22 పర్సా సత్యనారాయణ వర్ధంతి

- డా. పూసపాటి వేదాద్రి, సాహితీ విశ్లేషకులు, సెల్ : 9912197695

మీ వ్యాసాలను పంపాల్సిన మెయిల్ : editpageps @gmail.com

క్యాజువల్ వర్కర్స్‌ను కొనసాగించాలి

- పురావస్తు శాఖ డైరెక్టర్ జనరల్‌కు వినతి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

కేంద్ర పురావస్తు శాఖ అమరావతి సర్కిల్ పరిధిలో పనిచేస్తున్న క్యాజువల్ వర్కర్స్ తొలగింపు ఆపాలని అఖిల భారత పంచాయతీ పరిషత్ జాతీయ ఉపాధ్యక్షులు జాస్తి వీరాంజనేయులు కోరారు. అలాగే వారిని రెగ్యులరైజ్ చేయాలని కేంద్ర పురావస్తు శాఖ డైరెక్టర్ జనరల్ (డిజి) యదుబీర్ సింగ్ రావత్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని అమరావతి సర్కిల్ పరిధిలో క్యాజువల్ వర్కర్స్ 110 మంది విధులు నిర్వర్తిస్తున్నారని, వారిని విధుల్లోంచి తొలగించకుండా కొనసాగించాలని డిమాండ్ చేశారు. గడిచిన నాలుగు నెలలుగా జీతభత్యాలు ఇవ్వటం లేదని, జీత భత్యాలు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. గత 15 ఏళ్లుగా వివిధ మాన్యుమెంట్లలో పనిచేస్తున్న క్యాజువల్ వర్కర్స్‌ను ఎలాంటి రాతపూర్వక ఉత్తర్వులు లేకుండానే విధులకు హాజరుకావద్దని అధికారులు మౌఖిక ఆదేశాలు జారీ చేశారని పేర్కొన్నారు. జీతాలు పెంచాలని కేంద్ర పరిపాలన న్యాయస్థానం, హైదరాబాద్‌లో కేసు వేయడంతో కక్షగట్టి ఎలాంటి రాతపూర్వక ఉత్తర్వులు ఇవ్వకుండా వెళ్లిపోవాలని ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు.

గతంలో ఈ ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలని ఫైల్ పెట్టారని, ఆ ఫైల్ ప్రస్తుతం డైరెక్టర్ జనరల్ ఆఫీస్‌లోనే ఏడాది కాలంగా పెండింగ్‌లో ఉందని గుర్తుచేశారు.

జాతీయ విద్యా విధానంపై 'సుప్రీం'కు తమిళనాడు ప్రభుత్వం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో : జాతీయ విద్యా విధానం ముసుగులో కేంద్రం తమపై హిందీ భాషను బలవంతంగా రుద్దడాన్ని నిరసిస్తూ తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. జాతీయ విద్యా విధానం అమలు చేయడం లేదన్న కారణంతో కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తమ రాష్ట్రానికి రావాల్సిన రూ.2,151 కోట్ల నిధులను నిలిపివేసిందని కోర్టుకు తెలిపింది. ఈ మేరకు పిటిషన్ దాఖలు చేసింది. పాఠశాల విద్య కోసం ఉద్దేశించిన సమగ్ర శిక్ష పథకం అవసరాలకు అనుగుణంగా తమిళనాడు ఉందని, గతేడాది ఫిబ్రవరి 16న జరిగిన ప్రాజెక్ట్ అప్రూవల్ బోర్డు సమావేశంలో కేంద్రం సంతృప్తి వ్యక్తం చేసిన విషయాన్ని తమిళనాడు ప్రభుత్వం తన పిటిషన్‌లో ప్రస్తావించింది. ఆ తరువాత ఈ పథకం కింద ఖర్చు కోసం రూ.3,585.99 కోట్ల నిధుల కేటాయింపు జరిగిందని పేర్కొంది. ఇందులో 60:40 నిష్పత్తి ప్రకారం, కేంద్రం వాటా రూ.2,151 కోట్లు అని తెలిపింది. ఈ నిధులు గతేడాది ఏప్రిల్ ఒకటి నుంచే రాష్ట్రానికి చెల్లించాల్సి ఉందని తెలిపింది. జాతీయ విద్యా విధానం అమలు చేయడం లేదన్న కారణంతో ఆ నిధులను కేంద్ర ప్రభుత్వం నిలిపివేసిందని పిటిషన్‌లో వివరించింది.

అమెరికాతో చర్చల వల్ల ఉపయోగం లేదు!

- ఇరాన్ మత పెద్ద ఖమేని

టెహరాన్ : అమెరికాతో జరిగే అణు చర్చల వల్ల ఎలాంటి ఫలితం వస్తుందని భావించడం లేదని ఇరాన్ మత పెద్ద ఆయతుల్లా అలీ ఖమేని వ్యాఖ్యానించారు. ఇరాన్ చేపట్టిన యురేనియం శుద్ధి కార్యక్రమాలపై ఇరు దేశాల మధ్య నెలకొన్న దౌత్య ప్రతిష్టంభనను పరిష్కరించే లక్ష్యంతో ఈ చర్చలు చేపట్టారు. కానీ ఎలాంటి ఫలితం వస్తుందని తాము భావించడం లేదని, ఏం జరుగుతుందో కూడా తెలియదని ఖమేనీ వ్యాఖ్యానించారు. యురేనియం శుద్ధిని చేపట్టేందుకు ఇరాన్‌కు గల హక్కును నిరాకరించడమనేది అతి పెద్ద తప్పు కాగలదని అన్నారు. ఏప్రిల్ 12వ తేదీ నుండి ఇరాన్, అమెరికా ఒమన్ మధ్యవర్తిత్వంలో నాలుగు దఫాలు చర్చలు జరిపాయి. ఈ నెల 11న చివరిసారిగా సమావేశం జరిగింది, కానీ మరోసారి చర్చలు జరపాలని భావిస్తున్నట్లు ఇరుపక్షాలు ధృవీకరించాయి. ఇరాన్‌తో ఒప్పందాన్ని కుదుర్చుకోగలమని ఆశిస్తున్నట్లు ఈనెల 20న అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో సెనెట్ విచారణ సందర్భంగా వ్యాఖ్యానించారు. అణు శీర్షానికి 90శాతం వరకు శుద్ధి చేసిన యురేనియం కావాల్సి వుండగా, ఇరాన్ ప్రస్తుతం 60శాతం వరకు శుద్ధి చేస్తోంది. తమ అణు కార్యక్రమం శాంతియుత ప్రయోజనాలకేనని ఇరాన్ స్పష్టం చేసింది. యురేనియం శుద్ధి చేయడానికి తమకు గల హక్కుపై చర్చించేందుకు వీల్లేదని ఇరాన్ పదే పదే చెబుతూ వస్తోంది. ఒక శాతం శుద్ధి సామర్థ్యాన్ని కూడా అనుమతించేది లేదని అమెరికా స్పష్టం చేస్తోంది. ఈ చర్చల్లో పాల్గొనే అమెరికా ప్రతినిధి బృందం ఇలాంటి చెత్త మాట్లాడకుండా సంయమనం పాటించాలని ఖమేని సూచించారు.

KARVY FINANCE

కార్పొరేట్ కార్యాలయం : మెసెర్స్ కార్వీ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, 301, 3వ అంతస్తు, గుజ్‌రాల్స్ హౌస్, 167 సిఎస్‌టి రోడ్డు, కొలివెరీ ఏరియా గ్రామం, కలిన శాంతాక్రూజ్ (తూ) ముంబై-400098

సవరణ

ఈ వార్తా పత్రికలో 20.05.2025న ప్రచురించబడిన స్థిరాస్తుల అమ్మకం కోరకు విక్రయ నోటీసుకు ఇది సూచన. ఈ నోటీసులో సూచించబడిన రుణగ్రహీత 1) మేడిది వెంకటేశ్వరరావు, 2) మేడిది నాగమణి, 3) మేడిది రామ్ సురేష్. రిజర్వు ధర: రూ.19,00,000 (పంతొమ్మిది లక్షల రూపాయలు మాత్రమే) కి బదులుగా రూ.91,00,000 (తొంభై ఒక్క లక్షల రూపాయలు మాత్రమే) అని చదువగలరు. ఇ- వేలంలోని నిబంధనలు మరియు షరతులలోని మిగిలిన ఇతర వివరములు మారవు.

ప్రదేశం : ముంబై — సం/- అధీకృత అధికారి
తేది : 22.05.2025 — (కార్వీ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్)

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, లీగల్ డిపార్టుమెంట్, నం. 145, సంతోమె హై రోడ్, (3వ అంతస్తు), మైలాపూర్, చెన్నై 600 004. ఫోన్: 044-4606 8200.

స్వాధీనతా ప్రకటన

ఏదైతే, క్రింది సంతకందారు **మెసర్స్ శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ (మెసర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌తో విలీనమైనప్పటి నుండి)** యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్:2002) క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, డిమాండ్ నోటీసులు జారీచేసి దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు/ తాకట్టుదారులు మరియు హామీదారులను సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా రుణఖాతా నంబరు & తేది ప్రకారం ఎంటర్‌ప్రైస్ ఫైనాన్స్ లోన్ అగ్రిమెంట్ పై తదుపరి వడ్డీతో ఇందు దిగువ పేర్కొన్నట్లు మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.

[illegible]

తేది: 19.05.2025 & 20.05.2025. — అధీకృత అధికారి & వైస్ ప్రెసిడెంట్, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్- సెక్యూర్డ్ క్రెడిటర్.

నిడో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

(గతంలో ఇడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరుగలది): రిజిస్టర్డు ఆఫీసు: 5వ అంతస్తు, టవర్-3, వింగ్-బి, కోహినూర్ సిటీ మాల్, కోహినూర్ సిటీ, కిరోల్ రోడ్, కుర్లా (వెస్ట్), ముంబయి-400070. బ్రాంచ్ ఆఫీసు ఆఫీసు: 4వ అంతస్తు, జానకి అవెన్యూ, నెం.1-11-220/15, బృందావన్ కాలనీ, ప్లాట్ నెం.2, బేగంపేట్, హైదరాబాద్-500016

nido HOME FINANCE

ఇ-వేలం-చట్టబద్ధమైన 30 రోజుల అమ్మకపు ప్రకటన

ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 క్రింద ఇ-వేలం ద్వారా అమ్మకం.
ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు హామీదారులకు ప్రకటన ఇవ్వడమేమగనా, దిగువ పేర్కొన్న ఆస్తిని రుణ బకాయిలను రికవరీచేయు వరకు పట్టికలో పేర్కొన్నట్లుగా మొత్తాలను రికవరీచేయుట కొరకు "ఏది ఎక్కడ ఎలా ఉన్నది, అది అక్కడ అలాగే ఉంటుంది" ప్రాతిపదికన విక్రయించబడుతుంది. సదరు ఆస్తిని రుణగ్రహీత(లు), సహ-రుణగ్రహీత(లు)మరియు హామీదారు (ల)చే పొందిన రుణం కొరకు **నిడో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో ఇడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరుగలది)**కు సదరు ఆస్తిని తాకట్టుపెట్టుట జరిగింది. దిగువ పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్‌ను సెక్యూర్డ్ క్రెడిటర్ భౌతికంగా స్వాధీనం చేసుకున్నారు.

క్ర సం.	రుణగ్రహీత(లు)/ సహ- రుణగ్రహీత(లు)/ హామీదారు/(ల) పేరు	రికవరీ మొత్తాలు	రిజర్వు ధర& ధరావత్తు	వేలం తేది& సమయం
1.	రమేష్ వద్లానీ (రుణగ్రహీత) భీమన రమా దేవి (సహ-రుణగ్రహీత)	లాన్ నెం. LVIJSTH0000096065 కొరకు 07.05.2025 నాటికి రూ.29,85,390.44/- (రూపాయలు ఇరవై తొమ్మిది లక్షలు ఎనభై ఐదు వేల మూడు వందల తొంభై నాలుగు పైసలు మాత్రమే)+ దానిపై తదుపరి వడ్డీ+ లీగల్ వ్యయాలు.	రూ.29,85,500/- (రూపాయలు ఇరవై తొమ్మిది లక్షల ఎనభై ఐదు వేల ఐదు వందల మాత్రమే) ధరావత్తు: రూ.2,98,550/- (రూపాయలు రెండు లక్షల తొంభై- ఎనిమిది వేల ఐదు వందల యాభై మాత్రమే)	28-06-2025 ఉ॥ 11గం.ల నుండి మ॥ 12గం.ల మధ్య (5 నిమిషాల అపరిమిత ఆటో పొడిగింపుతో)

తనిఖీచేయు తేది& సమయం: 10-06-2025 ఉ॥ 11.00గం.లు నుండి మ॥ 3.00గం.ల మధ్య — భౌతిక స్వాధీనతా తేది: 28-01-2025

సెక్యూర్డు అసెట్ వివరణ: షెడ్యూల్ -ఎ:- ప్రసాదంపాడు గ్రామం మరియు గ్రామ పంచాయతీ, విజయవాడ-521108 పరిధిలోని ఆర్ఎస్ నెం.35/6డి లోని ఆస్తి యొక్క 432.77 చ.గ.లు లేదా 361.85 చ.మీ.ల విస్తీర్ణంలో 15 చ.గ.లు లేదా 12.54 చ.మీ.ల విస్తీర్ణపు విడదీయలేని స్థల భాగం. **సరిహద్దులు: ఉత్తరం:** కె. రామ్ మోహన్ రావు ఆస్తి ఇతరులకు అమ్మబడింది 72.2 అడుగులు, **దక్షిణం:** ఎ. శ్రీనివాస రెడ్డి ఆస్తి 73.9 అడుగులు, **తూర్పు:** 18.0 అడుగుల వెడల్పు బజార్ 53.1 అడుగులు, **పడమర:** ఎ. శ్రీనివాస రెడ్డి ఆస్తి 53.9 అడుగులు. **షెడ్యూల్ -బి:,** శ్రీ సాయి దీపిక గ్రాండ్, ఆర్ ఎస్ నెం.35/6డి, హనుమాన్ నగర్ ప్రసాదంపాడు, గ్రామ పంచాయతీ, విజయవాడ-521108 పరిధిలోని 130 చ.అ.ల నామ్మడి ఏరియా & 20 చ.అ.లతోపాటుగా 525.0చ.ల.ల ప్లింత్ ఏరియా కలిగియున్న 1వ అంతస్తులోని ఫ్లాట్ నెం.ఎస్ఎఫ్-2 మొత్తం భాగం. **సరిహద్దులు: ఉత్తరం:** కామన్ కారిడార్, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **తూర్పు:** కారిడార్, **పడమర:** ఫ్లాట్ నెం.ఎఫ్3.

గమనిక: 1) వేలం అమ్మకం అనునది వెబ్‌సైట్: https://sarfaesi.auctiontiger.net ద్వారా ఆన్‌లైన్ నిర్వహించబడుతుంది మరియు అట్టి బిడ్డరుదారులు వ్యాలిడ్ ఇమెయిల్, ఐడి ప్రూఫ్ & ఫోటో ప్రూఫ్, పాన్ కార్డు మరియు డిమాండ్ డ్రాఫ్ట్/ ఎన్ఇఎఫ్‌టి/ఆర్‌టిజిఎస్ ద్వారా ధరావత్తు చెల్లించుట ద్వారా ఈ "**ఆన్‌లైన్ ఇ-వేలం**"లో పాల్గొనవలెను.
2) ఆసక్తిగల బిడ్డరుదారులు వారి ధరావత్తును డిమాండ్ డ్రాఫ్ట్/ఎన్ఇఎఫ్‌టి/ఆర్‌టిజిఎస్ రూపేనా దాఖలుచేయవలెను: **లబ్ధిదారు పేరు: నిడో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఖాతా నెం.65226845199, SARFAESI-ఆక్షన్, నిడో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఐఎఫ్ఎస్‌సి కోడ్: SBIN0001593.**
3) ధరావత్తుతోపాటు ఆన్‌లైన్ దరఖాస్తు బిడ్ ఫారం దాఖలుచేయుట కొరకు చివరి తేది: **27-06-2025**
4) అమ్మకం యొక్క వివరణాత్మక నియమాలు& షరతుల కొరకు, దయచేసి దర్శించండి: వెబ్‌సైట్: https://sarfaesi.auctiontiger.net లేదా దయచేసి సంప్రదించండి: శ్రీ.మౌలిక్ శ్రీమాలి, ఫోన్:+91-6351896643/ 9173528727, హెల్ప్‌లైన్ ఇమెయిల్ ఐడి: Support@ auctiontiger.net

మొబైల్ నెం.7207645328/8885161710/8885462308 — సం/- అధీకృత అధికారి,
తేది: 22-05-2025 — నిడో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో ఇడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరుగలది)

AUTHUM — **ఆథమ్ ఇన్వెస్ట్‌మెంట్ & ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్**

రిజిస్టర్డ్ ఆఫీస్: 707, రహేజా సెంటర్, ఫ్రీ ప్రెస్ జర్నల్ రోడ్, నారిమన్ పాయింట్, ముంబయి-400 021, ఫోన్: : (022) 6747 2117, Fax: (022) 6747 2118, E-mail: info@authum.com

డిమాండ్ నోటీసు

ఏదైతే, దిగువ పేర్కొన్న రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/హామీదారులు/తాకట్టుదారులు ఆథమ్ ఇన్వెస్ట్‌మెంట్ & ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ("AIIL") (10.05.2024 నాటి ఎన్‌సిఎల్‌టి ఆర్డర్ ప్రకారం AIILకు రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్ లిమిటెడ్ ("RCFL") నుండి రుణ వ్యాపారాన్ని డిమర్జర్ అనుసరించి రిజల్టింగ్ కంపెనీ) నుండి ఆర్థిక సహాయం పొందియున్నారు. మేము, తెలియజేయునది ఏమనగా ఆర్థిక సహాయం పొందినప్పటికీ, బకాయి తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగిచెల్లించుటలో రుణగ్రహీతలు/హామీదారులు/తాకట్టుదారులు వివిధ డిఫాల్ట్ చెందియున్నారు. నేషనల్ హౌసింగ్ బ్యాంక్ గైడ్‌లైన్స్ ప్రకారం AIIL పుస్తకాల్లో దిగువ పేర్కొన్న సంబంధిత తేదీలలో ఖాతాను నాన్-పర్ఫార్మింగ్ అసెట్స్‌గా వర్గీకరించబడినది. పరిణామంగా, AIIL యొక్క అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ నోటీసుల స్వీకరణ తేది నుండి 60రోజుల్లోపు నోటీసుల్లో పేర్కొన్న మొత్తం కాంట్రాక్చువల్ రేటు వద్ద తదుపరి వడ్డీ మరియు చెల్లించు తేదినాటికి ఇన్సిడెంటల్ వ్యయాలు, ఖర్చులు, చార్జీలతోసహా నోటీసులో పేర్కొన్న మొత్తాలను తిరిగిచెల్లించమని దిగువ రుణగ్రహీతలు/ హామీదారులను తాకట్టుదారులను కోరుతూ సర్ఫేసి చట్టం, 2002లోని సెక్షన్ 13(2) క్రింద దిగువ పేర్కొన్న తేదీలపై డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి.

[illegible]

తేది: 22.05.2025, ప్రదేశం: పొరంకి — అధీకృత అధికారి, ఆథమ్ ఇన్వెస్ట్‌మెంట్ & ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్

Chola Enter a better life

చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీసు: చోల క్రెస్ట్, సూపర్-బి, సి54 & సి55, 4 తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గ్యూండీ, చెన్నై-600 032, తమిళనాడు.

డిమాండ్ నోటీసు

ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("ది యాక్ట్") మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("ది రూల్స్") యొక్క నియమాల క్రింద.
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (ది సెక్యూర్డ్ క్రెడిటర్) యొక్క అధీకృత అధికారిగా క్రింది సంతకందారు, చట్టం క్రింద మరియు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసులు జారీచేసి రూల్ 3తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, దిగువ రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా సదరు నోటీసుల్లో పేర్కొనబడిన మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా [illegible]

[illegible]

ప్రదేశం: గుంటూరు, కృష్ణా, ఎన్‌టిఆర్, ఆం.ప్ర. — సం/- అధీకృత అధికారి,
తేది: 19.05.2025 — చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరపున

Chola Enter a better life

చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీసు: "చోల క్రెస్ట్", సి54 మరియు 55, సూపర్ బి-4, తిరు వికా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.. బ్రాంచ్ ఆఫీసు: డి.నెం.59-14-2ఎ, 1వ అంతస్తు, శాంతి ప్లాజా, గాయత్రి నగర్, విజయవాడ-520008. సంప్రదించాల్సిన నెం.: శ్రీ. చైతన్య కుమార్ పగడాల, శ్రీ.మహమ్మద్ రహీస్- ఫోన్ నెం.8124000030 / 6374845616.

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 9(1) నియమంతో చదవగల సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.
ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి సాధారణంగా మరియు ప్రత్యేకంగా రుణగ్రహీతకు/సహ-రుణగ్రహీతకు/ తనఖాదారులకు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్ దిగువ పేర్కొన్న తనఖాపెట్టబడిన స్థిరాస్తులను **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి **భౌతికంగా/లాంఛనప్రాయంగా స్వాధీనంలోకి** తీసుకున్నారు. అవి ఇకమీదట **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**గా పేర్కొనబడును. సెక్యూర్డ్ ఆస్తులను **"ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలాగే" మరియు "ఏదైతో ఎలా ఉందో అలాగే"** ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా విక్రయించబడును.
ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా బహిరంగ ఇ-వేలాన్ని వెబ్‌సైట్: http://bankauctions.in ద్వారా నిర్వహించబడును.

క్ర. సం	ఖాతా నెంబరు మరియు రుణగ్రహీత, సహ-రుణగ్రహీత, తనఖాదారుల పేర్లు	సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం మరియు తేది	ఆస్తి/ ఆస్తులకు సంబంధించిన వివరణ	రిజర్వు ధర / ధరావత్తు డిపాజిట్ మొత్తం / బిడ్ పెంపుదల మొత్తం
1	**Loan Account No. HE01RAO00000001130 & HE01RAO00000021325** 1) **సీలు విజయ కుమారి దేవసహాయం సేఖ,** నెం.12-1-126/ఎ, షాలేంనగర్, విద్యారణ్య మఠం దగ్గర, ప్రకాష్ నగర్, నరసరావుపేట, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522601. 2) **బాబురావు సీలు,** నెం.12-1-118, షాలీమ్ నగర్, ప్రకాష్ నగర్, నరసరావుపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522601. 3) **విజయఎంటర్‌ప్రైజెస్,** నెం.12-1-126/ఎ షాలేం నగర్, ప్రకాష్‌నగర్, నరసరావుపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522601. 4) **విజయ కాంట్రాక్ట్ వర్క్స్,** నెం.12-1-133, షాలేం నగర్, నరసరావుపేట, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522601.	13-02-2024 & Rs.89,26,412/- as on 13-02-2024	ఆంజనేయస్వామి ఆలయం దగ్గర, షాలీమ్‌నగర్, ప్రకాష్‌నగర్ ప్రాంతం, నరసరావుపేట మునిసిపాలిటీ, గుంటూరు జిల్లా-522601లోని డోర్ నెం.12-1-118 కలిగిన సైట్ ప్లాన్ ప్రకారం 204.5 చ.గ.ల విస్తీర్ణం, అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో, అసిస్టెంట్ నెం.1024011171, టి ఎస్ నెం: 1787/1, ఆర్ వార్డ్ నెం.9, నరసరావుపేట మునిసిపాలిటీ, గుంటూరు జిల్లా, నరసరావుపేట సబ్-రిజిస్ట్రీ, గుంటూరు జిల్లాలో కలదు. సరిహద్దులుగా ఉన్నవి: **స్థల సరిహద్దులు: పత్రాల ప్రకారం: తూర్పు:** రోడ్డు, **దక్షిణం:** ఎస్ విజయ్ యొక్క డి షెడ్యూల్, **పడమర:** ఎస్ బెంజమాన్ ఆస్తి, **ఉత్తరం:** మున్సిపల్ బజార్. 241-61 చ.గ.ల విస్తీర్ణంలో, గ్రౌండ్ మరియు మొదటి అంతస్తులుఆర్‌సిసి బిల్డింగ్, డోర్ నెం.12-1-118, బ్లాక్ నెం.1/27, కొత్త వార్డ్‌నెం.9, పాతవార్డ్ నెం.4, టి.ఎస్. నెం.1787/1, నరసరావుపేట మునిసిపాలిటీ నరసరావుపేట సబ్ రిజిస్ట్రీ గుంటూరు జిల్లా పరిధిలో కలదు. **సరిహద్దులు: తూర్పు:** బజార్, **దక్షిణం:** డి. షెడ్యూల్ (శ్రీలు విజయ్ ఆస్తి, **పడమర:** సిఖా బెంజమిన్ ఆస్తి, **ఉత్తరం:** మునిసిపాలిటీ బజార్. (లాంఛనప్రాయ స్వాధీనతా)	Rs.1,07,00,000/- Rs.10,70,000/- Rs.1,00,000/-
2	**Loan Account No. HE02GUN00000003831 & X0HEGUN00003397751** 1) **గురునాథ్ రెడ్డిగంటా, 2) శ్రీ కార్తికేయ ఎంటర్‌ప్రైజెస్,** ఇరువురి నివాసం: 53-239, వార్డు నెం.53, నల్లపాడు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522005. 3) **అంజమ్మ గంట, 4) శ్రీనివాస రెడ్డి గంట,** డి.నెం.22-11-125, రేఖపల్లి వారి వీధి, మూర్తి గ్రాఫిక్స్ దగ్గర, ఆంధ్రప్రదేశ్-522003. 5) **సత్యనారాయణ రెడ్డి గంటా, 6) నాగేశ్వరమ్మ గంటా, 7) నీలిమ పొట్లూరి, 8) శ్రీ అభయాంజనేయ ఫ్రూట్ మర్చంట్స్,** నెం.3 నుండి 8 వరకు: డి.నెం.22-11-124, రేఖపల్లి వారి వీధి, మూర్తిగ్రాఫిక్స్ దగ్గర,ఆంధ్రప్రదేశ్-522003.	18-03-2024 & Rs.75,06,218/- as on 18-03-2024	డోర్ నెం.22-11-124 మరియు 22-11-125 (0), 78-1-6 (ఎన్), గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ గుంటూరు జిల్లా-522001లోని 3054 చ.అ.ల నిర్మితమైన విస్తీర్ణంతో 120 చ.గ.ల విస్తీర్ణంతో టి.ఎస్.నెం.151, అసిస్ట్ నెం.30587-02, వార్డు నెం.10(0), బ్లాక్ నెం.2లోనిఆస్తి మొత్తం భాగం దీనిని రిజిస్టర్ సేల్ డీడ్ మరియు డాక్యుమెంట్ నం.9288/2001. తేదీ 21-11-2001న రిజిస్టర్ చేయబడిన సేల్ డీడ్ మరియు డాక్యుమెంట్ నెం.9289/2001, తేదీ 21-11-2001, గుంటూరు సబ్-రిజిస్ట్రీ, గుంటూరు (ఎస్ఆర్ఓ)లో రిజిస్టర్‌బడినది, 1) రిజిస్టర్డ్ సేల్ డీడ్ మరియు డాక్యుమెంట్ నం. 9288/2001 తేదీ 21-11-2001, గుంటూరు సబ్ రిజిస్ట్రీ, గుంటూరు (ఎస్ఆర్ఓ)లో రిజిస్టర్‌బడినది ద్వారా కొనుగోలుచేసినారు. **తూర్పు:** గంటా శ్రీనివాస రెడ్డికి చెందిన ఆస్తి-45-0 అ.లు, **దక్షిణం:** గల్లి బజార్-12-0 అడుగులు, **పడమర:** గుడివాడ రత్తయ్యకు చెందిన గోడ-45-0 అ.లు , **ఉత్తరం:** శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి చెందిన గోడ - 12-0 అ.లు. 2) రిజిస్టర్డ్ సేల్ డీడ్ మరియు డాక్యుమెంట్ నెం.9289/2001 తేదీ 21-11-2001, గుంటూరు సబ్ రిజిస్ట్రీ, గుంటూరు (ఎస్ఆర్ఓ)లో నమోదు చేయబడింది. **తూర్పు:** పదార్థి పున్నమ్మ ఆస్తి- 45-0 అ.లు, **దక్షిణం:** గల్లి బజార్-12-0 అ.లు, **పడమర:** గంట సత్యనారాయణ రెడ్డి- 45-0 అ.లు, **ఉత్తరం:** శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి చెందిన గోడ12-0 అ.లు (లాంఛనప్రాయ స్వాధీనతా)	Rs.80,00,000/- Rs.8,00,000/- Rs.1,00,000/-
3	**Loan Account No. HE01GUN00000014802** 1) **శ్రీనివాసరావు కోగంటి, 2) పద్మజ కోగంటి, 3) ప్రసూనాంబ కోగంటి,** అందరి నివాసం: 12-1-25, ఫ్లాట్ నెం.504, కోగంటి హోమ్స్, కలరి హాస్పిటల్ పాండురంగపేట దగ్గర, తెనాలి, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522201. 4) **వెంకటరమణ ఫర్నీచర్ వర్క్స్,** 12-8-16, కె.వెంకటప్పయ్య వీధి, పాండురంగపేట, తెనాలి, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522202.	12-07-2024 & Rs.41,97,079/- as on 12-07-2024	డోర్‌నెం.12-1-25 దగ్గర, వార్డ్ నెం.1, బ్లాక్ నెం.10, టిఎస్ నెం.257/1,256/5, 259/9, 259/28, 272, 659/9, 659/28, తెనాలి మున్సిపాలిటీ తెనాలి సబ్-రిజిస్ట్రీ గుంటూరు జిల్లా పరిధిలోని నామ్మడి ఏరియాలు, కార్ పార్కింగ్‌తోకలిపియ 1481చ.అ.ల ప్లింత్ ఏరియాతో కోగంటి హోమ్స్‌యొక్క 5వ అంతస్తులోని ఫ్లాట్ నెం.504గల అందులోని ఏ ఫ్లాట్‌తోపాటుఆ సైట్ యొక్క 2428.92చ.గ.లు (2030.82చ.మీ.ల) పూర్తి విస్తీర్ణంలోని 75 75 చ.గ.లు (62.70చ.మీ.ల) విస్తీర్ణపు విడదీయలేని భాగంతో కూడిన బిల్డింగ్ & స్థలం మొత్తం భాగం. సరిహద్దులుగా ఉన్నవి: **స్థలానికి సరిహద్దులు: తూర్పు:** 30 అ.ల వెడల్పుబజార్ మరియు అలపాటి నరసింహారావు మొదలైన వారి ఆస్తి, **దక్షిణం:** 12 అ.ల వెడల్పు మున్సిపల్ బజార్ మరియు లంక గురునాధం మొదలైన వారి ఆస్తి, **పడమర:** అత్తలూరి మల్లేశ్వర రావు ఆస్తి, **ఉత్తరం:** కరేటి వెంకట రమణ మరియు ఇతరుల ఆస్తి. **ఫ్లాట్‌కు సరిహద్దులు: తూర్పు:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర:** కామన్ కారిడార్, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై (భౌతిక స్వాధీనతా)	Rs.46,00,000/- Rs.4,60,000/- Rs.50,000/-
4	**Loan Account No. HE01GUN00000019225** 1) **హేమ లత విష్ణుమొలకల, 2) విశ్వేశ్వరరావు విష్ణుమొలకల,** ఇరువురి నివాసం: డి.నెం.3-27, అంకిరెడ్డి పాలెం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522005. 3) **విజయ దుర్గా రైస్ మిల్,** డి.నెం.114-6-205, అంకిరెడ్డిపాలెం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522005.	06-06-2024 & Rs.20,62,232/- as on 06-06-2024	గుంటూరు జిల్లా, నల్లపాడు, ఉప జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంతం, సర్వే చేయని పట్టణం అంకిరెడ్డిపాలెం గ్రామం, పక్కనే ఉన్న ప్లాట్ నుండి ఎక 8-04 సెంట్లు, ఎక 4.26 సెంట్లలోని డి.నెం.620 మరియు 619, ఇందులో ఎక 8.12 సెంట్ల, ఇందులో ఎక 8.20 సెంట్లలో ప్లాట్స్ కలవు మరియుఆ ప్లాట్ నెం.80లోని 125 చదరపు గజాల విస్తీర్ణంలో ఖాళీ స్థలం. **సరిహద్దులు:** సమీప డోర్ నెం.3-22, **తూర్పు:** గడమ్‌శెట్టి వెంకట లక్ష్మీ నరసింహారావుకు చెందిన ప్లాట్ నెం.79 స్థలం, **దక్షిణం:** 33 అ.ల వెడల్పు మున్సిపల్ రోడ్డు, **పడమర:** 33 అ.ల వెడల్పు మున్సిపల్ రోడ్డు, **ఉత్తరం:** పోతురి రవికుమార్‌కు చెందిన ప్లాట్ నెం.81 స్థలం. (లాంఛనప్రాయ స్వాధీనతా)	Rs.31,00,000/- Rs.3,10,000/- Rs.50,000/-

ఇ-వేలం తేది మరియు సమయం: 11-06-2025 ఉ.11.00గం.ల నుండి మ.1.00గం.ల వరకు (3 నిమిషాల చొప్పున అపరిమిత పొడిగింపుతో)
ధరావత్తు సమర్పణకు చివరి తేది: 10-06-2025 (సా.5.30 గం.ల వరకు) తనిఖీచేయు తేది: 05-06-2025 మరియు 06-06-2025 (ఉ.11.00గం.ల నుండి మ.1.00గం.ల వరకు)

1) ఔత్సాహిక పాల్గొనదారులు/ బిడ్డరుదారులను వెబ్‌సైట్: https://bankauctions.in/ & https://cholamandalam.com/news/auction-notices ను సందర్శించాలని సలహా ఇవ్వడమైనది. ఇ-వేలానికి సంబంధించిన వివరాలు, సహాయం, విధానం మరియు ఆన్‌లైన్ ట్రైనింగ్‌కు ఔత్సాహిక బిడ్డరుదారులు వీరిని సంప్రదించవచ్చు: **శ్రీ.మహమ్మద్ రహీస్-8124000030 / 6374845616,** మెసర్స్4 క్లోజర్: రేఖా, ఫోన్ నెం.8142000062, ఇ-మెయిల్: CholaAuctionLAP@chola.murugappa.com లో సంప్రదించాలి.
2) ఇ-వేలంలో పాల్గొనే క్రమానికి నియమ నిబంధనల తదుపరి వివరాలకు దయచేసి వెబ్‌సైట్‌ను దర్శించండి: https://bankauctions.in/ & https://cholamandalam.com/news/auction-notices
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్)రూల్స్, 2002లోని రూల్ 9(1)ప్రకారం చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకపు ప్రకటనగా కూడా దీనిని పరిగణించబడును.

తేదీ: 22-05-2025, ప్రదేశం: గుంటూరు, క్రిష్ణా & విజయవాడ — సం/- అధీకృత అధికారి, చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

దిగ్వేశ్‌పై ఓ మ్యాచ్ నిషేధం

లఖ్‌నవూ: లఖ్‌నవూ సూపర్‌జెయింట్స్ లెగ్‌స్పిన్నర్ దిగ్వేశ్ సింగ్ రాఠి ఒక మ్యాచ్ నిషేధానికి గురయ్యాడు. లఖ్‌నవూ ఆఖరి లీగ్ మ్యాచ్‌లో అతడు ఆడలేడు. సన్‌రైజర్స్‌తో మ్యాచ్ సందర్భంగా అభిషేక్ శర్మతో దిగ్వేశ్ ఘర్షణ పడ్డ సంగతి తెలిసిందే. ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించినందుకు మ్యాచ్ ఫీజులో 50 శాతం కోత పడటంతో పాటు.. మరో రెండు అయోగ్యత పాయింట్లు ఖాతాలో చేరాయి. ఈ టోర్నీలో అతడు ఇంతకుముందు రెండుసార్లు శిక్షకు గురయ్యాడు. మొత్తం అయోగ్యత పాయింట్లు అయిదుకు చేరడంతో దిగ్వేశ్‌పై ఓ మ్యాచ్ సస్పెన్షన్ తప్పలేదు. సన్‌రైజర్స్ ఓపెనర్ అభిషేక్‌ను ఔట్ చేసిన అనంతరం దిగ్వేశ్ 'నోట్‌బుక్ టిక్' సంబరాలు చేసుకోవడంతో గొడవ మొదలైంది. దిగ్వేశ్‌తో వాగ్వాదానికి దిగిన అభిషేక్‌కు మ్యాచ్ ఫీజులో 25 శాతం కోత పడింది. ఓ అయోగ్యత పాయింటు కూడా అతడి ఖాతాలో చేరింది.

భూసేకరణకు వ్యతిరేకంగా కదం తొక్కిన రైతులు

- మద్దతుగా నిలిచిన సిఐటియు, రైతు సంఘం నాయకులు

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం నియోజకవర్గంలో చేపట్టిన బలవంతపు భూసేకరణకు వ్యతిరేకంగా రైతన్నలు కదం తొక్కారు. హిందూపురం రూరల్ మండలం మలగూరు రెవెన్యూ పొలం పరిధిలో ఉన్న మలగూరు, చలివెందుల, రాచపల్లి, లేపాక్షి మండలం కొండూరు, సోమందేపల్లి మండలం నడింపల్లి తదితర గ్రామాల పరిధిలో దాదాపు 400 మంది రైతులకు చెందిన రెండు వేల ఎకరాల భూమిని భూ సేకరణ చట్టం ద్వారా సేకరించాలని అధికారులు చర్యలు తీసుకున్నారు. దీనిని వ్యతిరేకిస్తూ ఆయా గ్రామాల పరిధిలో ఉన్న రైతులు బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. రైతులు కార్యాలయంలోకి దూసుకు వెళ్లడానికి ప్రయత్నం చేయడంతో అధికారులు అడ్డుకున్నారు. రైతులు చేపట్టిన ఆందోళనకు సిఐటియు జిల్లా అధ్యక్షులు జెడ్ పి శ్రీనివాసులు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి జంగాలపల్లి పెద్దన్న, పట్టు రైతు సంఘం రాష్ట్ర నాయకులు ధనాపురం వెంకటరామిరెడ్డి, ఒపిడిఆర్ రాష్ట్ర నాయకులు శ్రీనివాసులు, జలసాధన సమితి జిల్లా నాయకులు చైతన్య గంగిరెడ్డి ఇతర ప్రజా సంఘాల నాయకులు మద్దతుగా నిలిచారు. ప్రభుత్వం చేపట్టిన భూ సర్వే నిలిపి వేయాలని, భూ సేకరణ చేపట్ట రాదని నినాదాలు చేస్తూ తహశీల్దార్ కార్యాలయంలోకి రైతులు దూసుకెళ్లారు.

దీంతో డిప్యూటీ తహశీల్దార్ మైనుద్దీన్, రైతులు, రైతు సంఘం నాయకుల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. అధికారులు మంగళవారం ఆయా గ్రామాల్లో చాటింపు వేసి రైతులు వారి పొలాలకు సంబంధించిన పాసుపుస్తకాలు, 1బి అడంగల్ ఇతర ధ్రువీకరణ పత్రాలు తీసుకురావాలని చెప్పారని ఎందుకని అడిగితే ఏ ఒక్కరు కూడా దానికి సమాధానం చెప్పడం లేదని, తహశీల్దార్ అయినా దీనికి సరైన సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. తహశీల్దార్ అందుబాటులో లేరని వినతి పత్రాన్ని తనకు ఇస్తే తహశీల్దార్ వచ్చిన అనంతరం చర్చించి రైతులకు న్యాయం చేస్తామని డిప్యూటీ తహశీల్దార్ రైతులకు సూచించారు. తహశీల్దార్ వచ్చేవరకు ఇక్కడి నుంచి కదిలే ప్రసక్తే లేదని రైతులు తేల్చి చెప్పి దాదాపు ఐదు గంటల పాటు కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు జెడ్ పి శ్రీనివాసులు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి జంగాలపల్లి పెద్దన్న, సిద్ధారెడ్డి, పట్టు రైతు సంఘం రాష్ట్ర నాయకులు ధనాపురం వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ... పంజాబ్ రైతులు చేసిన ఉద్యమ స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూసేకరణకు వ్యతిరేకంగా ఉద్యమిద్దామన్నారు. ఎమ్మెల్యే బాలకృష్ణ నియోజకవర్గంలో ఏడాదికి మూడు పంటలు పండే రెండు వేల ఎకరాల భూమిని ప్రభుత్వం భూ సేకరణ చట్టం అనే అస్త్రాన్ని ఉపయోగించి స్వాధీనం చేసుకోవడానికి చర్యలు తీసుకోవడం దుర్మార్గమన్నారు. పంటలు పండే భూములను లాక్కుంటే తాము ఎలా జీవనం చేయాలని రైతులు ప్రశ్నించారు. రైతులకు కనీస సమాచారం ఇవ్వకుండా ఎందుకు సర్వేలు చేస్తున్నారని నాయకులు ప్రశ్నించారు. చట్టాలను ఉల్లంఘించి బలవంతపు భూసేకరణ చేయడం ఎంతవరకు న్యాయమన్నారు. ఇప్పటివరకు భూ సేకరణ ద్వారా సేకరించిన భూముల్లో పరిశ్రమలను తీసుకురాలేని ప్రభుత్వం తాజాగా పరిశ్రమల పేరుతో భూములను తీసుకోవడానికి ఎలా ముందుకు వచ్చిందని ప్రశ్నించారు. మధ్యాహ్నం అయినప్పటికీ తహశీల్దార్ కార్యాలయానికి రాకపోవడంతో రైతులు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. చివరకు బాలయ్య పిఎ వీరయ్య రైతు నాయకులు, రైతులతో ఫోన్‌లో మాట్లాడారు. చిలమత్తూరులో సమస్య ఉండడంతో తహశీల్దార్ తోపాటు తాము ఇక్కడే ఉన్నామని రైతులకు జరిగిన అన్యాయంపై కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ కు వినతిని ఇచ్చి వెళితే పరిశీలన చేసి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

అయితే రైతులు తాము వినతిని ఇచ్చే ప్రసక్తే లేదని రెండు రోజుల్లో సమస్యను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించి అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఈ ఆందోళనలో సిఐటియు నాయకులు రాము, రాజప్ప, పట్టు రైతు సంఘం నాయకులు సోము కుమార్, చలివెందుల చిన్నారెడ్డి, రామ లింగారెడ్డి, వందలాది మంది రైతులు పాల్గొన్నారు.

'చంద్రబాబు'వి డైవర్షన్ పాలిటిక్స్

- ఎంపి మిథున్‌రెడ్డి

ప్రజాశక్తి -అనంతపురం ప్రతినిధి

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఎంపి మిథున్ రెడ్డి విమర్శించారు. ఈ మేరకు ఆయన ఉమ్మడి అనంతపురం జిల్లా వైసిపి ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొనేందుకు బుధవారం అనంతపురం విచ్చేశారు. స్థానిక అలెగ్జాండర్ హోటల్లో సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడారు.

చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజల దృష్టిని మళ్ళించేందుకే వైసిపి నాయకులపై తప్పుడు కేసులు పెడుతున్నారని ఆరోపించారు. ఎటువంటి ఆధారాలు లేకున్నా కట్టు కథలు అల్లి కక్షపూరితంగా మద్యం కేసులు పెడుతున్నారని విమర్శించారు. వైసిపి ప్రభుత్వం హయాంలో చేపట్టిన సంక్షేమ పథకాలకు మంగళం పాడుతున్నారన్నారు. ప్రజలకు మేలు చేసే విధంగా ఉన్న అన్నింటిని రద్దు చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపే వారిపై కేసులు పెట్టి గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఇదే పరిస్థితి కొనసాగితే ప్రజల్లో తిరుగుబాటు రాక తప్పదని హెచ్చరించారు.

అగ్ని ప్రమాదాల నివారణలో భాగస్వామ్యం

- ఫైర్ డిజి మాదిరెడ్డి ప్రతాప్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వేసవిలో అగ్నిప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున ప్రజలు అగ్ని ప్రమాదాల నివారణలో భాగస్వాములు కావాలని ఎపి రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక సేవలశాఖ డైరెక్టర్ జనరల్ మాదిరెడ్డి ప్రతాప్ కోరారు. విజయవాడలోని ఫైర్ డిజి కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పెద్ద నగరాల్లోని ఓల్డ్ సిటీల్లో అనుకోని అగ్ని ప్రమాదం సంభవిస్తే ప్రమాద స్థాయి ఎక్కువగా ఉండే అవకాశం ఉందన్నారు. రహదారులు ఇరుకుగా ఉండటం, షాపులపై అంతస్తుల్లో నివాసం ఉండటం, ఇలా పలు కారణాలు ఉంటున్నాయని తెలిపారు. రాష్ట్రంలో విజయవాడ, విశాఖ, తిరుపతి తదితర నగరాల్లో సైతం ఇటువంటి ప్రమాదాలకు ఆస్కారం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండటంతోపాటు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరారు. పాత భవనాల్లోని విద్యుత్ వైరింగ్, ప్రస్తుతం వాడుతున్న లోడ్‌ను తట్టుకునేలా మార్చుకోవడంతో విద్యుత్‌ఘాతాలకు ఆస్కారం లేకుండా ఉంటుందని చెప్పారు. నూతన భవనాల్లో, పాత భవనాల్లో ఎఫ్ఆర్ఎల్ఎస్ వైర్‌ను వాడటం వల్ల అధిక ప్రయోజనం ఉంటుందన్నారు. ప్రతి గదికి మైక్రో సర్క్యూట్ బ్రేకర్స్ (ఎంసిబి)లను ఏర్పాటు చేసుకోవాలని, ఎసిలను బిగించే సమయంలో వైర్ కెపాసిటీని పరిశీలించాలని, ప్రతి భవనానికి ఎర్తింగ్ చేసుకోవాలని కోరారు. విద్యుత్ ఘాతం లేక అగ్ని ప్రమాదం జరిగినప్పుడు ఎక్కువగా పొగ కమ్ముకోవడం వల్ల ప్రాణాపాయ స్థితికి చేరుకుంటామన్నారు. ప్రతి గృహంలో స్మోక్ మేనేజ్మెంట్‌లో భాగంగా స్మోక్ డిటెక్టర్, ఎగ్జాస్ట్ ఫ్యాన్‌లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. బ్రీతింగ్ బాల్కని ఏర్పాటు చేసుకుంటే అధిక ఫలితం ఉంటుందని చెప్పారు.

శ్రీకాకుళంలో ఓ షాపింగ్ మాల్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో అగ్నిమాపక సిబ్బంది లోపలకు వెల్లడానికే ఆరు గంటల సమయం పట్టిందని చెప్పారు. ఇటువంటి పరిస్థితులు ఇతర ప్రాంతాల్లో తలెత్తకుండా ప్రతి అపార్ట్‌మెంట్‌కు ఎన్‌ఒసి మంజూరు చేసే సమయంలోనే అన్ని ఏర్పాట్లు పరిశీలిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో అగ్నిమాపకశాఖ డైరెక్టర్ డి మురళీమోహన్, అడిషినల్ డైరెక్టర్ టి ఉదయ్‌కుమార్, అసిస్టెంట్ డిస్ట్రిక్ ఫైర్ అధికారి కె వినయ్ తదితరులు పాల్గొన్నారు.

24న టెస్టు కెప్టెన్ ఎంపిక

ముంబయి : టీమ్ ఇండియా జూన్ 20నుంచి ఇంగ్లండ్‌లో పర్యటించనుంది. ఈ పర్యటనలో అక్కడ ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్ ఆడనుంది. దీనికి సంబంధించి భారత జట్టును, నాయకుడ్ని ఈ నెల 24న ఎంపిక చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. శనివారం సెలక్షన్ కమిటీ సమావేశం అనంతరం దీనిపై ప్రకటన వెలువడే అవకాశం ఉంది. కొద్ది రోజుల క్రితమే రోహిత్‌శర్మ టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. అప్పటినుంచి నూతన టెస్ట్ కెప్టెన్ ఎంపికకు సంబంధించి పలువురి పేర్లు తెరపైకి వస్తున్నాయి. వీరిలో శుభ్‌మన్ గిల్, జస్ప్రీత్ బుమ్రా , రిషభ్ పంత్ పేర్లు ఎక్కువగా వార్తల్లో నిలిచాయి. అయితే వీరిలో బుమ్రా కెప్టెన్సీ రేసు నుంచి తప్పుకొన్నట్లు సమాచారం. అతడు కొన్ని మ్యాచ్‌లు మాత్రమే ఆడనున్న నేపథ్యంలో సారథ్య బాధ్యతలు దక్కడం అనుమానమే. భారత టెస్టు జట్టులో శుభ్‌మన్ గిల్ స్థానం ఇంకా సుస్థిరం కాలేదు. ఈ నేపథ్యంలో అతడికి సారథ్య బాధ్యతలు అప్పగించడంపై సెలక్టర్లలో ఒకరు అభ్యంతరం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. మొదట అతడికి వైస్ కెప్టెన్‌గా బాధ్యతలు అప్పగిస్తే మేలని అభిప్రాయపడినట్లు సమాచారం. ఏది ఏమైనా బిసిసిఐ నుంచి అధికారిక ప్రకటన వస్తేనే ఈ ఊహాగానాలకు తెరపడుతుంది.

సాకర్ చరిత్రలో హైదరాబాద్‌కు ప్రత్యేక స్థానం

- భారత ఫుట్‌బాల్ దిగ్గజం నయీముద్దీన్

హైదరాబాద్ : సాకర్ చరిత్రలో హైదరాబాద్‌కు ప్రత్యేక స్థానం ఉందని భారత ఫుట్‌బాల్ దిగ్గజం, మాజీ కెప్టెన్ సయ్యద్ నయీముద్దీన్ అన్నాడు. ద్రోణచార్య, అర్జున రెండు క్రీడా అవార్డులను పొందిన ఏకైక క్రీడాకారుడు నయీముద్దీన్‌ను బుధవారం ఎల్బీ స్టేడియంలోని ఫతే మైదాన క్లబ్‌లో జీఎం పెంటయ్య ఫుట్‌బాల్ అకాడమీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నయీముద్దీన మాట్లాడుతూ 1950 నుంచి 1970వ దశకంలో హైదరాబాద్ నుంచి ఎందరో గొప్ప ఫుట్‌బాలర్లు భారత జట్టుకు ఆడారు. భారత ఫుట్‌బాల్‌కు అదొక స్వర్ణ యుగమని చెప్పాడు.

కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్
Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS + DEPOSITS Translating Dreams into Reality
76-14-95/11, 1వ అంతస్తు, ఆర్.టి.సి వర్క్‌షాప్ రోడ్డు, భవానీపురం, గొల్లపూడి, విజయవాడ-520012.
Ph: 0866-2975223, 7625079223. Email: gollapudi@canfinhomes.com.

ఉద్దేశించిన అమ్మకం నోటీసు
రూల్ 8 (6) క్రింద సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002

టూ,
1. శ్రీ షైకు రామ్ ప్రసాద్ (ఋణగ్రహీత 1), తండ్రి: షైకు వెంకటేశ్వర రావు, ఫ్లాట్ నెం.జిఎఫ్-2, గ్రౌండ్ ఫ్లోర్, యనమలకుదురు గ్రామం, కృష్ణాజిల్లా-520007. **2. శ్రీమతి షైకు శిరీష (ఋణగ్రహీత 2),** భర్త: షైకు రామ్ ప్రసాద్, ఫ్లాట్ నెం.జిఎఫ్-2, గ్రౌండ్ ఫ్లోర్, యనమలకుదురు గ్రామం, కృష్ణాజిల్లా-520007. **3. శ్రీమతి షైకు నాగలక్ష్మి (హామీదారు),** తండ్రి: షైకు వెంకటేశ్వర రావు, డోర్ నెం.22-158, డి.సి.ఎం చర్చి దగ్గర, యనమలకుదురు గ్రామం, కృష్ణాజిల్లా-520007.

మీలో నెం.1 & 2 మా బ్రాంచి నుండి మీలో నెం. 1కి చెందిన క్రింది ఆస్తికి సంబంధించిన తనఖా భద్రతకు వ్యతిరేకంగా లోన్స్ ను పొందారు. ఖాతా **ది. 29-01-2025న ఎన్.పి.ఎ.** గా వర్గికరించబడింది మరియు ఆ తర్వాత **ది. 03-02-2025 నాటి డిమాండ్ నోటీసు** ద్వారా బకాయి ఉన్న మొత్తాన్ని చెల్లించాల్సిందిగా మిమ్మల్ని పిలిచారు.

తనఖా ఉంచిన స్థిరాస్తి వివరములు
1) కృష్ణాజిల్లా, విజయవాడ సబ్ డివిజన్, యనమలకుదురు గ్రామం, ఆర్.ఎస్.నెం.15/1లో "రేణుకా నిలయం" అనే పేరుతో ఉన్న అపార్ట్‌మెంట్ యొక్క గ్రౌండ్ ఫ్లోర్‌లో 164-11 చదరపు గజాలు లేదా 137-217 చదరపు మీటర్ల విస్తీర్ణంలో గల ఫ్లాట్ నెం. జి.ఎఫ్-2కు **హద్దులు: తూర్పు:** పంచాయతీ బజార్, **దక్షిణం:** ఎం. మోహన రావు గారి ఆస్తి, **పడమర:** ఎం. చంద్రశేఖర రావు మరియు ఇతరుల ఆస్తి, **ఉత్తరం:** ఆర్. సుబ్బారావు గారి ఆస్తి.
2) "రేణుకా నిలయం", గ్రౌండ్ ఫ్లోర్‌లో 19-85 చదరపు గజాలు లేదా 16.597 చదరపు మీటర్ల విస్తీర్ణంలో అవిభక్త, పేర్కొనబడని వాటా, ప్లింత్ ఏరియా 565 చదరపు అడుగులు, కామన్ ఏరియా 80 చదరపు అడుగులు, బాల్కనీ 57 చదరపు అడుగులు, మరియు పార్కింగ్ 30 చదరపు అడుగులు, అన్ని సౌకర్యాలు మరియు సులభ హక్కులతో గల ఫ్లాట్ నెం. జి.ఎఫ్-2కు **హద్దులు: తూర్పు:** కామన్ కారిడార్, మెట్లు & లిఫ్ట్, **దక్షిణం:** శూన్యాకాశము, **పడమర:** శూన్యాకాశము, **ఉత్తరం:** శూన్యాకాశము.

సదరు మొత్తం బ్యాంక్‌కు చెల్లించడంలో విఫలమైనారు. కావున బ్యాంక్ యొక్క అధీకృత అధికారి దిగువ వివరించిన ఆస్తిని సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (4) రూల్ 8 మరియు 9 క్రింద సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ప్రకారం స్వాధీనం చేసుకోవడం జరిగినది.

బ్యాంక్ వారు దిగువ ఆస్తిని అమ్మి తమకు రావలసిన మొత్తం **ది.03-02-2025 నాటికి లోన్ అకౌంట్ నందు బకాయి రూ. 24,33,492/- (అక్షరాలా ఇరవై నాలుగు లక్షల ముప్పై మూడు వేల నాలుగు వందల తొంభై రెండు రూపాయలు మాత్రమే)** మరియు సదరు మొత్తముపై వడ్డీ, ఇతర ఖర్చులు మరియు ఛార్జీలతో సహా రాబట్టుకొనెదరు. స్వాధీనత నోటీసును రిజిస్టర్ పోస్టు ద్వారా ఋణగ్రహీతల చివరి చిరునామాకు పంపడం జరిగినది. నోటీసు ధృవీకరించబడలేదు. కావున ఈ పత్రిక ప్రకటన ప్రచురించబడుతుంది.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 9(1) క్రింద రూల్ 8 (6) తో చదవబడే ఇదే చివరి నోటీసుగా పరిగణించబడుతుంది. ఈ నోటీసు తేది నుండి 30 రోజుల వ్యవధిలో మొత్తం బకాయిని చెల్లించడానికి మిమ్మల్ని అనుమతిస్తుంది. ఇందులో విఫలమైన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క నిబంధనల ప్రకారం బకాయిని తిరిగి రాబట్టుకొనుటకు వేలం తేదిని నిర్ణయించడం, వేలం నోటీసును ప్రచురించడం మరియు స్థిరమైన సురక్షిత ఆస్తిని విక్రయించడం జరుగుతుంది.

తేది: 21-05-2025 **అధీకృత అధికారి**
ప్రదేశము: గొల్లపూడి **కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్**

కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్
మీ కుటుంబ బ్యాంక్, భారతదేశం అంతటా

అసెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, 1వ అంతస్తు, ప్లాట్ నెం. 50, శ్రీనగర్ కాలనీ, బంజారాహిల్స్, రోడ్ నెం. 3, హైదరాబాద్-500073.
ఫోన్: 040-23755686/040-23745686 ఇ-మెయిల్: hyd.arm@ktkbank.com వెబ్‌సైట్: www.karnatakabank.com CIN: L85110KA1924PLC001128

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ... **కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్** ...

కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్, అనంతపూర్ బ్రాంచ్

1) మెస్సర్స్ జెబికె కన్‌స్ట్రక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, ... 6) శ్రీ వాక సుబ్బా రెడ్డి తండ్రి వాక కోటి రెడ్డి, చిరునామా: కరాఫ్ ఐబిఎల్ సిపిఎల్, ఫ్లాట్ నెం. 502, రాజహంస ప్యాలెస్ అపార్ట్‌మెంట్స్, ఆర్టిసి బస్టాండ్ దగ్గర, అనంతపూర్-515001, ఆంధ్రప్రదేశ్ ఇంకా ఇక్కడ కూడా ఉప్పలపాడు గ్రా॥, న్యూజెన్‌ప్ల మండలం, గుంటూరు-522613, ఆంధ్రప్రదేశ్, **7) మదన్ మోహన్ రెడ్డి యు, తండ్రి శ్రీ ఉమ్మడి రామి రెడ్డి, 8) శ్రీమతి ఉమ్మడి శకుంతలమ్మ భర్త శ్రీ ఉమ్మడి రామి రెడ్డి, 9) శ్రీ ఉమ్మడి నాగసుందర్ రెడ్డి తండ్రి ఉమ్మడి రామి రెడ్డి & 10) శ్రీ ఉమ్మడి విజయ్ భాస్కర్ రెడ్డి తండ్రి శ్రీ ఉమ్మడి రామి రెడ్డి,** (క్ర.సం. 7), 8), 9) ల చిరునామా: డి.నెం. 1-16, ఎ నారాయణపురం గ్రా॥, అనంతపురం మం॥-515004, ఆంధ్రప్రదేశ్ మరియు క్ర.సం. 10) చిరునామా: డి.నెం. 1-16, ఎ నారాయణపురం గ్రా॥, అనంతపురం మం॥-515004, ఆంధ్రప్రదేశ్. **డిమాండ్ నోటీసు తేది: 26.11.2024. డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం: రూ. 3,97,10,355.85 (రూపాయలు మూడు కోట్ల తొంభై ఏడు లక్షల పది వేల మూడు వందల యాభై ఐదు మరియు పైసలు ఎనభై ఐదు మాత్రమే)** ఈ క్రింది విధంగా ఉంది.

స్వభావం & ఖాతా నెం	రావలసిన బకాయి (రూ.)	వడ్డీ రేటు (నెలవారీ చక్ర వడ్డీ)	వడ్డీతో లెక్కించిన తేదీ వరకు	వడ్డీ కలుపుకోవలసిన తేదీ నుండి
PSOD A/c No. 0257000600184001	3,48,20,452.65	11.34%	31.10.2024	01.11.2024
PS Term Loan A/c No. 0257001800059001	48,89,903.20	9.25%	10.11.2024	11.11.2024
మొత్తం	3,97,10,355.85			

స్వాధీనం తీసుకున్న తేది: **20.05.2025,** స్వాధీనతా తేదీ నాటికి బకాయి మొత్తం: రూ. **5,18,83,726.39** (రూపాయలు ఐదు కోట్ల పద్దెనిమిది లక్షల ఎనభై మూడు వేల ఏడు వందల ఇరవై ఆరు మరియు పైసలు ముప్పై తొమ్మిది మాత్రమే).

స్వభావం & ఖాతా నెం	రావలసిన బకాయి (రూ.)	వడ్డీ కలుపుకోవలసిన తేదీ నుండి
PSOD A/c No. 0257000600184001	4,67,54,570.15	01.05.2025
PSOD Term Loan A/c No. 0257001800059001	51,29,156.24	11.05.2025
మొత్తం	5,18,83,726.39	

\+ వ్యయాలు.

స్థిరాస్తి వివరణ
శ్రీ వాక సుబ్బా రెడ్డి మరియు శ్రీ రవికుమార్ రెడ్డి కి చెందిన ఆస్తి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, గుంటూరు జిల్లా, నరసరావుపేట మున్సిపాలిటీ, ప్రకాష్ నగర్, బస్టాండ్ నుండి రైల్వే స్టేషన్ పోవు రోడ్డు, స్వామి రెసిడెన్షియల్ స్కూల్ ఎదురుగా, డి.నెం. 340/3బి (పాతది), టి ఎస్ నెంలు. 2472ఎ & 2272/ఎ, వార్డు నంబర్లు 4 (పాతది) & 9 (కొత్తది), అసెస్‌మెంట్ నెం. 3304, డోర్ నెం. 12-14-19 గల నివాస ఖాళీ స్థలం యావదాస్తి. **ఆస్తి సరిహద్దులు: తూర్పు:** కన్నెకంటి రంగమల్ల చారి ఇల్లు మరియు కార్యనిర్వాహకుల సొంత గోడ-68'-00", **పడమర:** జొన్నలగడ్డ ఎలిజబెత్ మొ॥గు॥ వారి ఇల్లు మరియు వి. శ్రీనివాస రెడ్డి ఆస్తి-84'-00", **ఉత్తరం:** మున్సిపల్ రోడ్డు-54'-00" మరియు **దక్షిణం:** మీర మొహిద్దీన్ ఆస్తి-54'-00". **లొకేషన్: అక్షాంశము & రేఖాంశము: 16°229863' N & 80°042178' E.**

...

గమనిక 2: రూ. 250.00 లక్షల పరిమితితో బ్యాంక్ గ్యారెంటి సౌకర్యం క్రింద కంటింజెంట్ బాధ్యత కలిగి ఉంది. అటువంటి బ్యాంక్ గ్యారెంటీలను ఇన్‌వోకేషన్ చేసిన సందర్భంలో బకాయిల రికవరీ కోసం తగిన రికవరీ చర్య/చట్టపరమైన చర్యలను ప్రారంభించే హక్కు బ్యాంక్ కలిగి ఉంది.

కాని ఋణగ్రహీతలు, తనఖాదారులు మరియు కో-ఆబ్లిగెంట్స్/హామీదారులు ఋణబకాయి తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్ యొక్క రూల్ 8 & 9తో చదవబడే సదరు యాక్ట్ యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ ఈ క్రింది సంతకముదారు పైన తెలిపిన ఆస్తులను పైన పేర్కొనబడిన తేదీలలో స్వాధీనము చేసుకోవడమైనదని ఋణగ్రహీతలు, తనఖాదారులు, కో-ఆబ్లిగెంట్స్/హామీదారులు ప్రజానీకానికి తెలియజేయడమైనది.

కావున ప్రత్యేకించి ఋణగ్రహీతలను, తనఖాదారులను, కో-ఆబ్లిగెంట్స్/హామీదారులను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు, ఒకవేళ జరిపినట్లయితే **కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్** వారికి చెందవలసిన పైన పేర్కొనబడిన బకాయి మొత్తం బ్యాంకు యొక్క ఛార్జీకి లోబడి ఉండునని తెలియజేయడమైనది. **(సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యత కొరకు చట్టములోని సెక్షన్ 13 సబ్-సెక్షన్ (8)ని గమనించవలసిందిగా ఋణగ్రహీతలను & హామీదారులను కోరడమైనది).**

ప్రదేశం: నరసరావుపేట మున్సిపాలిటీ, సం/- ఛీఫ్ మేనేజర్/అధీకృత అధికారి
తేది: 20.05.2025 కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్

HDFC BANK We understand your world
హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంక్ లిమిటెడ్
హెడ్ ఆఫీస్ : హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంక్ హౌస్, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ ప్యారెల్ (వెస్ట్), ముంబాయి, మహారాష్ట్ర-400013.
బ్రాంచ్ ఆఫీస్ : హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంక్ లిమిటెడ్., 50-96-5, ప్లాట్ నెం.75, సీతమ్మధార, పాత ఎస్.బి.హెచ్ ఎదురుగా, విశాఖపట్నం-530013.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు) (రూల్ 8(1))

...

పడమర : 30 అ॥ల వెడల్పు పంచాయితీ రోడ్డు - 106.6 అ॥లు, **దక్షిణం :** సింగరాచార్యులు గారి ప్లాట్ నెం.33 - 75.0 అ॥లు, **ఉత్తరం :** ప్లాట్ నెం.36 లోని విజయ సాయి ప్లాజా యొక్క ప్రహరీ గోడ - 75.0 అ॥లు.

షెడ్యూల్-బి : ఆంధ్రప్రదేశ్-521108, కృష్ణా జిల్లా, విజయవాడ, రామవరప్పాడు గ్రామం మరియు పంచాయితీ, ఆయుష్ హాస్పిటల్ దగ్గర, కరెన్సీ నగర్, డోర్ నెం.2-132, ప్లాట్ నెం.34 & 35, ఎల్.పి.నెం.337/80, లే-అవుట్ నెం.10492/1980/డి, ఆర్ ఎస్ నెం. 133/1 లోని "రాజ్ రెసిడెన్సీ" యొక్క నాల్గవ అంతస్తులోని ఫ్లాట్ నెం.401 నివాసయోగ్యమైన ఫ్లాట్. విస్తీర్ణం 1204 చ॥అ॥లు (కామన్ ఏరియా 135 చ॥అ॥లు మరియు 106 చ॥అ॥లు కార్ పార్కింగ్‌తో కలిపి) శ్రీ వేమిరెడ్డి రాజా రమేష్ రెడ్డి గారి పేరున కలదు. (దస్తావేజు నెం.5258/2016, తేది.07.10.2016, ఎస్ఆర్ఓ గుణదల) దస్తావేజు ప్రకారం హద్దులు : ఉత్తరం : లిఫ్ట్ మరియు ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, తూర్పు : కామన్ కారిడార్ & మెట్లు, పడమర : ఓపెన్ టు స్కై.
షెడ్యూల్-బి : పుస్తక ఋణములు & రావలసినవి మరియు నిల్వలు.

తేది : 20.05.2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర
बैंक ऑफ महाराष्ट्र Bank of Maharashtra भारत सरकार का उद्यम
గుంటూరు శాఖ: 4/14, 4వ లేన్, బ్రోడిపేట్, గుంటూరు-522 002.
Phone No.: 0863-2230527, 2337471
E-mail: bom411@mahabank.co.in, brmgr411@mahabank.co.in

డిమాండ్ నోటీసు

(ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్, 2002 యొక్క రూల్ 3(1)తో చదువబడే ది సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సార్ఫసీ యాక్ట్) యొక్క సెక్షన్ 13(2) క్రింద)
దిగువ ఋణగ్రహీత యొక్క ఖాతాలు బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, రాజమండ్రి శాఖతో ఎన్‌పిఏగా వర్గీకరించబడినవి, దిగువ పేర్కొన్న తేదీలలో షార్ఫసీ యాక్ట్ యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసును బ్యాంకు జారీచేసింది. బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, గుంటూరు శాఖతోగల దిగువ ఋణగ్రహీత ఖాతాలు, ఎన్‌పిఏగా వర్గీకరించబడినది. దిగువ పేర్కొన్న తేదీలలో సార్ఫసీ యాక్ట్ యొక్క సెక్షన్ 13(2) క్రింద బ్యాంకు నోటీసు జారీచేసింది. సంబంధితులందరికీ ఈ బహిరంగ ప్రకటన ఒక సమాచార ప్రచురణగా భావించగలరు. దిగువ పేర్కొన్న ఋణగ్రహీత/హామీదారులును సంబంధిత వ్యక్తుల ద్వారా నిర్వహించిన పత్రాలు/ఋణం/ఇతర ఒప్పందాలు క్రింద చెల్లించు తేదీ వరకు, కాంట్రాక్చువల్ రేటున తదుపరి వడ్డీతోపాటు సదరు తేదీన దిగువ పేర్కొన్న బకాయి మొత్తాలను డిమాండ్ నోటీసు తేదీ నుండి 60 రోజుల్లోగా బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, గుంటూరు శాఖకు చెల్లించవలసిందిగా కోరబడినది. ఋణగ్రహీతల బాధ్యలు కొరకు హామీగా దిగువ చెప్పిన ఒప్పందాలు మరియు పత్రాలు, వారి పేర్లకు ఎదురుగా చూపిన సదరు ఆస్తులు బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, గుంటూరు శాఖ కు చార్జ్‌చేయబడినవి.

క్ర సం.	బ్రాంచి పేరు/ఋణగ్రహీత/హామీదారు పేరు & చిరునామా	14.05.2025 నాటికి ప్రస్తుత బకాయి మొత్తాలు
1	బ్రాంచి : గుంటూరు., 1. మెసర్స్ జిఎన్ కోస్టల్ మైన్స్ & మినెరల్స్ ఇండస్ట్రీస్, ప్లాట్ నం.185, శ్రీ ప్రగతి లెజెండ్ శ్రీ సిటి, రోడ్ నం.2, పునడిపాడు, విజయవాడ-520 007. 2) శ్రీ గోవింద చారి జ్ఞానేశ్వరపు (పార్ట్‌నర్/ హామీదారు/ తాకట్టుదారు)-ప్రతినిధియైన కీ॥శే॥ల దీని చట్టబద్ధ వారసులు, ప్లాట్ నం.185, శ్రీ ప్రగతి లెజెండ్ శ్రీసిటి, రోడ్ నం.2, పునడిపాడు, విజయవాడ-520 007. 3) శ్రీమతి జ్ఞానేశ్వరపు లక్ష్మి (పార్ట్‌నర్/ హామీదారు), ప్లాట్ నం.185, శ్రీ ప్రగతి లెజెండ్ శ్రీ సిటి, రోడ్ నం.2, పునడిపాడు, విజయవాడ-520 007.	రూ.2,94,52,688/- (రెండు కోట్ల తొంబై నాలుగు లక్షల యాభై రెండు వేల ఆరు వందల ఎనభై ఎనిమిది రూపాయలు మాత్రమే) ప్లస్ 15.05.2025 నుండి వర్తించబడు రేటున వర్తించు లెక్కించని వడ్డీ/ తదుపరి వడ్డీ ప్లస్ ఖర్చులు & ఇతర వ్యయాలు మొ॥నవి.

సిసి: 285.00 లక్షలు (రెండు కోట్ల ఎనభై ఐదు లక్షలు మాత్రమే) | డిమాండ్ నోటీసు తేది: 14.05.2025 | ఎన్‌పిఏ తేది: 31.03.2025

ప్రైమరీ సెక్యూరిటీ: స్టాక్ & బుక్ డెట్స్ యొక్క హైపోతికేషన్.
కొల్లెటరల్ సెక్యూరిటీ: స్థిరాస్తుల యొక్క ఈక్విటేబుల్ తాకట్టు.
హైపోతికేషన్: (ఎ) చార్జి స్వభావం: మెసర్స్ జిఎన్ కోస్టల్ మైన్స్ & మినెరల్స్ ఇండస్ట్రీస్ ప్రతినిధి: శ్రీ జ్ఞానేశ్వరపు గోవింద చారి (బి) చార్జి స్వభావం: హైపోతికేషన్ (సి) సెక్యూరిటీ వివరణ: స్టాక్ & బుక్ డెట్స్. (డి) సెర్సాయి అసెట్ ఐడి: 200079900231.
తాకట్టు: (ఎ) ఎగ్జిక్యూటంట్ పేరు: శ్రీ జ్ఞానేశ్వరపు గోవింద చారి (బి) చార్జి స్వభావం: ఈక్విటేబుల్ తాకట్టు, (సి) సెక్యూరి వివరణ:
పల్నాడు జిల్లా, నరసారావుపేట్ సబ్ డిస్ట్రిక్ట్, యాల్లమంద గ్రామ శివారు, గురువయ్యపాలెం గ్రామ పంచాయతి పరిధుల్లో యాల్లమంద గ్రామ డోర్ నం.401/4, విస్తీర్ణం ఎక.28.80సెంట్లునకుగాను ఎక.0.41సెంట్లలో విడదీసి ప్లాట్లుగా విభజించి ఏదైతే ప్లాట్ నం.2, విస్తీర్ణం 237చ.గ.లు లేదా 198.15 చ.మీ. యొక్క ల్యాండ్ యొక్క మొత్తం భాగం. సరిహద్దులు: ఉత్తరం: తన్నీరు శ్రీనివాస రావుకు చెందిన ఆస్తి-40'అ.లు, దక్షిణం: ...

తేది: 21.05.2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: విజయవాడ. బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, గుంటూరు శాఖ, విజయవాడ జోన్.

బాను ముస్తాక్ 'హార్ట్‌లాంప్'కు బుకర్‌ప్రైజ్

అట్టడుగు వర్గాల గొంతుగా బాను రచనలు

లండన్ : ప్రముఖ న్యాయవాది, హక్కుల కార్యకర్త, రచయిత్రి బాను ముస్తాక్ రచించిన చిన్నకథల సంకలనం 'హార్ట్‌లాంప్' ప్రతిష్టాత్మకమైన అంతర్జాతీయ బుకర్ ప్రైజ్ గెలుచుకుంది. ఈ బహుమతి గెలుచుకున్న తొలి కన్నడ పుస్తకంగా నిలిచింది. టేట్ మోడరన్‌లో ఈ బహుమతిని మంగళవారం అందుకున్నారు. కుటుంబం, సమాజ ఉద్రిక్తతలను "చమత్కారమైన, స్పష్టమైన, వ్యావహారిక, హృదయాన్ని కదిలించే, ఉత్తేజపరిచే" రూపంలో రాసిన ముస్తాక్ శైలి న్యాయనిర్ణేతలను ఆకర్షించింది. ఈ పుస్తకాన్ని ఆంగ్లంలోకి అనువదించిన రచయిత దీపా భస్తితో కలిసి ఈ బహుమతిని అందుకున్నారు. బాను ముస్తాక్ 1990 నుంచి 2023 మధ్య రాసిన 12 హృదయ విదారక కథలు ఆమె [illegible] కర్ణాటకలోని ముస్లిం మహిళల కష్టాలను చిత్రీకరిస్తాయి. మహిళల హక్కులను సమర్థించడం, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, ముఖ్యంగా ముస్లిం మహిళలు ఎదుర్కొంటున్న పోరాటానికి ప్రతీకగా ముస్తాక్ ఉన్నారు. బహుమతి ప్రదాన సభలో ఆమె మాట్లాడుతూ "ఏ కథ కూడా చిన్నది కాదనే నమ్మకం నుండి ఈ పుస్తకం పుట్టింది, మానవ అనుభవాల వస్త్రంలో ప్రతి దారం మొత్తం బరువును కలిగి ఉంటుంది" అని ముస్తాక్ అన్నారు. "మనల్ని తరచూ విభజించడానికి ప్రయత్నించే ప్రపంచంలో, సాహిత్యం మనం ఒకరి మనస్సులలో ఒకరు జీవించగలిగే

బుకర్ ప్రైజ్‌తో బానుముస్తాక్, దీపా భస్తి

చివరి పవిత్ర ప్రదేశాలలో ఒకటిగా మిగిలిపోయింది, కొన్ని పేజీల మాత్రమే" అని పేర్కొన్నారు. తన అందమైన భాషకు ఇది ఎంత అందమైన విజయం అని దీపా భస్తి పేర్కొన్నారు. బహుమతిగా 50 వేల పౌండ్ల రచయిత, అనువాదకులకు లభించింది.

1954లో జన్మించిన బాను కర్ణాటకలోని ముస్లిం ఎక్కువగా నివసించే చిన్న పట్టణంలో చదువుకున్నారు. ఆమె పాఠశాలలో ఉన్నప్పుడే కన్నడలో సృజనాత్మక రచనలు చేయడం ప్రారంభించారు. జర్నలిస్టుగా, న్యాయవాదిగా తన సేవలందించారు. ఆమె రచనలలో కొన్ని కర్ణాటక సాహిత్య అకాడమీ అవార్డు, దాన చింతామణి అత్తిమబ్బే అవార్డుతో సహా ప్రతిష్టాత్మక స్థానిక, జాతీయ అవార్డులను గెలుచుకున్నాయి. 2024లో, ఆమె ఐదు చిన్న కథల సంకలనాల అనువాద ఆంగ్ల సంకలనం, హసీనా, ఇతర కథలు పెన్ అనువాద బహుమతిని గెలుచుకున్నాయి. ఆమె రచనలలో హెజ్జె మూడిద హాది (1990), బెంకి మలే (1999), ఎదెయ హనతే (2004), సఫీర (2006), హసీనా మత్తు ఇతర కథలు (2015), హెన్ను హద్దిన స్వయంవర (2022) ఉన్నాయి.

మతోన్మాదానికి వ్యతిరేకంగా రచనలు చేసిన ఆమె భౌతిక దాడులను కూడా ఎదుర్కొన్నారు. ఆమె రచనలు స్త్రీలు, అట్టడుగు వర్గాల గొంతుకను వినిపిస్తాయి. బుకర్‌ప్రైజ్ గెలుచుకున్న ముస్తాక్‌కు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య అభినందనలు తెలిపారు. ఇది మొత్తం కన్నడ సమాజానికి ఒక వేడుక అని అన్నారు. ముస్తాక్ కన్నడ జెండాను అంతర్జాతీయ వేదికపై ఎగురవేశారని అన్నారు.

ప్రభుత్వ లాంఛనాలతో జయంత్ నార్లికర్ అంత్యక్రియలు

పూణే : ప్రఖ్యాత ఖగోళ శాస్త్రవేత్త డాక్టర్ జయంత్ నార్లికర్ అంత్యక్రియలు బుధవారం పూణేలో ప్రభుత్వ లాంఛనాలతో జరిగాయి. నగరంలోని వైకుంఠ ఎలక్ట్రిక్ శ్మశానవాటికలో కుటుంబ సభ్యులు నార్లికర్ అంత్యక్రియలను నిర్వహించారు. అంతకుముందు నార్లికర్ భౌతికకాయానికి ప్రముఖులు, విద్యార్థులు, సాధారణ ప్రజలు పెద్ద సంఖ్యలో తుది నివాళు లర్పించారు. పూణేలో నార్లికర్ స్థాపించిన ఇంటర్ యూనివర్సిటీ సెంటర్ ఫర్ ఆస్ట్రానమీ అండ్ ఆస్ట్రోఫిజిక్స్ (ఐయుసిఎఎ)తోపాటు సమీపంలోని నేషనల్ సెంటర్ ఫర్ రేడియో ఆస్ట్రోఫిజిక్స్ (ఎన్‌సిఆర్ఎ), సావిత్రిబాయి పూలే విశ్వవిద్యాలయం, ఇతర సంస్థల నుంచి విద్యార్థులు, ఉపాధ్యాయులు, పరిశోధకులు నార్లికర్‌కు తుది నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

జస్టిస్ వర్మపై ఎఫ్ఐఆర్ నమోదు పిటిషన్ తిరస్కరణ

న్యూఢిల్లీ : జస్టిస్ యశ్వంత్ వర్మ అధికారిక నివాసంలో నోట్లకట్టలు దొరికిన ఘటనకు సంబంధించి ఆయనపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు బుధవారం తిరస్కరించింది. జస్టిస్ వర్మపై అంతర్గత విచారణ నివేదికపై తగిన చర్య కోసం రాష్ట్రపతి, ప్రధానమంత్రికి ఈ నెల 8న సమాచారం పంపిన విషయాన్ని జస్టిస్ ఎఎస్ ఓకా నేతృత్వంలోని ధర్మాసనం పిటిషనర్‌కు గుర్తుచేసింది. నగదు దొరికిన తరువాత జస్టిస్ వర్మపై ఎలాంటి ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడాన్ని, క్రిమినల్ చట్టం అమలు చేయకపోవడాన్ని ప్రశ్నిస్తూ న్యాయవాది మాథ్యూస్ జె నెడుంపారా పిటిషన్ దాఖలు చేశారు.

వైవాహిక బంధంలో అత్యాచారమనే భావనను చట్టం గుర్తించదు !

- ఢిల్లీ హైకోర్టు వ్యాఖ్యలు

న్యూఢిల్లీ : వైవాహిక బంధంలో అత్యాచారమనే భావనను చట్టం గుర్తించడం లేదని పేర్కొంటూ ఢిల్లీ హైకోర్టు, తన భార్యతో అసహజ శృంగారం జరిపిన భర్తపై నమోదైన కేసును కొట్టివేసింది. ఐపిసి సెక్షన్ 377ను వైవాహిక బంధంలో ముఖ్యంగా భాగస్వామి అంగీకారం లోపించిందనే ఆరోపణలు వున్నప్పుడు వర్తింప చేయలేమని పేర్కొంది. భార్యతో అసహజ శృంగారం నెరపినందుకు సెక్షన్ 377 కింద ఆ భర్తపై అభియోగాలు మోపాలని ట్రయల్ కోర్టు ఆదేశించింది. దానిపై ఆ వ్యక్తి ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. ఆ పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ స్వర్ణకాంత శర్మ పై వ్యాఖ్యలు చేసి కేసును కొట్టివేశారు.

వక్ఫ్ బోర్డుల్లో ముస్లిమేతరులు వుంటారు!

- లౌకిక విధులనే నిర్వహిస్తారు
- సుప్రీం కోర్టులో కేంద్ర ప్రభుత్వం వాదనలు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

వక్ఫ్ బోర్డుల్లో ముస్లిమేతరులు వుంటారని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. వైవిధ్యతను పెంపొందించడం కోసమే వక్ఫ్ బోర్డుల్లో ముస్లిమేతరులను చేరుస్తున్నామని, ఈ వక్ఫ్ బోర్డులు లౌకిక విధులను నిర్వహిస్తాయని, అందువల్ల ముస్లిమేతరులతో సహా ఎవరి పనితీరు ప్రభావితం కాదని పేర్కొంది. వక్ఫ్ బోర్డులలో ముస్లిమేతరులను చేర్చడాన్ని అనుమతిస్తామని, అది కూడా ఇద్దరికే పరిమితం చేశామని స్పష్టం చేసింది. దీనివల్ల వక్ఫ్ అడ్మినిస్ట్రేషన్ ఇస్లామిక్ స్వభావం విషయంలో రాజీ పడకుండా సమతూకంతో కూడిన పారదర్శక పాలనకు హామీ కల్పించబడుతుందని కేంద్రం పేర్కొంది. ఈ చట్టాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై బుధవారం కూడా విచారణ కొనసాగింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా కేంద్రం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. ప్రజల ఆస్తులను అక్రమంగా పక్కదారి పట్టించే ప్రయత్నాలను సర్కారు చూస్తూ ఊరుకోదన్నారు. వక్ఫ్ బోర్డులో ఇద్దరు ముస్లిమేతరులు వుంటే వచ్చే నష్టం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఇందులో మతపరమైన అంశాల జోక్యమేమీ లేదన్నారు. "దానధర్మాలు ప్రతి మతంలో భాగమని, క్రైస్తవులు, హిందువులు, సిక్కులకు కూడా ఈ దాన వ్యవస్థ వుంది. వక్ఫ్ అనేది ఇస్లాంలో దాతృత్వం తప్ప మరొకటి కాదు. వక్ఫ్ బోర్డు వక్ఫ్ ఆస్తులను నిర్వహించడం, అకౌంట్ ఖాతాలను ఆడిట్ చేయడం వంటి లౌకిక విధులను మాత్రమే నిర్వహిస్తుంది. నేను ముస్లిమేతరులైన ఇద్దరు సభ్యుల గురించే చెబుతున్నాను. వక్ఫ్ బోర్డులలో ఇద్దరు ముస్లిమేతరులు వుండటం వల్ల ఏమి మారుతుంది. వక్ఫ్ బోర్డుకు ఎలాంటి మతపరమైన కార్యకలాపాలకు సంబంధం లేదు.' అని మెహతా అన్నారు. "హిందూ ఎండోమెంట్ బోర్డులు మతపరమైన కార్యకలాపాలను మాత్రమే నిర్వహిస్తాయని, వక్ఫ్ బోర్డు లౌకిక కార్యకలాపాలను నిర్వహిస్తుంది." అని చెప్పారు. ఇస్లాంకి సంబంధించిన ఎలాంటి మతపరమైన అంశాల విషయంలో వక్ఫ్ చట్టం – 2025 జోక్యం చేసుకోదని, కేవలం ముతవాలీ (వక్ఫ్ ఆస్తుల మేనేజర్) గురించే మాట్లాడుతోందని తెలిపారు. ముతవాలీలను ఎవరు నియమిస్తారని సిజెఐ ప్రశ్నించగా, వక్ఫ్ బోర్డేనని చెప్పారు. అయన ముస్లిమేతరుడు అయి వుండవచ్చా? అనగా వుండొచ్చునని, ఆయనకు ఎలాంటి మత పరమైన కార్యకలాపాలు వుండవని అన్నారు.

VIZIANAGARAM MUNICIPAL CORPORATION

e-Proc.NIT No.1269/07/E/TO/2025-26, Dt.21-05-2025

MS Staircase, Roads, Drains, Culverts, Iron Chain Link mesh, Pipelines, Restoration of Potholes, Paintings to Center Lighting poles, Compound Walls, Community Toilet repairs, Power Bore Wells, Construction of School Building, Community halls, Public Toilets & Urinals, Community Toilets etc., under General funds & 15th FC, Approx.Est.Rs.913.11 Lakhs.

Download start date & time	Dt.23-05-2025 from 3.30 P.M.	Dt.28-05-2025 from 3.30 P.M.
Download end date & time	Dt.30-05-2025 upto 3.30 P.M.	Dt.11-06-2025 upto 3.30 P.M.
Bid Submission Closing Date&Time	Dt.30-05-2025 upto 4.00 P.M.	Dt.11-06-2025 upto 4.00 P.M.
Bid opening date & time	Dt.30-05-2025 after 4.30 P.M.	Dt.11-06-2025 after 4.30 P.M.

Contact Nos.9849906481, 9849907020. Further details can be seen at www.apeprocurement.gov.in.

COMMISSIONER

నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్‌పై ఇడి ఆరోపణలు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) ఆరోపణలు చేసింది. నేషనల్ హెరాల్డ్ ఆస్తుల ద్వారా వారు రూ.142 కోట్లు లబ్ధి పొందారని ఆరోపించింది. ఈ మేరకు బుధవారం ఢిల్లీ ప్రత్యేక కోర్టులో ఇడి తన వాదనలు వినిపించింది. ఇడి తరపున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్‌వి రాజు వాదనలు వినిపించారు. నవంబర్ 2023లో నేషనల్ హెరాల్డ్‌తో ముడిపడి ఉన్న రూ.751.9 కోట్ల విలువైన ఆస్తులను ఇడి జప్తు చేసే వరకూ ఆ నేరం ద్వారా వచ్చిన ఆదాయాన్ని సోనియా, రాహుల్ అనుభవించారని కోర్టుకు తెలిపారు. నేషనల్ హెరాల్డ్ పేపర్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో సోనియా, రాహుల్ గాంధీని ఇడి గతంలో విచారించింది. విదేశీ నిధులతో నేషనల్ హెరాల్డ్ పత్రికను నడిపారన్న ఫిర్యాదు మేరకు ఇడి, సిబిఐ దర్యాప్తు చేపట్టాయి. సిబిఐ విచారణ అర్ధాంతరంగానే నిలిచిపోగా.. ఇడి దర్యాప్తు మాత్రం కొనసాగుతూ వస్తుంది. ఇటీవల ఈ కేసులో 2023 నవంబర్‌లో జప్తు చేసిన అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఎజెఎల్)కి చెందిన రూ.661 కోట్ల విలువైన ఆస్తుల స్వాధీనానికి చర్యలు ప్రారంభించి.. నోటీసులు జారీ చేసింది. ఇడి ఇప్పటి వరకు అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్, యంగ్ ఇండియాకు చెందిన దాదాపు రూ.751.9 కోట్ల విలువైన ఆస్తులను స్వాధీనం చేసుకుంది. ఆయా ఆస్తుల్లో అద్దెకు ఉంటున్న వారు తమకే ఆ మొత్తాన్ని చెల్లించాలని సూచించింది. అక్రమ చలామణి నిరోధక చట్టంలోని సెక్షన్ (8) నిబంధన 5(1) ప్రకారం జప్తు చేసిన ఆస్తులను స్వాధీనం చేసుకునే ప్రక్రియ చేపట్టినట్లు చెప్పింది. ఇడి చార్జిషీట్‌పై కాంగ్రెస్ తీవ్రంగా స్పందించింది. కాంగ్రెస్ నేత జైరాం రమేష్ సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ.. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మరికొందరు నేతలపై చార్జిషీట్ దాఖలు చేయడం ప్రధాన మంత్రి, హోంమంత్రి ప్రతీకార రాజకీయాలకు, బెదిరింపులకు ప్రత్నించడమేనని అన్నారు. భారత జాతీయ కాంగ్రెస్.. దాని నాయకత్వం మౌనంగా ఉండదు.. సత్యమేవ జయతే! అంటూ ట్వీట్ చేశారు.

'ఆపరేషన్ సిందూర్'తో ఏం సాధించారు?

- కేంద్రాన్ని ప్రశ్నించిన కాంగ్రెస్

న్యూఢిల్లీ : ఆపరేషన్ సిందూర్ ద్వారా ఏం సాధించారో చెప్పాలని కేంద్ర ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు జైరామ్ రమేష్ ప్రశ్నించారు. న్యూఢిల్లీలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... '26/11 ఘటన తరువాత భారత్‌కు ప్రపంచ దేశాల మద్దతు లభించింది. నిందితులు మరణించారు. ఒకర్ని అరెస్టు చేశారు. పహల్గామ్ దాడి తరువాత, ప్రభుత్వం విదేశాలకు దౌత్య ప్రతినిధులను పంపి, ఉగ్రవాదులు పరారీలో ఉండగా ఓ పత్రాన్ని సిద్ధం చేస్తోంది' అని అన్నారు. ఏప్రిల్ 22న పహల్గామ్ దాడి వెనుక ఉన్న ఉగ్రవాదులను నెల తరువాత కూడా ఎందుకు అరెస్టు చేయలేదని ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు. 2008 ముంబై ఉగ్రవాద దాడులకు పాల్పడిన ఉగ్రవాదులు చంపబడ్డారని, ఒకరిని అరెస్టు చేశారని, దీని కారణంగా భారతదేశానికి ప్రపంచ దేశాల మద్దతు లభించిందని ఆయన ఎత్తి చూపారు. ప్రస్తుత పరిస్థితి చూస్తే విదేశాలకు దౌత్య ప్రతినిధులను పంపి, ఓ పత్రాన్ని సిద్ధం చేస్తున్నారని, కానీ ఉగ్రవాదులను అరెస్టు చేసి విచారించడమే ముఖ్యమని అన్నారు.

అశోక వర్శిటీ ప్రొఫెసర్ అరెస్టుపై నివేదిక కోరిన ఎన్‌హెచ్‌ఆర్‌సి

న్యూఢిల్లీ : హర్యానాలోని అశోక యూనివర్శిటీ ప్రొఫెసర్ అలీఖాన్ మహముదాబాద్‌ను అరెస్టు చేసి, రిమాండ్‌కు పంపడాన్ని జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సి) సుమోటోగా స్వీకరించింది. అలీఖాన్ అరెస్టుపై పూర్తి వివరాలతో వారం రోజుల్లోగా వివరణాత్మక నివేదిక ఇవ్వాలని హర్యానా డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌ను బుధవారం ఆదేశించింది. ప్రొఫెసర్‌ను అరెస్టు చేయడంలో మానవ హక్కులు, వ్యక్తిగత స్వేచ్ఛ ఉల్లంఘనకు గురైనట్లు మీడియాలో వస్తున్న వార్తలను ఎన్‌హెచ్‌ఆర్‌సి ఈ సందర్భంలో ఉదహరించింది. ఈ కేసును సుమోటోగా స్వీకరించడానికి సరైనదిగా భావిస్తున్నట్లు కమిషన్ పేర్కొంది. ప్రొఫెసర్ అలీఖాన్ అరెస్టును విద్యావేత్తలు, పౌర సమాజం తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఈ అరెస్టును వాక్ స్వాతంత్రం, విద్యా స్వేచ్ఛపై దాడిగా ఖండిస్తున్నారు.

మరో పాక్ అధికారి బహిష్కరణ

- 24 గంటల్లోగా దేశం వీడి వెళ్లాలని ఆదేశాలు

న్యూఢిల్లీ : పాకిస్తాన్ హై కమిషన్‌లో పనిచేస్తున్న పాక్ అధికారిని అవాంఛనీయ వ్యక్తిగా ప్రకటిస్తూ, 24గంటల్లోగా దేశం విడిచి వెళ్లాల్సిందిగా భారత ప్రభుత్వం బుధవారం ఆదేశించింది. భారత్‌లో తన అధికార హోదాకు అనుగుణంగా ఆయన కార్యకలాపాలు నిర్వహించడం లేదని, అందువల్లే ఈచర్య తీసుకున్నామని విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. ఆ అధికారి పేరును వెల్లడించలేదు. ఈమేరకు పాకిస్తాన్ హై కమిషన్ చార్జి డీ అఫైర్స్‌కు ఆదేశాలు జారీ అయ్యాయి. భారత్‌లోని పాకిస్తాన్ దౌత్యవేత్తలు లేదా అధికారులెవ్వరూ కూడా తమ హోదాను, అధికారాలను ఏ రీతిలోనూ దుర్వినియోగం చేయకుండా కచ్చితంగా చూడాల్సిందిగా ఆదేశించినట్లు విదేశాంగ శాఖ ప్రకటన పేర్కొంది. ఈ నెల 13న పాకిస్తాన్ హై కమిషన్ కార్యాలయ సిబ్బంది ఇషాన్ ఉర్ రహీమ్‌ను కూడా ఇలాగే అవాంఛనీయ వ్యక్తిగా ప్రకటించి దేశం నుండి బహిష్కరించింది.

గవర్నర్ల అధికారాల్లో తమిళ అసెంబ్లీ సవరణలపై మద్రాసు హైకోర్టుస్టే

చెన్నై : వివిధ రాష్ట్ర విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్ల నియామక అధికారాన్ని గవర్నర్ నుండి తొలగిస్తూ తమిళనాడు అసెంబ్లీ చేసిన పలు సవరణలపై మద్రాసు హైకోర్టు బుధవారం స్టే విధించింది. గవర్నర్‌కు బదులుగా ఈ అధికారాలను రాష్ట్ర ప్రభుత్వానికి కట్టబెడుతూ ఈ సవరణలు తీసుకువచ్చింది. దీనిపై తిరునల్వేలికి చెందిన న్యాయవాది కుట్టీ అలియాస్ కె.వెంకటాచలపతి దాఖలుచేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై విచారణ జరిపిన జస్టిస్ జి.ఆర్.స్వామినాథన్, జస్టిస్ వి.లక్ష్మినారాయణలతో కూడిన బెంచ్ తాత్కాలికంగా స్టే విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయడానికి కొంత సమయం కావాలని అటార్నీ జనరల్ కోర్టును కోరారు. బెంచ్ వారి అభ్యర్థనను కొట్టివేసింది.

సుప్రీంను ఆశ్రయించిన తమిళనాడు సర్కార్

విసిల నియామకం విషయంలో రాష్ట్ర చట్టాల చెల్లుబాటును సవాలు చేసిన, ప్రస్తుతం హైకోర్టులో పెండింగ్‌లో వున్న పిల్‌ను సుప్రీంకు బదిలీ చేయాల్సిందిగా కోరుతూ పిటిషన్ దాఖలు చేసినట్లు తమిళనాడు ప్రభుత్వం బుధవారం మద్రాసు హైకోర్టుకు తెలిపింది. ఇందుకు సంబంధించిన కేసులు సుప్రీం కోర్టులో పెండింగ్‌లో వున్నందున బదిలీ పిటిషన్‌ను దాఖలు చేసినట్లు తమిళనాడు ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది పి.విల్సన్ తెలిపారు. ఈ పిల్ వేసింది బిజెపి ఆఫీసు బేరర్ అని, అందువల్ల ఈ పిల్ పిటిషన్ రాజకీయ దురుద్దేశంతో కూడినదని పేర్కొంటూ రాష్ట్ర ఉన్నత విద్య శాఖ కార్యదర్శి సమయమూర్తి హైకోర్టులో మెమో దాఖలు చేశారు.

దేశ రక్షణకు గోల్డెన్ డోమ్ రక్షణ వ్యవస్థ

- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటన
- 175 బిలియన్ల డాలర్ల ప్రాజెక్టుకు ఇజ్రాయిల్ స్ఫూర్తి

వాషింగ్టన్ : అమెరికాను దాడుల నుండి కాపాడేందుకు 175 బిలియన్ల డాలర్ల వ్యయంతో గోల్డెన్ డోమ్ క్షిపణి రక్షణ కవచాన్ని ఏర్పాటు చేయనున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఇందుకోసం ఒక డిజైన్‌ను ఎంపిక చేసినట్లు చెప్పారు.

దేశానికి ఎదురయ్యే ముప్పులను నివారించేందుకు బృహత్తరమైన రక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసే ఈ ప్రయత్నాలకు అమెరికా స్పేస్ ఫోర్స్ జనరల్ మైఖేల్ గిట్లెన్ నాయకత్వం వహిస్తారని చెప్పారు. ఈ ప్రాజెక్టుకు ఆయన లీడ్ ప్రోగ్రామ్ మేనేజర్‌గా వుంటారన్నారు. ఓవల్ ఆఫీసులో కూర్చుని ట్రంప్, దేశ రక్షణకు సంబంధించిన ఈ ప్రాజెక్టు వివరాలను పంచుకున్నారు. కెనడా కూడా ఇందులో భాగం కావాలనుకుంటోందని చెప్పారు.

అమెరికాపైకి దూసుకువచ్చే క్షిపణులను కనుగొని, వాటి మార్గాన్ని గుర్తించి, విజయవంతంగా అడ్డుకునేందుకు ఉద్దేశించిన ఈ గోల్డెన్ డోమ్ ఉపగ్రహాల నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేస్తుంది. క్షిపణులను గుర్తించి, ట్రాకింగ్ చేయడానికి వందలాది ఉపగ్రహాలను ఈ రక్షణ కవచం మోహరిస్తుంది. జనవరిలోనే ట్రంప్ దీనికోసం ఆదేశించారు. అమల్లోకి వచ్చేసరికి సంవత్సరాలు పడుతుందని భావిస్తున్నారు. వివాదాస్పదమైన ఈ కార్యక్రమం రాజకీయ పరిశీలనను ఎదుర్కొంటోంది, మరోవైపు నిధుల లభ్యతపై అనిశ్చితి నెలకొంది. నిధుల సేకరణ పట్ల డెమొక్రటిక్ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తుండగా, ఈ ప్రాజెక్టులో ఎలాన్ మస్క్‌కి చెందిన స్పేస్ ఎక్స్ ప్రమేయంపై కూడా అసమ్మతి వ్యక్తమవుతోంది. ఇజ్రాయిల్‌కి గల ఐరన్ డోమ్ రక్షణ వ్యవస్థతో స్ఫూర్తి చెందిన ట్రంప్ మరింత విస్తృతితో ఈ గోల్డెన్ డోమ్ రక్షణ వ్యవస్థ ఆలోచన చేశారు.

(మొదటి పేజీ తరువాయి)

విద్యార్థి దశ నుంచే..

ఘటనలోనూ ఆయనే కీలకవ్యక్తి అని పోలీసులు చెబు తున్నారు. 2010లో దంతేవాడలోమావోయిస్టు దళాలు జరిపిన దాడిలో 76 మంది సిఆర్‌పిఎఫ్ జవాన్లు మరణించారు. అదే ఏడాది జీరామ్ ఘాటీలో జరిపిన దాడిలో ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర మాజీ మంత్రి మహేంద్ర కర్మ, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు నందకుమార్ సహా 27 మంది మృతి చెందారు.

తలపై కోటిన్నర రివార్డు

తొలుత పీపుల్స్‌వార్, ఆ తర్వాత సిపిఐ మావోయిస్టు పార్టీలో అత్యున్నత పదవులు చేపట్టి.. సాయుధ భద్రతా బలగాలపై అనేక దాడులు చేసిన కేశవరావు తన జీవితంలో ఒక్కసారి మాత్రమే అరెస్టయ్యారు. 1980లో రాడికల్ స్టూడెంట్స్ యూనియన్ (ఆర్ఎస్‌యూ), అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఎబివిపి) సంఘాల మధ్య శ్రీకాకుళంలో ఘర్షణ జరిగినప్పుడు కేశవరావును పోలీసులు అరెస్టు చేశారు. అయితే విప్లవోద్యమంలోకి వెళ్లిన తర్వాత మాత్రం ఒక్కసారీ పోలీసులకు చిక్కలేదు. అందువల్లే ఎన్నో కేసుల్లో నిందితుడిగా ఉన్న కేశవ రావు తలకు ప్రభుత్వాలు వెలకట్టాయి. మొదటి రూ.10 లక్షలతో మొదలై క్రమంగా పెరుగుతూ ఆ రివార్డు ప్రస్తుత రూ.కోటిన్నరకు చేరింది.

ఈ ఏడాది 200 మంది మావోయిస్టులు మృతి

తాజా ఎన్‌కౌంటర్‌తో ఈ ఏడాది ఇప్పటి వరకు ఛత్తీస్‌గఢ్‌లో చనిపోయిన మావోయిస్టుల సంఖ్య 200కు చేరుకున్నది. ఇందులో బస్తర్ ప్రాంతం నుంచే అత్యధికంగా 183 మంది ఉండటం గమనార్హం. గతేడాది ఈ సంఖ్య 219గా ఉంటే.. బస్తర్ రీజియన్ నుంచే 217 మంది మావోయిస్టులు హతం కావటం గమనార్హం.

THE FEDERAL BANK LIMITED
Regd. Office: Aluva, Kerala.

ZONAL OFFICE: 2nd Floor, Halcyon Complex, No.9, St Marks Road, Bangalore-560 001.
e-mail: bgrr-cpc@federalbank.co.in Phone: 080-22074610/604/613/624/625

BGRR/PvtSale/2025-26 **NOTICE FOR PRIVATE SALE OF GOLD** 21/05/2025

Notice is hereby given for the information of all concerned that Gold Ornaments pledged in the following Gold Loan accounts, with the under mentioned Branches of the Bank, which are overdue for redemption and which have not been regularized so far in spite of repeated notices, will be put for Private sale, in the respective Branches on any date after 10-06-2025 as shown below:

Br. Anakapalle: Door no 12-4-61, Lakshmi Narayana Towers, Pudimadaka Road, Beside Ramalayam, Anakapalle, Visakhapatnam District, -531001, Ph. 08924-222910 :- 13536400043558,13536400050850,13536400052641,13536100391646,13536400057608,13536400057319,13536400058697.
Br. Anantapur: Ganesham Enclave, Ground Floor, Old no: 18-77, TS No:1924-1&1925, Uma Nagar, Old Town, Ananthapur- 515 001 Ph- 9515301985 :- 23416400011103. **Br. Bhimavaram: First Floor, Viyaan Plaza, D No: 1-1-11, Vamsi Krishna Nagar, Opp. Sita Towers, JP Road, Bhimavaram, West Godavari-Disrict- 534 202, Ph. No. 08816 231000 :-** 22796400053929,22796400053382,22796400056393,22796400063845,22796400054455, 22796400053390,22796400060510,22796400048150,22796400063134,22796400058688,22796400060494,22796400048168,22796400063837,22796400065808, 22796400060502,22796400052145,22796900000628,22796400064587,22796400061898,22796100000972,22796900001345,22796400064652,22796400051378, 22796400065923,22796400059991,22796400053747,22796900001188,22796100001608,22796400059256,22796400046360,22796400065311,22796900000578, 22796400043912,22796400046535,22796400047756,22796900002954,22796400053374,22796400053739,22796400056286,22796900001014,22796400059512, 22796400064702,22796400062730,22796400064694,22796400061229,22796400058936,22796400051618,22796400064934,22796400062631,22796400062318, 22796400062441,22796400066400. **Br. Budampadu : Door No 165/A4, Near Ramalayam, Budampadu Village, Guntur-522017:-** 22486400056235, 22486400061821,22486100004691,22486400051590,22486400049131.
Br. Gajuwaka: D.NO:10-3-3, Kailash Nagar, 60 Feet Road, Old Gajuwaka, Vishakhapattanam- 530 026, Ph: 0891-2709828:- 16876400046343, 16876400064098,16876400054388,16876400064627,16876400056599,16876400065533,16876400059023,16876400066523,16876400063678,16876400067612.
Br. Nellore: Kaizan Heights, Gandhi Nagar (Near Sunday Market), Pogathotta, Nellore, Andhra Pradesh- 524 001:- 16686400044945,16686400050470,16686400042964,16686400049845.
Br. Vijayawada: Door No.29-7-50,Ground Floor, Ramakrishna Towers, Prakasam Road, Suryaraopet, Vijayawada- 520 002, Ph no. 0866-2436163 :- 11526400072303,11526400099090,11526400102902,11526400074176,11526400099454,11526400104544,11526400088119,11526400100096,11526400105590, 11526400088671,11526400100104,11526400108958,11526400091246,11526400100294,11526400109394,11526400091980,11526400101326,11526400110269, 11526400110343,11526400111085,11526400116100,11526400110350,11526400111440,11526400117868,11526400110509,11526400111838,11526400110590, 11526400112463,11526400110871,11526400114279,11526400111077,11526400115763.
Br. Vijayawada/Patamata: Door.No: 59-14-1/2, Below Sankar Netralaya Hospital, Myneni Centre, Patamata, Vijayawada- 520 010, Ph no.0866-24775442 :- 14606400159347,14606400208789,14606500031719,14606400201016,14606400208797,14606500031826,14606400203335,14606400208961,14606500035827, 14606400207393,14606400210017,14606400207591,14606400211379,14606400207690,14606400212344,14606400208110,14606400212526, 14606400208367, 14606400214860,14606400208383,14606500031677,14606400208763,14606500031685.
Br. Visakhapatanam: D. No: 12-1-16, Naga Chambers, Waltair Main Road, Vishakhapatnam- 530 002, Ph no. 0891-2744377 :- 12356100495136,12356400033355,12356400034353,12356400038602,12356100495409,12356400033363,12356400036598,12356400038727,12356100495714, 12356400034072,12356400036671,12356400038966,12356100495805,12356400034270,12356400036697,12356400039113,12356400032142,12356400034288, 12356400038081,12356900006091,12356900006133,12356900006281,12356900007123,12356100494329.
Br. Atmakuru: D. No. 3-224/15, Vijetha EM High School Road, Ganapathi Nagar, Atmakur, Guntur- 522 503:- 22506400041497,22506400036794.
Br. Ananthavaram: Siri Towers, Ananthavaram Village, Thullur Mandal ,Guntur- 522 236, Ph no. 08645281128 :- 22786400025761.
Br. Chittoor: 20-543/2, Sri Balaji Complex, Opp. Raghava Theatre, Jailkhana Road, Mittoor, Chittoor- 517 001, Ph no. 08572-229177 :- 16736400096476,16736400103157,16736400087939,16736400110384,16736400110392,16736400103736,16736400110343,16736400115136,16736900002784, 16736400120409,16736400120318.
Br. Guntur: D.No.6-14-36, 14th Lane, 1st Cross, Arundel Pet, Guntur, Andrapradesh - 522 002, Ph no. 0863-2332277 :- 16716400089036, 16716400079268,16716400091008,16716400080803,16716400077304,16716400088343,16716900001432,16716400075688,16716400091370,16716400073220.
Br. Kadapa: # 21/648-1, Prasad Towers, Salf Felf Street (Old Municipal Office Road), Near Ramesh Theater, Kadapa, Cuddapah, Andra Pradesh-516 001 :- 23246400016335,23246400016442,23246400017804,23246400018885,23246400019073,23246400016632,23246400016897,23246400019677,23246400019362, 23246400018471,23246400019537,23246400020113,23246400018406,23246400018380,23246400020444,23246400019933,23246400018398,23246400018372.
Br.Kurnool: Plot No.14, Sy No.714/A, Nagi Reddy Revenue Colony, Beside Vijaya Hospital,Rajeswari Nagar, Kurnool, AP-518002, Ph no. 0851-274331:- 22986100000680,22986400015404,22986400015479,22986400014530,22986400017962,22986400016956.
Br. Lingayapalem: D NO. 10-52, NH-5, Beside Srinivasa Kirana Shop, Lingayapalem, Guntur- 522 005 Ph: 08636451414 :- 22496400030825,22496400033209,22496400038653,22496400034884,22496400039057,22496400039321,22496400035360,22496400039396,22496400039438, 22496400039628,22496400039610,22496400037077,22496400039644,22496400039669,22496400030502,22496400039818,22496400039800,22496400034579, 22496400034553,22496400022517,22496400030593,22496400040071,22496400040063,22496400035907,22496400035691,22496400034819,22496400040287.
Br. Narukullapadu: D No. 3-106, Gandhi omma Veedhi, Narukullapadu Village, Amaravathi Mandal, Guntur, Andhra Pradesh - 522 016, Ph no. 08500228484 :- 22846400036638,22846400036810.
Br. Tirupati: D.No.6-7-587, A K Nilayam, Sripuram Colony, Iskcon Road, Tirupati- 517 507 Ph: 91-877-2231361 :- 16836400085238,16836400085717,16836400078662,16836400085683,16836400080981,16836400074919,16836400084488,16836400085451,16836400081245, 16836400081682,16836400081690,16836400083878,16836400078530,16836400086368,16836400083993,16836400082250,16836100076958.
Br. Gosala: D.No. 8-149, RS No.33/2, Raja Gari layout, Kobbari Thota, Gosala Village, Penamaluru Mandal, Krishna District- 521 151. Andra Pradesh, Ph. No. 086628 22080 :- 22636400066630,22636400068081.
Br. Rajahmundry: D No 35-2-1, Kepee Arcade, Kanchumarti vari Street, Opp Big Mosque, Rajamundry, East Godavari- 533 101, Ph No. 91-883-2461457 :- 13416400044973,13416400052638,13416400052646,13416400051051,13416400051176,13416400056183,13416400055888, 13416400051325,13416400056514,13416400056522,13416400056589,13416400045020,13416400052539,13416400052547,13416400052554.
Br. Krishnayapalem: Near Door No. 1-57, Oppo. Panchayath Office, Krishnayapalem, Mangalagiri Mandal, Guntur, AP-522 503 Ph: 08645259113:- 22866400040380,22866400038434,22866400038392,22866400028112,22866400022867,22866400023360,22866400039093, 22866400039101,22866400039127,22866400039275,22866400038392,22866400039598,22866400019327,22866400028955,22866400028112,22866400034862, 22866400023360,22866400028591,22866400030431,22866400040695,22866400036818,22866400022867,22866100007861,22866100006822,22866100006582, 22866400039952,22866400039093,22866400039101,22866400039622,28666400038343,22866400041511,22866400041743,22866400037386,22866400041032, 22866400041040,22866400034623,22866400033054,22866400037790,22866400030563,22866400037980,22865500005830.
Br. Vizianagaram: Door No.19-6-10, Fort Road, Vizianagram, Andhra Pradesh- 535 002 :- 23446400025621,23446400014427, 23446400028781,23446400024871,23446400028880,23446400029045,23446400028526,23446400030621,23446400025738,23446400025811,23446400026629, 23446400031736,23446400029532,16876400072034,23446100000882,23446400026348.
Br. Srikakulam: D.No: 5-7-6, Ground Floor, Krishna Park Junction, Srikakulam, Andhra Pradesh- 532001 Ph: 7012045140 :- 23436400039599,23436400036306,23436400037858,23436400036207,23436400039565,23436400011952,23436400021589,23436400035290,23436400039573, 23436400037841,23436400023056,23436400037288,23436400039581,23436900000208,23436400032594,23436400037452,23436400039615,23436900000216, 23436400035670,23436400035738,23436400037049,23436400026133,23436400033618,23436400036389,23436400030887,23436400027685,23436400030903, 23436400030424,23436400032131,23436400032271,23436400031422,23436400014295,23436400017751,23436400037437,23436400036538,23436400027313, 23436400026620,23436400031588,23436400032578,23436400031026,23436400020599,23436400030663,23436100000438,23436400024674,23436900000299, 23436400031166,23436400038740,23436400036983,23436400008024,23436400036108,23436400036223,23436400031745,23436400016241,23436400036470, 23436400036231,23436400037171,23436400036298,23436400017637,23436400036041.
Br. Nidumukkala: 6-212,Beside Anjaneya Swamy Temple, Main Road, Nidumukkala, Tadikonda Mandal, Guntur, Andhra Pradesh -522016 Ph. No. 9966295666 :- 22876400024870,22876400025083,22876400025695.
Br. Koppuravuru: 6-90, Opp to Ananjaneya Temple, Pedekakani Mandal, Koppururavuru, Guntur, AP- 522 508 :- 22856400072293,22856400064746,22856400084652,22856400084660,22856400072509.
Br. Nandyal: Sujoy Paradise, H NO: 26/613E, Near Y Junction, Nandyal, AP- 518 502 :- 23686400006689,23686400007117, 23686400007257,23686400007380,23686400007471,23686400008032,23686400010004,23686400006564,23686400005756,23686400009832,23686400006960.
Br. Palamaner : Ground Floor, D. No. 6-1/2, Madanapalli Road, Sai Nagar, Gangavaram, Palamaner, Chittoor-517 408 :- 25026400003295,25026400003121.
Br. Visakhapatnam / Sujatha Nagar : Door No: 7 -190/1/15, Chankya Nagar, BRTS Road, Sujatha Nagar, Pendurthi Mandal, Visakhapatnam, Andhra Pradesh-530 051:- 25496400001641,25496400000502,25496400000536,25496100000349,25496400001625,25496400001716,25496400002797, 25496400002862,25496400003787,25496400003316,25496400003365,25496400002656,25496400001195,25496400002813,23976400031096.
Br. Dharmavaram: Geetha Nagar, Sri Sathya Sai Dt, Dharamavaram, Andhra Pradesh- 515 671 :- 25546400000660.
Br. Eluru: Door No: 23B-9-16/1,2 BKL Road, R.R Pet, Eluru, West Godavari, AP- 534 002 :- 25206400002774,25206400003798.
Br. Gandrajupalle: Plot No. 4A, Gandrujupalle, Industrial Park, Gandrujupalle, Gangavaram Mandal, Chittoor, Andhra Pradesh- 517 432 :- 25856400000309,25856400000333.

Bangalore 21-05-2025 Vice President & Zonal Head

వేసవి విడిది

కూచిపూడి నృత్యం.. మేము చక్కగా చేస్తాం...

హాయ్ ఫ్రెండ్స్,

ఏటేటా వేసవికాలం రోజులతోపాటుగా మిగతా రోజుల్లో కూడా మేము కూచిపూడి నృత్యాన్ని నేర్చుకుంటున్నాం. కూచిపూడి నృత్య ప్రదర్శనలు మొదట్లో స్తుతులు, స్తోత్రాలతో మొదలవుతుంది. ఆపై ఒక్కోపాత్ర వేదికను అలంకరించి ధారవు (ఒక చిన్న సంగీత, నాట్యరూపం)తో స్వీయ పరిచయం చేసుకుంటారు. దీని తర్వాత కథ మొదలవుతుంది. పక్కన ఒక గాయకుడు కర్ణాటక సంగీత శైలిలో కీర్తనలు పాడతాడు. దీనిని నట్టువాంగం అంటారు. దీనిలో మృదంగం, వయోలిన్, వేణువు, తంబుర వంటి వాయిద్య పరికరాలు ఉపయోగిస్తారు. చురుగ్గా లయబద్ధంగా కదిలే పాదాలు శిల్ప సదృశ్యమైన దేహ భంగిమలు, ముఖాభినయంతో కూచిపూడి నృత్య కళాకారులు సాత్విక అభినయం, భావాభినయం చేయడంలో ఉద్దండులు. నృత్యకారులు ధరించే ఆభరణాలు తేలికగా ఉండే బూరుగు అనే చెక్కతో చేస్తారు. కూచిపూడి నృత్యం భరత నాట్యానికి దగ్గరగా ఉంటుంది. ఒకే పాత్రగల నృత్యాలు- గాత్రాలలో జతిస్వరం, థిల్లానాలు ఉంటాయి. అదే నృత్యమైతే భక్తుడు దైవంలో ఐక్యమైయ్యే కాంక్షను తెలియజేసే సాహిత్యం ఉంటుంది. శైలిలో భరత నాట్యంతో పోల్చినప్పుడు గల భేదాలతో పాటు కూచిపూడికి ప్రత్యేక నాట్య రీతులు ఉన్నాయి. కృష్ణుడి భార్య సత్యభామను అనుకరిస్తూ చేసే నాట్యం భామాకలాపం ఒక ఇత్తడి పళ్ళెం పై పాదాలు ఉంచి రెండు చేతుల్లో వెలిగించిన దీపాల నుంచి శిరస్సుపై నీరునిండిన పాత్రనపెట్టి నాట్యం చేయడాన్ని తరంగం అంటారు. అనాధికాలం నుంచి కూచిపూడి నృత్యశైలి ప్రామాణిక గ్రంథాలైన అభినయ ధర్పణం, నందికేశ్వర భరతర్ణవలపై ఆధారితం. ఈ శైలిని నట్టువమాల, నాట్యమాలగా విభజించారు. ఈ నాట్యాన్ని మాకు నాట్యాచార్యులైన గురువులు సప్పా శివకుమార్ నేర్పించారు. మేము కూడా పలు చోట్ల ప్రదర్శించగా బహుమతులు, సత్కారాలు అందుకున్నాం. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత వేదాంతం రాథేశ్యామ్ చేతుల మీదుగా బహుమతులు అందుకున్నాం. కూచిపూడిపై నాట్యాన్ని పూర్తిగా నేర్చుకుని వంటబట్టించుకున్నాం. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.పద్మలత, అధ్యాపకులు దామెర్ల నరసింహారావు ప్రోత్సహిస్తున్నారు.

- ఎ.రిత్విక, మల్లి, గారపాటి దీక్షిత, వి.సాధన సూర్య, సంపశాల శ్రావ్య,
కొండపల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, ఇబ్రహీంపట్నం మండలం, ఎన్‌టిఆర్‌జిల్లా.

విలువలు

మాచాపూర్ ఊర్లో నవీన అనే అమ్మాయి ఉంది. నవీనకు ఆహారం విలువ, డబ్బు విలువ, వస్తువుల విలువ అసలు తెలిసేది కాదు. ఆహారాన్ని వృధా చేసేది. డబ్బు అనవసరంగా ఖర్చు చేసేది. వస్తువులను అజాగ్రత్తతో పోగొట్టుకునేది. నవీన ఏడవ తరగతి చదువుతోంది. పెద్దదవుతున్నా తనలో ఏ మార్పు రాలేదు. దీంతో వాళ్ళ అమ్మానాన్నలు చాల బాధపడేవారు.

ఒకరోజు నవీన వాళ్ళ అమ్మానాన్నలు తనకి జాగ్రత్తలు నేర్పించాలని అనుకున్నారు. ఇల్లు లేక, సమయానికి తిండి లేక ఇబ్బందులు పడుతున్న వాళ్ల దగ్గరికి తనని తీసుకెళ్లారు. వారికి కావాల్సిన వస్తువులు, ఆహారం నవీనతో ఇప్పించారు. అప్పుడు వాళ్లు వాటిని ఎంతో ఆనందంగా తీసుకుంటూ నవీనను మెచ్చుకుంటారు. వాళ్ల సంతోషాన్ని చూసిన నవీనకు వాటి విలువ అర్థమయింది. అప్పటినుండి నవీన్‌లో మార్పు వచ్చింది. వేటినీ వృధా చేయకుండా శ్రద్ధగా చదువుకొని అమ్మా నాన్న చెప్పినట్టు విని గొప్ప స్థాయికి ఎదిగింది.

– బిచ్చాల బ్లెస్సి
8వ తరగతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రామంచ.

బొమ్మల కొలువు

పి.వర్షిక,
8వ తరగతి,
సెయింట్ పీటర్స్ హైస్కూల్,
సికింద్రాబాద్.



పి.శ్రీదీక్షిత,
8వ తరగతి,
ఎం.తిమ్మాపురం ఆదర్శ పాఠశాల,
మహానంది(మం),
నంద్యాల జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com 83329 25496

జీవన the family

జీవన సౌరభం

కోపంలో సమాధానం చెప్పకు,
సంతోషంలో వాగ్దానం చేయకు,
ఒత్తిడిలో నిర్ణయం తీసుకోకు.

ఈ పొరబాట్లు చేయకండి..

చాలా మందికి టీ అనేది కేవలం ఒక పానీయం కాదు, ఒక అనుభూతి. రోజూ ఎంతో ఆసక్తిగా తాగే ఈ టీలో చేసే కొన్ని సాధారణ తప్పులు మన ఆరోగ్యంపై చెడు ప్రభావాన్ని చూపుతాయి. టీని సరిగ్గా తాగకపోవడం శరీరానికి హానికరం. టీని తరచుగా తాగడం వల్ల, ఖాళీ కడుపుతో తాగడం వల్ల, లేదా ఎక్కువ టీ ఆకులను జోడించడం వల్ల టీ తాగే అలవాటు క్రమంగా శరీరానికి హాని కలిగిస్తుంది. టీ తాగేటప్పుడు ఈ తప్పులు అసలు చేయొద్దని నిపుణులు చెబుతున్నారు.

ఖాళీ కడుపుతో టీ తాగడం : కొంతమంది ఉదయం నిద్రలేచిన వెంటనే టీ తాగుతారు.. ఇది హానికరం. ఖాళీ కడుపుతో టీ తాగడం వల్ల అసిడిటీ సమస్యలు వస్తాయి. ఇది గ్యాస్, బర్నింగ్ సెన్సేషన్, మలబద్ధకం వంటి సమస్యలను కలిగిస్తుంది. కనుక టీ తాగే ముందు గోరువెచ్చని నీరు తాగాలి.

ఎక్కువ సార్లు : టీ ప్రియులు రోజుకు 4, 5 సార్లు లేదా అంతకంటే ఎక్కువ సార్లు టీ తాగుతారు. ఇలా చేయడం వల్ల శరీరంలో కెఫిన్ పరిమాణం పెరుగుతుంది. దీని వలన నిద్ర లేకపోవడం, భయం, అలసట కలుగుతుంది. అందువల్ల రోజుకు 2 కప్పుల కంటే ఎక్కువ తాగకూడదు. రాత్రి కూడా ఆలస్యంగా టీ తాగకూడదు.

ఘాటైన రుచి : ఘాటైన లేదా బాగా మరిగించిన టీని కొంతమంది ఇష్టపడతారు. ఇలా చేయడం వల్ల టానిన్, కెఫిన్ స్థాయిలు పెరుగుతాయి. ఇవి జీర్ణవ్యవస్థను ప్రభావితం చేస్తాయి. కాబట్టి టీని ఎక్కువగా మరిగించి.. చాలా చిక్కగా చేయకూడదు.

భోజనం తిన్న వెంటనే : భోజనం చేసిన వెంటనే కొంతమందికి టీ తాగే అలవాటు ఉంటుంది. ఇది ఆరోగ్యానికి ఏమాత్రం మంచిది కాదు. భోజనం చేసిన వెంటనే టీ తాగడం వల్ల ఆహారంలో ఉండే ఐరెన్, పోషకాల శోషణ తగ్గుతుంది. టీ తాగాలనుకుంటే భోజనం చేసిన తర్వాత 30-45 నిమిషాల తర్వాత మాత్రమే తాగాలి.

తీపి టీ : ఎక్కువ చక్కెర జోడించిన తీపి టీ కొంతమంది ఇష్టపడతారు. దీంతో టీలో అవసరమైన దానికంటే ఎక్కువ చక్కెరను కలుపుకుంటారు. అయితే అతిగా తీపి టీ తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయి, ఊబకాయం, మధుమేహం సమస్యలు వస్తాయి. వీలైతే టీలో చక్కెరను తగ్గించాలి లేదా బెల్లంని ఉపయోగించాలి.

వెల్లుల్లి తొక్క ఇలా తీయొచ్చు..

ఇది ఆవకాయ సీజన్ కదా! ఇంటిల్లిపాది తలో చేయి వేస్తే గానీ పచ్చడి పూర్తవ్వదు. ముఖ్యంగా పచ్చడిలో వేసే వెల్లుల్లికి తొక్క తీయడం చిన్నాపెద్దకి పెద్ద పని. గోళ్లు తెగ నొప్పి వస్తాయి. అయితే కొన్ని టిప్స్ పాటిస్తే, మీ సమయాన్ని ఆదా చేయడమే కాదు, క్షణాల్లో వెల్లుల్లి తొక్కను తీసేయొచ్చు.

వేడి నీరు పనిచేస్తుంది : ముందుగా వెల్లుల్లి రెబ్బలను వేరు చేసి ఒక గిన్నెలో వేయాలి. ఇప్పుడు వీటిపై వేడి నీరు పోసి 5-10 నిమిషాలు అలాగే ఉంచాలి.

వేడి నీటి వల్ల వెల్లుల్లి పై పొర మృదువుగా మారుతుంది. వెల్లుల్లి తొక్కలు సులభంగా వస్తాయి.

మైక్రోవేవ్ వాడకం : వెల్లుల్లి రెమ్మల తొక్కలు తీసేందుకు మైక్రోవేవ్ కూడా ఉపయోగపడుతుంది. వెల్లుల్లి రెబ్బలను వేరు చేసి మైక్రోవేవ్- సేఫ్ గిన్నెలో 10-15 సెకన్ల పాటు మైక్రోవేవ్ చేయాలి. మైక్రోవేవ్‌లోని వేడి వల్ల తొక్కలు వదులుతాయి. తర్వాత వెల్లుల్లి రెమ్మలను కొంచెం నలిపితే ఈజీగా తొక్క విడిపోతుంది.

ఇన్‌ఫెక్షన్ల బారిన పడకుండా ...

వర్షాల్లో తేమ, నీటి కాలుష్యం వల్ల బ్యాక్టీరియా, కీటకాలు తయారవుతాయి. దీంతో అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి. దగ్గు, జలుబు, ఫ్లూ వంటి వైరల్ ఇన్‌ఫెక్షన్లు కూడా తలెత్తుతాయి. వీటి బారిన పడకుండా ఇంట్లోనే చిన్న చిట్కాలతో బయటపడవచ్చు. అవేంటో చూద్దాం.

తులసి : తులసిలో యాంటీ బాక్టీరియల్, యాంటీవైరల్, యాంటీ ఫంగల్ లక్షణాలు ఉంటాయి. ఇది ఇన్ఫెక్షన్ల నుండి కాపాడుతుంది. తులసి ఆకులను తినడం కానీ.. తులసి టీని తాగడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. అంతేకాకుండా శ్వాసకోశ సమస్యల నుండి ఉపశమనం పొందవచ్చు. ఇంకా ఒత్తిడి స్థాయిలను తగ్గిస్తుంది.

అల్లం : అల్లంలో ఉండే యాంటీ ఇన్‌ఫ్లేమేటరీ, యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి జలుబు, దగ్గు, గొంతు నొప్పి నుండి ఉపశమనాన్ని అందిస్తాయి. అల్లం టీ తీసుకోవడం లేదా ఆహారంలో అల్లం భాగం చేసుకోవడం వల్ల జీర్ణశక్తి పెరుగుతుంది.

వెల్లుల్లి : వెల్లుల్లిలో యాంటీమైక్రోబయల్, రోగనిరోధక శక్తిని పెంచే అల్లిసిన్లో సమృద్ధిగా ఉంటుంది. పచ్చి వెల్లుల్లిని తీసుకోవడం వంటలో భాగం చేసుకోవడం వల్ల ఇన్ఫెక్షన్‌లను నివారించవచ్చు. వెల్లుల్లితో కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించవచ్చు. దీంతో గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

వేప : వేపలో యాంటీమైక్రోబయల్, యాంటీవైరల్ లక్షణాలు ఉంటాయి. వేప ఆకులు లేదా వేప ఆధారిత ఉత్పత్తులను తీసుకోవడం వల్ల రక్తాన్ని శుద్ధి చేస్తుంది. అలాగే మలేరియా, డెంగ్యూ, ఫ్లూ వంటి వైరల్ ఇన్‌ఫెక్షన్ల బారిన పడకుండా ఉండవచ్చు.

హైదరాబాద్‌కి అట్లీ

అల్లు అర్జున్, అట్లీ కాంబినేషన్లో రూపుదిద్దుకోబోతున్న ప్రాజెక్ట్ ప్రీ ప్రొడక్షన్ వర్క్ శరవేగంగా సాగుతోంది. దానికి సంబంధించిన అప్ డేట్స్‌ను బన్నీకి వివరించేందుకు అట్లీ హైదరాబాద్ చేరుకున్నారు. ఈ సినిమాతో స్టార్ డైరెక్టర్ అట్లీ ఫస్ట్ టైమ్ టాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్నారు. ఈ భారీ ప్రాజెక్ట్‌ను సన్ పిక్చర్స్ పతాకంపై కళానిధి మారన్ నిర్మిస్తున్నారు. జూన్‌లో ఈ సినిమా చిత్రీకరణ ప్రారంభించడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. ప్రస్తుతం ప్రాజెక్ట్ 'ఎ22- ఎ6'గా పిలవబడుతున్న ఈ చిత్రం, ఓ భారీ ఎమోషనల్ యాక్షన్ ఎంటర్టైనర్‌గా ప్రేక్షకుల ముందుకు రానుంది.

'కన్నప్ప' కిరాత

మంచు విష్ణు నటించిన 'కన్నప్ప' చిత్రం జూన్ చివరి వారంలో ప్రేక్షకుల ముందుకు రానుంది. సినిమా రిలీజ్ దగ్గర పడుతుండడంతో మంచు విష్ణు ప్రచార కార్యక్రమాలు ప్రారంభించారు. తాజాగా మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్ పుట్టినరోజు పురస్కరించుకుని ఈ చిత్రం నుంచి మోహన్ లాల్ 'కిరాత' లుక్‌ను, ఓ చిన్న గ్లిమ్స్ సైతం చిత్రబృందం విడుదలచేసింది.

23న 'వైభవం' సినిమా విడుదల

రమాదేవి ప్రొడక్షన్స్ పతాకంపై నూతన తారాగణంతో తెరకెక్కిన ఫీల్‌గుడ్ ఎంటర్‌టైనర్ 'వైభవం'. యువ దర్శకుడు సాత్విక్ ఈ సినిమాను తెరకెక్కించారు. రుత్విక్-ఇక్రా ఇద్రిసి జంటగా నటించారు. నిర్మాణాంతర కార్యక్రమాలను పూర్తిచేసుకున్న ఈ సినిమాను ఈనెల 23న మేకర్లు విడుదల చేస్తున్నారు. చిత్ర యూనిట్ ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తోంది. తాజాగా విడుదల చేసిన ట్రైలర్‌గా విశేష స్పందన లభిస్తోంది. 'ఆపదలో ఉన్నప్పుడు సహాయం చేసేవాళ్లు తక్కువ మంది ఉంటారురా! ఎవరైనా ఆపదలో ఉన్నారనిపిస్తే వాళ్లు నోరు తెరిచి అడిగేలోపు నువ్వే వాళ్లకి సహాయం చెయ్యి'అని ఒక తల్లి తన కొడుకుతో చెప్పటం ఈ ట్రైలర్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈనెల 23న రిలీజ్ కానున్న 'వైభవం' చిత్ర ట్రైలర్‌ను ఇటీవలే విడుదల చేశారు. ట్రైలర్‌కి మంచి స్పందన లభిస్తున్నందుకు దర్శకుడు సాత్విక్ హర్షాన్ని వ్యక్తం చేశాడు.

ముంబయిలో 'మిరాయ్'

కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో తేజ సజ్జా చేస్తున్న చిత్రం 'మిరాయ్'. ఈ సినిమా తాజా షెడ్యూల్ ముంబైలో మొదలైంది. తేజ సజ్జాతో పాటు మరికొందరు ప్రధాన పాత్రధారులు ఈ షెడ్యూల్‌లో పాల్గొంటున్నారు. సినిమాకు సంబం ధించిన పనులు షెడ్యూల్ ప్రకారమే జరుగు తున్నాయని, ముందు అనుకున్నట్టు ఆగస్టులో రిలీజ్ సిద్ధమవుతున్నామని మేకర్స్ తెలిపారు. యాక్షన్ అడ్వెంచర్ జానర్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా 8 భాషల్లో, 2డీ, 3డీ ఫార్మాట్లలో గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నారు. మనోజ్ మంచు విలన్‌గా, రితికా నాయక్ కథానాయికగా నటిస్తున్నారు.

'హరిహర వీరమల్లు అందరినీ అలరిస్తుంది'



'పవన్‌కళ్యాణ్; నిధి అగర్వాల్ జంటగా నటించిన చిత్రం 'హరి హర వీరమల్లు' నుంచి మూడో గీతం 'అసుర హననం' పాట బుధవారం విడుదలైంది. పాట ఆవిష్కరణ కార్యక్రమం సందర్భంగా ప్రెస్ మీట్ నిర్వహించారు. నిర్మాత ఎ.ఎం. రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ. దయాకర్ రావు నిర్మిస్తున్న ఈ చిత్రానికి క్రిష్ జాగర్లమూడి, జ్యోతి కృష్ణ దర్శకత్వం వహించారు. ఈ కార్యక్రమంలో కీరవాణి మాట్లాడుతూ 'హరి హర వీరమల్లు' సినిమాతో నా ప్రయాణం ఐదేళ్ల క్రితం రాధాకృష్ణ (క్రిష్)తో మొదలైంది, ఇప్పుడు జ్యోతికృష్ణతో పూర్తవుతుంది. నేను చాలా మంది దర్శకులను చూశాను. కానీ, తక్కువమందిలో ఉండే అరుదైన క్వాలిటీ జ్యోతిలో ఉంది. వేగంగా నిర్ణయం తీసు కుంటాడు, ఆ నిర్ణయానికి కట్టుబడి ఉంటాడు. ఎడిటింగ్, గ్రాఫిక్స్, మ్యూజిక్ అన్ని పనులు ఒక్కడే చూసుకుంటూ నిద్రాహారాలు మాని ఈ సినిమా కోసం ఎంతో కష్టపడ్డాడు. ఇండస్ట్రీలో వివాద రహితుడిగా ఎ.ఎం. రత్నం గారికి పేరుంది. లిరిక్ రైటర్‌గా ఆయనకు నేను పెద్ద ఫ్యాన్‌ని. ఈ సినిమా రూపంలో ఎ.ఎం. రత్నం గారికి మరో భారీ విజయం సొంతం అవుతుందని విశ్వసిస్తున్నాను. నిర్మాత దయాకర్ నాకెంతో గౌరవం. ఈ సినిమాలో ఆయన పాత్ర ఎంతో ఉంది. రాంబాబు లాంటి మంచి గీత రచయితను నాకు జ్యోతికృష్ణ పరిచయం చేశారు. నిధి అగర్వాల్ తన పాత్రను చక్కగా పోషించింది. పవన్ కళ్యాణ్‌ని మీరంతా పవర్ స్టార్ అంటారు. నేను మూర్తీభవించిన ధర్మాగ్రహం అంటాను. ఆగ్రహం మనందరికీ వస్తుంది. కానీ సమాజం కోసం వచ్చేది ధర్మాగ్రహం. ఆయనకు మాత్రమే సరిపోయేలా 'హరి హర వీరమల్లు'ను తీర్చిదిద్దారు. జయాపజయాలతో సంబంధం లేకుండా దూసుకుపోయే కార్చిచ్చు పవన్ కళ్యాణ్. కార్చిచ్చు మీద ఎంత వాన పడినా అది ఆగదు. ఆయనతో మొదటిసారి చేస్తున్న సినిమా కాబట్టి ఎంతో శ్రద్ధతో చేశాను. జూన్ 12న విడుదలవు తున్న ఈ సినిమాని మీరు ఆదరిస్తారని ఆశిస్తున్నా' అన్నారు. ఈ చిత్రానికి ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్నారు. బాబీ డియోల్ ముఖ్య పాత్ర పోషిస్తున్నారు. తెలుగు, తమిళ, హిందీ వ్యాఖ్యాతలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ప్లేఆఫ్స్‌కు ముంబయి

- **ఢిల్లీపై ఘన విజయం**

ముంబయి : ఐపిఎల్ 2025లో ముంబయి ఇండియన్స్ జట్టు ప్లేఆఫ్స్‌కు చేరుకుంది. బుధవారం ఢిల్లీ క్యాపిటల్స్‌పై 59 పరుగుల తేడాతో ముంబయి జట్టు ఘన విజయం సాధించింది. ఈ విజయంతో మొత్తంగా 13 మ్యాచ్‌ల్లో 16 పాయింట్లు సాధించిన ముంబయి ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించింది. ముంబయికి ఇంకొక్క మ్యాచ్ మిగిలిఉంది. ఈ టోర్నీలో ఇప్పటికే గుజరాత్, బెంగళూరు, పంజాబ్ జట్లు ప్లేఆఫ్స్‌కు చేరుకున్న సంగతి తెలిసిందే.

కాగా, బుధవారం మ్యాచ్‌లో ముంబయి ఇండియన్స్ నిలిపి 181 పరుగుల లక్ష్యాన్ని అందుకోవడంలో ఢిల్లీ చతికిలబడింది. 18.2 ఓవర్లలో 121 పరుగులకే ఆలౌటయింది. జట్టులో సమీర్ రిజ్వి 39 పరుగులతో (35 బంతుల్లో సిక్స్, ఆరు ఫోర్లు) టాప్‌స్కోరర్‌గా నిలిచాడు. ముంబయి బౌలర్లలో బుమ్రా, సాంత్నర్ చెరో మూడు వికెట్లు సాధించారు.

ఈ మ్యాచ్‌లో ముందుగా టాస్ గెలిచిన ఢిల్లీ బౌలింగ్ ఎంచుకుంది. దీంతో బ్యాటింగ్‌కు ముంబయి నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 180 పరుగులు చేసింది. జట్టులో సూర్యకుమార్ యాదవ్ 73 పరుగులతో అజేయంగా నిలిచాడు. 43 బంతులు ఎదుర్కొన్న సూర్యకుమార్ నాలుగు సిక్సలు, ఏడు ఫోర్లు సాధించాడు. సూర్యకుమార్‌కు ప్లే ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది.

కుల్దీప్ సెంచరీ

ఈ మ్యాచ్‌లో రికెల్టన్ వికెట్ తీయడంతో కుల్దీప్ యాదవ్ ఐపిఎల్‌లో 100 వికెట్లు పూర్తి చేశాడు. ఈ ఘనతను కుల్దీప్ 97 మ్యాచ్‌ల్లో సాధించాడు. తద్వారా ఐపిఎల్‌లో అత్యంత వేగంగా 100 వికెట్లు పూర్తి చేసిన టాప్-5 స్పిన్నర్ల జాబితాలో చోటు దక్కించుకున్నాడు.

ఐపిఎల్‌లో అత్యంత వేగంగా 100 వికెట్లు తీసిన స్పిన్నర్లుగా అమిత్ మిశ్రా, రషీద్ ఖాన్, వరుణ్ చక్రవర్తి ఉన్నారు. ఈ ముగ్గురూ 83 మ్యాచ్‌ల్లో ఈ మైలురాయిని తాకారు. ఈ జాబితాలో చహల్ (84 మ్యాచులు), సునీల్ నరైన్ (86) రెండు, మూడు స్థానాల్లో ఉండగా.. కుల్దీప్ నాలుగో స్థానంలో నిలిచాడు.

ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ సూర్యకుమార్

ప్రణయ్ ఫటాఫట్

ఐదో సీడ్ నిషిమోటపై మెరుపు విజయం
తొలి రౌండ్లోనే సింధుకు చుక్కెదురు
మలేషియా మాస్టర్స్ ఓపెన్ 2025

హెచ్.ఎస్ ప్రణయ్ సంచలన విజయం సాధించాడు. ఇటీవల పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్న భారత వెటరన్ షట్లర్ మలేషియా మాస్టర్స్ ఓపెన్‌లో అదరగొట్టాడు. జపాన్ స్టార్, ఐదో సీడ్ కెంటో నిషిమోటపై మూడు గేముల పోరులో విజయం సాధించాడు. భారత అగ్రశ్రేణి షట్లర్, ఒలింపిక్స్‌లో రెండు సార్లు పతకాలు సాధించిన పి.వి సింధుకు మరోసారి నిరాశ తప్పలేదు. తెలుగు తేజం తొలి రౌండ్లోనే నిష్క్రమించింది.

కౌలాలంపూర్ : భారత బ్యాడ్మింటన్‌కు ఈ సీజన్‌లో తొలిసారి ఓ టోర్నమెంట్‌లో అదిరే ఆరంభం దక్కింది. మలేషియా మాస్టర్స్ సూపర్ 500 టోర్నమెంట్‌లో మహిళల సింగిల్స్ మాజీ వరల్డ్ నం.2, రెండు సార్లు ఒలింపిక్స్ పతకాల విజేత పి.వి సింధుకు నిరాశ ఎదురైనా.. పురుషుల సింగిల్స్‌లో వెటరన్ షట్లర్లకు తోడు ఓ యువ షట్లర్ సైతం సూపర్ విక్టరీ సాధించాడు. హెచ్.ఎస్ ప్రణయ్ తొలి రౌండ్లో ఐదో సీడ్ జపాన్ ఆటగాడిపై విజయం సాధించగా.. యువ ఆటగాడు సతీశ్ కరుణాకరన్ మూడో సీడ్ చైనీస్ తైపీ షట్లర్‌ను మట్టికరిపించాడు. ప్రణయ్, సతీశ్‌లతో పాటు మాజీ వరల్డ్ నం.1 కిదాంబి శ్రీకాంత్ సైతం మెన్స్ సింగిల్స్‌లో ముందంజ వేశాడు.

అదిరే విజయాలు : 2023 ప్రపంచ చాంపియన్‌షిప్స్ కాంస్య పతక విజేత హెచ్.ఎస్ ప్రణయ్ ఎటువంటి అంచనాలు లేకుండా మలేషియా ఓపెన్ బరిలోకి దిగాడు. తొలి రౌండ్లోనే భీకర ఫామ్‌లో ఉన్న జపాన్ షట్లర్, ఐదో సీడ్ కెంటో నిషిమోటతో పోరు కావటంతో సహజంగానే ప్రణయ్‌పై ఆశలు లేవు. ఒక గంట, 22 నిమిషాల పాటు ఉత్కంఠగా సాగిన తొలి రౌండ్ మ్యాచ్‌లో ప్రణయ్ పైచేయి సాధించాడు. 19-21, 21-17, 21-16తో జపాన్ షట్లర్‌ను చిత్తు చేశాడు. తొలి గేమ్‌లో 11-10తో గట్టి పోటీనిచ్చిన ప్రణయ్.. 18-18 వరకు పోటీలో నిలిచాడు. 19-21తో తొలి గేమ్‌లో ఓడిన ప్రణయ్.. రెండో గేమ్ నుంచి ఉత్తమ ప్రదర్శన కనబరిచాడు. రెండో గేమ్‌లోనూ విరామ సమయానికి 10-11తో ఓ పాయింట్ వెనుకంజలో నిలిచిన ప్రణయ్ ద్వితీయార్థంలో పుంజుకున్నాడు. 17-17 వద్ద నిషిమోటను నిలువరించి 21-17తో రెండో గేమ్‌ను గెల్చుకున్నాడు. దీంతో మ్యాచ్ నిర్ణయాత్మక మూడో గేమ్‌కు దారితీసింది. నిర్ణయాత్మక మూడో గేమ్‌లో ఆరంభం నుంచీ నిషిమోట దూకుడు చూపించాడు. 6-11తో ఐదు పాయింట్ల వెనుకంజలో నిలిచిన ప్రణయ్.. విరామం తర్వాత గొప్పగా పుంజుకున్నాడు. వరుస పాయింట్లతో 12-12 వద్ద స్కోరు సమం చేశాడు. 15-15 వరకు నిషిమోట రేసులో నిలిచినా.. ఆ తర్వాత ప్రణయ్ ఊపందుకున్నాడు. 21-16తో మూడో గేమ్‌తో పాటు మ్యాచ్‌ను సొంతం చేసుకున్నాడు. నేడు రెండో రౌండ్ మ్యాచ్‌లో జపాన్ షట్లర్ యుషి తనకతో ప్రణయ్ తలపడనున్నాడు.

వరల్డ్ నం.51 సతీశ్ కరుణాకరన్ తొలి రౌండ్లో వరల్డ్ నం.7 చో టిన్ చెన్ (చైనీస్ తైపీ)పై 21-13, 21-14తో వరుస గేముల్లో అలవోక విజయం సాధించాడు. 39 నిమిషాల్లో ముగిసిన మ్యాచ్‌లో సతీశ్ అద్భుతంగా రాణించాడు. మరో మ్యాచ్‌లో వరల్డ్ నం.13, ఆరో సీడ్ లు జాంగ్ జుపై 23-21, 13-21, 21-11తో కిదాంబి శ్రీకాంత్ మెరుపు విజయం సాధించాడు. యువ షట్లర్ ఆయుష్ శెట్టి 20-22, 21-10, 21-8తో బ్రయాన్ యాంగ్ (కెనడా)పై గెలుపొంది ముందంజ వేశాడు. మహిళల సింగిల్స్‌లో పి.వి సింధు 11-21, 21-14, 15-21తో మూడు గేముల మ్యాచ్‌లో వియత్నాం షట్లర్ చేతిలో ఓటమి పాలైంది. 12-21, 20-22తో ఉన్నతి హుడా..9-21, 8-21తో ఆకర్షి కశ్యప్.. 21-19, 18-21, 8-21తో మాళవిక బాన్సోద్‌లు తొలి రౌండ్లోనే పరాజయం పాలయ్యారు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68